UNIVERSAL
LIBRARY
OU_204294
UNIVERSAL
LIBRARY

OUP—901—26-3-70—5,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T82 K15S Accession No. P. 77985

Author కాకి కృష్ణారావు, కొత్త వెంకటేశ్వరులు.

Title సవరణలు-కూడు. 1931.

This book should be returned on or before the date last marked below.

శ్రీ

సతీసక్కుబాయి

రచయిత:

కొచ్చర్లకోట కామేశ్వరప్రసాదు

ప్రతిషదు:

[illegible]

శ్రీసత్యన్నారాయణబుక్కు-డిపో,

[illegible]

రాజమహేంద్రవరము

శ్రీరామాప్రెస్‌నందు ముద్రితము,

1931.

కాపీలు [illegible] | వెల 1-0-0

నివేదన

కథలు కల్పనఁజేయవచ్చు—ప్రకృతి రామణీయకము వేధం
గుల మధురముగ వర్ణింపవచ్చుఁ గాని ప్రదర్శన యోగ్యంబులగు
రూపకంబులు రచించి పాఠకప్రేక్షకసహృదుల నలరించుట కొంత
కష్టము. నాటక రచనయందు శైలి సులభగాహ్యముగను, తత్ర్తా
త్కాలోచిత సంభాషణా వైఖరులను సకలవిధంబున బోషించునట్టి
దియునై రుచులీనుచుండవలెను. కొలఁది పాత్రలతో దిదృక్షుల నానం
దతరంగముల నూయెల లూగించు రూపకములు—అందునను సాం
ఘికదౌర్బల్యమును విరసించునట్టి రూపకములు—ప్రదర్శన యోగ్య
ములుగ నెన్నియున్నను నేడధోగతిబడుచున్న నుత యాంధ్రావని
మతికొన్నిటి కైఁకరుచూచుచునే యున్నది. ఉత్సాహవంతులగు కవు
లిట్టి నాటకములకొఱకే తమ లేఖినిఁ బోనిచ్చినచో నాయాశయము
వృథగాదు.

ఈ రచయిత కిది ప్రథమ యత్నము అయినప్పటికి భక్తుం
డారులగు శివయోగి సక్కుబాయిపాత్రలననుభవయోగ్యమగు భక్తి
రసమునఁ దల ముంచులుగ ముంచి యొత్తఁబడినవి. ఆ పాత్రములఁ
జదువునపుడు హృదయము సహానుభంగుల గంతులువైచుచు శ్రీమ
న్నారాయణ చరణసరోజ సీమనాశించుననుట యతిశయోక్తికాదు.

ఆంధ్రగీర్వాణ సాహితీ
సమాజము. మదరాసు.
౧—౬—౩౧

ఇట్లు
రసజ్ఞ కవిజనాశ్రయుఁడు
జె. వి. రాధాకృష్ణయ్య.

స్మృతి

పతివ్రతా శిరోమణియై—సుశీలయై మన్ననల నందినట్టియు, నవమాసంబులు ననుగర్భమున నెంచి, కని, నవవర్షప్రాయంబు దనుకనతిగారాబంబున బుద్ధులఁగఱపి ఏ బదవయేట దివ్యసీమ నలంకరించిన నిజమాతకును—తన్మాతృపూత హస్తాంజలినుండి తమ పున్నామనరక విముక్తికై సహృదయముతో నెంచుపుణ్యాన్న దయామయి—సాధుశీల నాదత్త తల్లికిని (స్వర్గీయ) నాఋణముఁ దీర్ప వారల పవిత్రపదతలాంబులఁ దలఁచి తొలిపుష్పముగా నొసఁగి కృతార్థుఁడ నగుదును.

రచయిత.

రాధాకృష్ణ.

(గ్రంథకర్త:—పానుగంటి లక్ష్మీనరసింహారావుపంతులుగారు.)

ఇదియొక చక్కని భక్తిరసప్రధానమైన నాటకము. శ్రీకృష్ణునియందుగల యపారమైనభక్తి నిగూఢనిశ్చలమైనభక్తి రాధ యెన్నిరీతుల సేవిధముగ బ్రదర్శించినదో యిందుగాంచనగును. రాధకును శ్రీకృష్ణునకునుగలప్రేమ జీవాత్మకును పరమాత్మకును గల యాధ్యాత్మిక సంబంధమువంటిది గాదని యీనాటకరాజము బోధించును. ప్రకృతి సుకుమారిణియై మహాసుందరియైన రాధ—సంతత శ్రీకృష్ణసంకీర్తనామృతధారులనే యాహారపానీయములుగగ్రోలిన రాధ—సర్వకాల సర్వావస్థలయందు లోకనాదు నిరంతరాయదర్శన నిత్యమహానందపరవశయైన రాధ—మృదుమధురమకరందపరిపూర్ణవికసిత పుష్పలతుల యందు—నిర్మల జలపూర్ణవాహినీతరంగములయందు—గిరినిర్ఝరములయందు—పర్వత మాలికలయందు—శ్యామలకోమల తరులతాగ్రములయందు—దిగంతముల యందు—నందు—నిందు—ననసేల? ప్రకృతియందంతటను శ్రీకృష్ణుని మనోహరదివ్యరూపమును గాంచిన రాధి—తనయంత సుందరస్వరూపిణియగు కాంత యీభూలోకమున నెందును లేదని గర్వపడుచుండెడి సత్యభామను, కాలకూటానలప్రతిమానవిషజ్వాలాభూయిష్ఠమగు కాళీయనాగేంద్రుని ఫణాగ్రమున దాండవమాడిన, నటశిఖామణిని తనచీరచెఱగునకొంగున ముడివేసికొని లోబరచుకొంటినని విజృంభించు సత్యభామను యేరీతిగ గర్వోపశాంతిజేసి, భక్తురాలుగజేసినదో యీనాటకరాజమున, ముద్దులొలుకు చక్కని పదములచే వర్ణింపబడినది. సత్యభామ అసూయాజనితగర్వరూపకములైన పల్కులు, చేష్టలు—శ్రీకృష్ణుని నిజస్వరూపము—నారదుని నిరంతర హాస్యప్రసంగములు చదివితీరనలయును. యీనాటక మాంధ్రదేశమున పేరొందిన నాటకసంఘములచే నానేకపట్టణముల నానేకపర్యాయములు ప్రదర్శింపబడియెను. వెల 0—12—0

కొండపల్లి వీరవెంకయ్య, శ్రీసత్యనారాయణబుక్‌డిపో, రాజమండ్రి.

ఇందువచ్చు పాత్రలు

పురుషులు.

శ్రీకృష్ణుడు—ద్వారకాపురీశుడు.
విశ్వేశ్వరభట్టరు—సకుటుంబాయి భర్త కథానాయకుడు.
శివనాథయోగి—సకుటుంబాయికి భక్తినుపదేశించిన యోగి.
మోహనరావు
శర్మ
సుందరం
వేంకటేశ్వర్లు } సంఘసంస్కర్తలు.
నరసింహారావు—(కాలూకాబోర్డు ప్రెసిడెంటు, ప్లీడరు. సుందరమ్మ భర్త.)
కనకయ్య—బడి పంతులు.

స్త్రీలు.

సకుటుంబాయి—కథానాయిక. (భక్తురాలు)
అత్తగారు—విశ్వేశ్వరభట్టరు తల్లి.
సుందరమ్మ
మాణిక్యం
నరసమ్మ
జానకమ్మ
వీరేంద్రరావు } భారత మహిళాసభ సభ్యురాండ్రు.
రుక్మిణి—శ్రీకృష్ణుని భార్య.

గమనిక:—ఈనాటకము ప్రదర్శింపఁ దలఁచువారు ప్రకాశకుల అనుమతి గైకొనవలయును.

శుభమస్తు.

సతీసక్కుబాయి

ప్రథమాంకము.

(సక్కు కా .. ..

ఉ. ... ...
... ...
చ్ఛాయల ... ...
తీయని పాటచేఁ ... ...

సక్కు——ప్రభూ! కృష్ణపరమాత్మా! ఎంతపుణ్యవయ్యా! నీచర్యలు తలఁచుకొన్న కొలఁది నాచెలఁకులు పరవళ్ళిడుచున్నది. ఒకపరి యజ్ఞానమాయమ్ము, చిరానందస్వరూపమై చెలంగు డింభకమూర్తివై యశోదచెంత నల్లరులు సేయుచు, బుడి బుడి యేప్పుల నా మాతృదేవి పవిత్ర హృదయమును అమృతమయముగఁ జేసి—జాలిచేఁ గరగించి—నీకారుణ్యరూపముచే నీదివ్యావతారమును గప్పిపుచ్చి భ్రమింపఁ జేసియు, మఱియొక్కతతి నందఱుకన్నిరూపములఁ గన్పించి—సంసారవిముక్తుల గావించి—చ్యుతపరిచ్ఛదల నొనరించి—మాయాపంచ జాలమునుండి

విడివడి—మురళీముఖమునఁ దివ్యనాదస్రవంతిని బాడించి తన్మాధుర్యోన్మత్తల గావించియు వయోవిశేషంబున సుఖాభిలాషలు నీనిజభూత మోహంగజాలని గోపకాంతలకు మోక్ష మొసంగియు, కొండొక వేళ సర్వసంగపరిత్యాగులై—ప్రకృతి సిద్ధమగు నిరాడంబరధర్మమ్ములై—ఫలాపేక్షయుక్తాపేక్షారహితులై సాధుమార్గులగు కుటుంబులయందు క్రొత్తగా పరిగ్రహ రమున ననన్యసులభుడగు మోక్షసామ్రాజ్య మొసంగియు, వేరొక తరుణమున ప్రపంచోన్ముఖ సుషుప్తినందుండి మెలకువయగు సమయమున నినుభజించు నాత్మభక్తులకు పూర్ణమైన కృపా భిక్ష నిడుచు సహస్రాబ్దిక దివ్యజీవను పరిపూజితుండవై లోకం బుల నన్నింటిని నీదివ్య బాహ్యంతో దాచి మాయానాటకము వాడించుచున్నావుగదా !

సీ. వేర్వేరుల్లలో వీధులందును బ్రభాతవేళ
భంగి శాంతత కూర్చి గర్భవాసుడనాడు
తల్లియుదరాన విశ్వత్ర్ర గాత్ర
విశ్వరూపము జూపి మురిపించు నాడు
ఇల్లిల్లుం దిరిగి నీ గొల్లపిల్లలతోడ
మిసిమిగా లీలలాడి మించునాడు
శారదచంద్రికా సమ్మోహమందిని
యమునానదీ జలక్రీడ నలరునాడు

తే. గోపికాబాలికావిని గూడుసమున
ప్రేమభావైకరక్తితో మెలగునాడు
బొందిన యనేక రూపముల్ పొలుపుమీఱ
నాకుఁ గన్పడవదియేల ? నందబాల !

నెట్టి యుపాధినొసంగి—ఎట్టిగేయములఁబాడి—ఏ స్తవరాజములబఠించి నావశమొనర్చుకొందును? సర్వకాల సర్వావస్థలయందును నిన్నీప్రతిమా పరిష్వంగమొనర్చుకొని భజించుటదక్క— నేనేమి చేయగలను? నీభుజంపఁ దలఁచునవన్నియు నీకేమున్మందు నివేదనములు! చూడు! నామనా! దివ్యాపగా సన్నిభము లైన యీ గౌతమీతోయకణములదివ్వి దీర్చుకొనుము! నాయ నమ్మ నాకొసంగిన బుద్ధిదోషమున క్షమించెనను చిర్నగవుతో నారగింతువుకదా! నాయుపకృతి యెగలను నీకు! ఏక్షణము నందైన నజ్ఞానురాలగు అశ్వత్థామనిన్ను నాసన్నిధినుండి వేఱు ఒఱచిన నాహృదయమున్ని భిన్నముల కిలగుండదునుగాకదా! ఇందువల్లనే కాబోలు నాధాపుత్రత్వాది పుణ్యసతులు నీవి యోగమున కోర్వజాలక బలవన్మరణ మపేక్షించిరి! ఆహా! ఎంతయొయారము! వానపా లొండొంట చిత్రగతిఁ బెనవైచి కొంబెదవుల మురళినాని శాశ్వత్యమగు మోహనరాగముల నాల పించుచు శాంతమయమగు దృశ్యములచే నెల్లజగంబులఁగాపాడు నఖండతేజోమయుఁడవగు నిన్ను నాపార్థనలాలించుచు నబల యగు నన్నుఁ జూచి—నెట్టిమొట్టి పలుకులచే జగన్నాథుఁడ వగు నిన్నుఁజేర నపేక్షించు నన్ను జూచి హసించుచున్నావా! సరిలే! నేనోరునదికూడ నంతియే! నీలేనగవులే—నీకృపాబీజ కణములే—నీదివ్యావతార పరిసంగమములే కర్ణచషకపేయముగఁ దోఁపించుటయే వాంఛించుచున్నాను! కాదేని జగదండఖండ ములఁ గుక్షిలో నిముడ్చుకొని కాపాడు నీబ్రహ్మాండమూర్తి! నీదారుప్రతిమారూపమునగాంచి భ్రమించుటయే భ్రమగాదా! అయ్యో! జలాశయమున కరిఁగి చాలతడవైనదని అత్త కోపిం చును! ఇంటికిఁ ద్వరితమె పోవలను. (బిందె తీసుకొనిపోవును.)

అనుబంధము 1.

(అత్త తీవ్రగమనమున వచ్చుచుండును.)

అత్త—ఎంతమొండివి నాకు దాపరించితివే! నీరు తేబోయి ఎంత తడవైనది! మొగుడంటే భయం మొదలే లేదాయె! నామాటేనా లక్ష్యం ఉండొద్దూ! ఓమాటంటే కుక్కకేనా సిగ్గుంటుంది కాని నీకాబొమ్మతో ఆటలేనంటే సిగ్గులేదుకదా? ఝాము నేపై వెళ్లి యింతవరకూ అక్కడే ఏంచేస్తున్నావు? ఇంటిలో ఏంపనులుంటాయో—పాపం అత్తగారుముండ చేసుకోలేకుండా ఏడుస్తుందేమో—అనే చింతా చీకు ఉందా? పెధమబొమ్మతో ఆకబుర్లేమిటి? మాటామంతీ ఆడుకొంటూ మగనితోనో అత్తగారితోనో కాలక్షేపం చేయడానికి నోరురాదుకాని కొయ్యబొమ్మలతోటి రాతిప్రతిమలతోటి నవ్వులు సయ్యాటలునా?

సక్కు—అత్తగారూ! నీటిబిందె భారముగనుండుటచే గొంత తడవిచట విశ్రమించితిని. ఇదిగోవచ్చుచున్నాను! కోపింపకుడు.

అత్త—చేసిన పాడుపనికింకా సిగ్గుపడియుండక 'కోపపడకండి' అని నాకు బుద్ధిచెబుతున్నానా! బాగా దూరంలోనున్న కొనేటినుండి లక్కపిడతతోబిందె సగం నీటితో తేవడానికే నీకింత బరువా? అట్లాగైతే నీపొగరణుస్తానుండు! ఇంట్లోనున్న పెద్దగుండిగతో నీచేతనే నీరుమోయిస్తా. మొల్లోనున్న ఆబొమ్మ తీసిపారేస్తే ఆబిందెమోస్తావా యింకా దాని తాతబిందె మోస్తావా? ఎంతపొగరు?

సక్కు—అమ్మా! మోయలేనిభారము నాచే మోయించుటకు నేఁ జేసిన యపరాధమేమియులేదే! మీయాజ్ఞ శిరమునందాల్చి జలములఁదెచ్చుచుంటిని! కొంచెము కాలవిలంబమైనందులకు

మీరట్లు కసరినచెప్పుటన్యాయమా? అబ్బొమ్మపై మీకింత యా గ్రహమేల? ఆబొమ్మ మీరు దాచినను దాగదు! అది పరమేశ్వరమూర్తి!

సీ. పదియాఱువేల గోపస్త్రీల కమ్మతంబుఁ
జూపించు చిత్తప్రసాదుఁ డితఁడు!
పరమ మునీశ్వరప్రార్థన వీథుల
తమవుఁగాంచిన జగన్మాన్యుఁడితఁడు!
భక్తలోకానీక భావాబ్ధిలోఁ
మొలచిన బహురూప మూర్తియితఁడు!
మానవలోకనీతిసరణిథిలోన
శయనించు సతతప్రశాంతుఁడితఁడు!
అఖిలప్రమోదలుగ బ్రహ్మాండమంతటిమీఁది
నిండి చరియించు శక్తి ప్రకాంతుఁడితఁడు!
వానిదాఁచుట కేవలాభానమనుచు
తెలిసికోలేము మానసచలములందు!

జగన్నాథుని సర్వశక్తులు నండీ యిమిడియున్నవి! లీలామానుష విగ్రహుండగు నాదేవదేవుని వ్యాపారమంతయు నీపరితిమయందే కేంద్రీకృతమై నాహృదయవేదికయందు భక్తిరజ్జువులచే గ్రథితమై భద్రపరుపఁబడియున్నది గావున తమరెంత యత్నించినను బాహ్యరూపమును నశింపఁజేయగలరుగాని ఆపరితిమయందలి యాంతరంగికాకారమును మార్పఁజాలరు!

ఆ. కేవలాశావికృతములు కిల్బిషపరి
పూరితమ్ములు మనతలంపులు! పవిత్ర
దేవతాదర్శనముఁజేయ లేముగాన
మానవుల కీశిలాప్రతిమమ్మెదిక్కు!

ఏదేని దోషమున్న నన్నే నిందింపవలయుగాని అన్నెముపున్నెమెఱుఁగని యీమూర్తిని దూరనేల? ఏదో నాకుతిరిక లభించినప్పుడు నాజీవితాంధకారమునఁ దటిల్లతాచారమున ఆదేవదేవుని రూపు పొడగాంచును! అవిచిత్రసంఘటనముకూడ తాము నిందింపరానిదేగదా !

అత్త—ఆఁ! ఎంతెంతమాటలు నేర్చావే? పిట్టకొంచెమ్మైనా కూత గొప్పగన్నట్లు పెనసను ధానాలు చెప్తుంటే నవ్వేవే! ఆఁగొమ్మ్మ దాచినాదాగఁడ? చూస్తా! దాగడిక్క! నీభక్తి! ఏదీ? ఎమొండి పీకుగా ! (అని చూస్మాలాగుకొనుటకు కఱినముగా ప్రవర్తించును. సక్కూబాయి అమాయికముగానే పనిచేయించును.) అయిందా! ఈపాటు నీఅబ్బతో చెప్పుకో! యింకే బొమ్మతో పేలుకొంటావ్! రాళ్ళు, డొంకలు పట్టుకేడవాలి! ఇంకా బుద్ధితెచ్చుకోకుండా నీలో నీవే కబుర్లుచెప్పుకూ కూర్చుంటే పిచ్చి ఆస్పత్రికి పంపిస్తా! అక్కడ ఆదొరలంతా నీరోగం చప్పగా కుదురుస్తారు !

సక్కూ—అయ్యో! మీదురభిప్రాయముగాని మృద్దారు ప్రతిమలందా లోకపతిని మూర్తిని మనము సృష్టించుచున్నాము! లేదని గర్వించుచో నాపతిమ బెగడొందునా! మీరాగ్రహించిన చో కంపించునా! ఒక్కమాట!

చ. కరమను రక్తిఁజందికిల గాటపు కోఁగిలి చందికాంతముల్
కరగెడుఁలాగె భక్తజనకమ్మితర స్మరణార్ద్ర గీతికా
చరణము లాలకించి వికచమ్ముగు చిత్తముతోడ చెంతకుఁ
జరిగెడు నీశిలాపతిమ స్వాంతము పాణమయంబు కాదొకో.

పవిత్రమగు దేవళములలో స్నిగ్ధశ్యామల శిలాపతిమలం దిట్టిదని నిరూపింపరాని దొక పరిభమూర్తి భవించినదని విశ్వసించితే

గాదా మనమచట కేల్లోన్నము? కాదేవి శిలావిగ్రహములోని హృదయము శైలకాఠిన్యమని నమ్మినచో నచటికి శుచులమై నిర్మలహృదయులమై-భక్తపుష్పాగులర్పించి కొనిపోనేల? ఈబొ మ్మమీరు దయాంగసహిత చిన్నాభాషణానలమున దగ్గఱయినచ్చి వరము నశించుగా? ఆ శేషు నారాధనయుదేమికొఱత్తగలదు? భారతీయులకు విగ్ర హారాధన, విగ్రహారాధనలు నూత్నసాధ్యములుగావు! మీరు పెద్దలు—నేనిట్లుపలుకుట తమకాగ్రహకారణము గాన క్షమించుకు. భక్తజన సులభుడగు పాండురంగని సురుచిరమూర్తిని నాహృదయ ఫలకమున స్థిరముగ ముద్రించుకొంటిని. అది మీరెన్ని తెఱంగుల యత్నించినను పర్యుదస్తము కాజాలదు! నేనా మంగళాకారుని భజన మఱువజాలను! నేను పిచ్చిదాననని మీరు పిచ్చిపడుచున్నారు! నాయాలోచనను నున్నించుకు! చిన్నదాననుగదా! ఈమాత్రమునకే కినిసి మీరిట్లు చాలవ్వ పరిభాషించుచున్నారు.

అత్త—నర్తకీ! నకు! ఇంటికిరమ్మని వినోదంతోచెప్పి నీవేదాంతం మాట్లాడ్తావా! నలుగురు వీమొగాడిముం ఉమ్మేస్తారని ఊరుకొన్నానుగాని యింతమట్టి మోసం చెయ్యడమే నీకబుర్లు అణిగిపోతాయి! యీ తనేపు ఎక్కడో వస్తున్నావని అడిగితే ఎంతగొడవచేశావు! ఎగ పెద్దకబుర్లు చెప్పావు!! పెళ్లిముండ ఏదో మనకోసమే చెప్పి గడిదా అని బుద్ధి చెప్పుకోకుండా నోటికి వచ్చినట్లుగా కేల్తావా? ఇంకెప్పుడికెళ్తివే నీకు సంసారం ఏంవంటపడుతుంది? నాగాడా భక్తిపుడికాని యిల్లాంటి దొంగభక్తిగాదు! నలుగురు చూస్తుండగా పెళపెళ్ళాడేట్లా చేసిన మల్లురేకు కట్టుకొని, పెద్దపీటవేసుకొని, పెల్లని భూతి బొట్లు నొట్టనబెట్టుకొని, రుద్రాక్షమాల వస్త్రాంతరమున

శెక్కిస్తూ, ఏమూలనుంచి కుక్క పిల్లి వచ్చి అంటుకొని పోతా యోఅని భయంతో అప్పుడప్పుడుచూస్తు, పాణం ఆకలితో కొట్టుకొంటున్నా, ధైర్యంచిక్కబట్టిమూడునిమిసాలు మూల కూర్చొని చేసే జపతపంకు నీచాటుమాటు కల్లబొల్లికబుర్లు దేవుణ్ణి నాతోమహగుస్తారూ! అదీగాక శుభ్రంగా తలసుప్పు కొని వాసననూనె పుస్తుకొని, గత్యాదానంనాటి గళ్లచీర గాగరాలాగకట్టుకొని, దానినిండా సెంటునూనె దిమ్మరించుకొని కొత్తరకంగా కత్తిరించిన రంగుతో, పట్నం చామంతిపూలు పట్టినన్ని జడంలోగుచి, నొమ్మ [illegible] సూసులుగుచ్చి వెనకాల [illegible] పట్టుకొసూ [illegible] దూగుతూ [illegible] పర్యాణంలో [illegible] నాకూతెల్సును కొంచెం సంకెం! రక్తిమూడదే భక్తికుదరదు—భక్తి లేకుంటే ముక్తి రొమ్మిదని! కృష్ణా! బొబ్బతాగుతావా అంటావూ? రామా! నాటకం ఆడవాఅంటావూ గోవిందా గోచీపెట్టనా అని అడుగుతావా! మాధవా! మాట్లాడవా అంటావూ! నీస్వకొంచెంనీనో—తినకో ఆగుమ్మ మూతికి పట్టి స్తావూ! ఎంతతమాయిగాయుంది అల్లరి! నీ ఒరసమూస్తే పర్పంచం యేమనుకొన్నా నేనుమాత్రం భరించలేకుండా యున్నాను! అబ్బే!!

సక్కు—అత్త గారూ! ఎంత అవివేకమండీ! మీయాజ్ఞ కెదురుచెప్పు దునా? మానుమని ఆజ్ఞాపించినచో జగన్నాధునిగూర్చిన బా హ్యపూజార్చనలు మానుకొందునుగాని నారాయణ చరణార వింద మకరందపాన పరిమత్తమగు నాచిత్తము పెడదారిని

బట్టుటమాత్రము కల్ల! ఎవరి పూర్వసుకృత పరిపాకమును వా
రే యనుభవింతురు! ఈదేహులోకములఁ బాలించు నాదేవుని
సృష్టిలోని జీవులమగు మనకే యిన్ని భిన్నాభిప్రాయములు
గాని ఒక్కాభిప్రాయము దయాదృష్టిలో జీవులఁగాఁ జూడు నాదే
వునకి భిన్నాభిప్రాయములేదు! నే నిఁకనెన్నఁడు నిట్టి యాలశ్యముఁ
జేయను! క్షమింపుఁడు! తమకుఁ గ్రమముగ నాగ్రహము వొ
చ్చుచున్నది! భక్తిరసులు కలుతెఱంగులు! మీయభిరుచి
యట్టిది—నావిధానమిట్టిది!

సీ. భుక్తశేషంబిచ్చి పూజింప శబరికి
స్వర్గమార్గముఁదేట పటుచినాఁడు!
ప్రాణమే యిచ్చిన బలిచక్రవర్తికి
పాతాళలోకానఁ బ్రభునొనర్చె
భక్తిఁజేపనఁజాలని నా బర
తలముమైఁ జక్కఁగాఁ దపగఁజేసె
శ్రీపతిఁదొల్లి వెచ్చించిన పక్షికి
నిక సుగతులోనంబు నొప్పుఁజేసె

గీ. వివిధ భక్తివిధానైక వేద్యములఁగ
దనరునాతని చిన్నముల్ తలఁపకొలఁది
హృదయమున మీరికొ రంపించు! ముదముఁ జెందు!
భక్తపరులకు నగపడు ప్రభువతండు!

అత్త—రా! మన యిద్దరకు యీతగవు యిక్కడ తేలదు! నీవొట్లు ఒలి
విస్తే నాకసి తీరుతుంది. (అని వెంబడింపోవును.)

(యిద్దఱు నిష్క్రమింతురు.)

ద్వితీయరంగము.

ప్రవేశము:—మోహనరావు-శర్మ-పంతులు-వెంకటేశ్వర్లు-
కరసింహారావు.

మోహన—శర్మగారూ! ఏదో వాదిస్తారుగాని మీకుమాత్రం తెల్లిసు దామిటి! ప్రస్తుతం లోకమంతా నిబ్బరానా నీరయిపోవటానికి కారణం మీరెఱుగరూ? శాస్త్రం శాస్త్రం అనడంగాని అది వెనకటిరోజుల్లో ఎట్లాచలామణీ అయిందో యీ రోజుల్లో ఎంతగౌరవంగా కాపాడబడుతోందో తమ రెఱుగరూ? ఇంతకీ నేనడేమిటంటే కాలాన్ని బట్టైనా శాస్త్రం కొంచెం Amend చేయ్యకపోతే కుదరదు! ఏమంటారా? పాపం! రామ రామ! నాలుగేళ్ల సుకుమారుడికి పెళ్లేమిటయ్యా? ఏతెల్లారఝామునో నిద్రకళ్లతో ఆగుంటని తల్లి ఒడిలో కూర్చోపెట్టి బాజాభజంత్రీల మధ్య అయిందంటే అయిందనుకోడంగాని చేసేవాళ్లకి Shame లేకపోతే చేయించే మీ వంటివారికి అయినా కొంచెం..... ఉండొద్దూ?

శర్మ—అదా! మీవాదన! యేమిటో నన్నుచూచి మందహాసం చేస్తుంటే ఎందుకాయిట్లాగిట్లాతోచింది అనుకొంటూ ఊరుకొంటున్నాను. పిల్లదాని వివాహాం నిషయంలో జరిగిన అక్రమ వ్యాపారాన్ని నిందిస్తూన్నారా? యీ నాటికి శాస్త్రం దూషించడానికి తమవంటి యోగ్యులు బయలు దేరారు! మన పూర్వులంతా మనంత నిర్భాగ్యులుకారు. గనుకనే శాస్త్రం పరికారం కార్యం గటాగటీ జరిగించుకొని నూరేండ్లు పార్వతీ పరమేశ్వరులాగ జీవించారు. గంపెడేసి పిల్లలతో కలకలలాడుతూ కాపురాలు చేశారు! పాడి పంటాగలిగి కడు

పునఃడాతిన్నారు! పోసే! తల్లితండ్రుల ఆజ్ఞలోఉండే చిన్నదానికి అప్పట్లో ఆతంతు అర్థంగాకపోయినా తర్వాతై నాసుఖంచి పెద్దలపేరు స్మరించుకొంటూంది!

మోహన—ఔనౌను! బాగాసెలవిచ్చారు! అవిధంగా పెండ్లిచేయబడ్డ అమాయకులేగాదూ అసంఖ్యాక వితంతులై గొల్లున గోల చేస్తూమీఅ దఱిపేరు చెప్పుకొంటున్నారు.(వికటముగానవ్వును)

సుందర—(ప్రకాశము) అయ్యా! మీరిద్దఱు యిట్లా చర్చించుకోవడము ధర్మముగాదు! ఈరోజున సంఘసంస్కార మహాజన సభలో సర్వవిషయములుచర్చింపఁబడును! ఇప్పటికే ఆలస్యమైనది! ఈసభవారి అందఱితఱపున సాహసించి శ్రీ నరసింహారావుగారిని యీసభకు President గా ఆహ్వానిస్తూ వినువగల యీ హారతికర్పూరదండను మెళ్లో వేస్తున్నాను. మీ అందఱికి సమ్మతేఅని నమ్ముచున్నాను.

అందఱు—ఆ! ఆ! దాని ఖరీదు మాకు అంటకట్టకుండా ఉంటేచాలు

(సుదరం కూర్చొనును. బల్లమీఁద కార్యక్రమము, చర్యనీయాంశములు వ్రాయఁబడిన కాగితము, Fountain Pen ఉంచబడును.)

నర—(మెల్లగా-నవ్వుచు) మిత్రులారా! ఏదోనన్నింతగా, కొండంతగా, గౌరవించి దండలు హారాలు యిచ్చేరుకానీ అంత మహోన్నత పదవికి నేను తగుదునా!

అందఱు—తప్పకుండా తగుదురు!

నరసిం—అదంతా తమదయావిశేషమే! నేటి సభలో బాల్యవివాహము, వితంతూద్వాహము—స్త్రీవిద్యావశ్యత చర్చింపఁ బడవలెనని నిర్దేశింపఁ బడినది. ఆయావిషయములు సమర్థులగు వక్తలచే సుపన్యసింపఁబడును.

(కూర్చునును—చప్పటలు మ్రోగును)

మీ—అగ్నిసనాధిపతీ! మిత్రులారా! నమస్కారములు పరిశీలనము మనదృష్టిలో మనవినుకలిలో అనుభవించుచున్నట్టి విషయమునే మీస్మరణకుఁ దెచ్చెదను. శీతవర్షాతపానుభవము గాని—స్త్రీపురుషవిమర్శనా విజ్ఞానవేశముగాని—ఎట్టిలౌకిక విషయాభిప్రాయముగాని ఎఱుఁగని వసికూనలకు, శాస్త్రము మాట అటుంచుము, పెండ్లింపులచేయుట మిక్కిలి హేయకార్యమని నావాదము. నావాదన మెంతవఱకు సమంజసమైనదో బాలవితంతుప్రులతోబాధపడునా Friends అందఱికి అనుభవమే! పెండ్లియను మిషమీద బాలబాలికలకు పరిణయబాంధనము చేకూర్చిన జననీజనకులెంత మూఢులో గ్రహించండి! వరుఁడు మంగళనాదములమధ్య పౌరోహితాధారమున నిలువఁబడి అత్త యొడిలోనున్న అమాయికపు పాపకంఠమున సూత్రిబంధ మొనర్చుచున్నాడు! తానొనర్చునది ఏమో యెందులకో అబుడుతనికేమియు నెఱుక లేదు! సుమూహూర్తమాసన్నమైన నదని కడుపడి నోడుదుమకుఁ వడు బ్రహ్మాయాసూత్రిమును తానేయంచుకొని కన్యను గుర్తింపఁజాలక కన్యాతుల్యయగు మాతకంఠమున కుటీవెట్టుచున్నాడు! (నిజము! నిజము అందఱు) అది తప్పక తల్లి కంఠమున కుటియే! పెండ్లికాదు!! బాలిక అల్పకాలములోనే భర్తృవియోగినియై తల్లి యింటఁజేరి దుఃఖజీవియగుచున్నది! పెండ్లికార్యమువలన సుఖంపవలసినది తల్లిదండ్రులుగాదు! భార్యాభర్తలు! వీరికి పరస్పరము చిరస్థాయిగా నుండవలసినది ప్రేమ! అదివ్యవహారార్థము ఒకరికొకరు కల్పాదింపఁజాలరు! సహజముగ నొండొంరుల పరిచయ సమాగమముమున జనింపవలసిందే! అట్టిష్టానము చిఱుత ప్రాయమున మర్మభేదము! లోకానుభవముకలిగి—ఇది మంచి యిది చెడ్డ అను

విమర్శనానుభూతిలో— పరిహాసగంధ మెట్టిదను యూహా జనించినప్పుడే యువకులు ప్రేమించుట నెఱుంగుదురు? అది యే వారికి వివాహయోగ్యవయస్సు! వాక్ప్రేమ నిష్ఫలను గుర్తించుట కష్టములు! పెండ్లి యెవరి యిష్టానుసారము వారు యుక్తవయఃపరిపాకమున నొనర్చుకొనుటకు సంఘము సనాస్యభంగుల తోడ్పడవలయును! కాదేని లోకము పవిత్రతమమగు—నిష్కల్మషమగు సుధాసన్నిభమగు పరిశోయ వయోలభ్యమగు ప్రణయసుఖను గుర్తింపజాలక గోల్పోయి శుష్కహృదయములతో— కపటప్రేమతో జగన్నాటక రంగమున నటనేనటకులై కాలప్రవాహమున గలియుచున్నారు!

(అందఱు—జోహారు)

ఇప్పటికైనను మీరందఱు యీవిపత్తై వాహిక విధానమును హరుమాపి బాల్యవివాహ పిశాచమును సంఘసంస్కార ప్రేరణాభిమానులై యుక్తవయో వైవాహిక సుకృతాస్త్రప్రయోగమున శతసహస్రఖండములు చేయుదుమని నాకు వాగ్దత్తమొనర్చువఱకు నాకు శాంతిలేదు! ఏమందురు?

అందఱు—ఆహా! మీ అభిప్రాయము తప్పక మేమందఱము ఆచరణలోనికి తీసుకువత్తుము. మీరు ధైర్యముగా నుండవచ్చును!!

మో—నమస్కారము! ఇంతటితో— ఈకవితోద్దేశ తేజోవేశము మీ హృదంతర సీమను ప్రకాశించుచుండునను నమ్మకముతో విరమించుచున్నాను!

వెంక—శ్వర్లు—(నిలువఁబడి) అయ్యలారా! స్నేహితులారా! నమస్కారములు! మనమిత్రుఁడు మోహనరావు బోధించిన విషయాన్ని బట్టి నేచెప్పేదిఁవూడా పుట్టెడుంది! బాల్యవివాహమువల్ల బాలవితంతువులు ప్రపంచమంతా నిండియున్నారని నేనను! బాలు

నకు పెండ్లీడునచ్చి దృఢకాయుఁడై —జ్ఞానపంతుఁడైనప్పు డొనర్చిన పెండ్లికిని లోకజ్ఞాన మెఱుఁగని స్థితియందైన పెండ్లికిని భేదముకలదని మీరందరొప్పుకొందురు. ఏకారణమువల్ల నైతేనేమి లోకంలో బాలవితంతుసంఖ్య దినదినాభి వృద్ధినం దుచున్నదని నేను మనవిచేయుచున్నాను. ఖండాంతరములం దెచటను వితంతుజీవనము లేదు! స్వచ్ఛముగ వితంతుజీవనము చేయుటవలన గలుగు చిత్తశుద్ధి —యింద్రియనిగ్రహము— దివ్యజ్ఞానపరిపాకము బ్రహ్మచారి మొదలు బ్రహ్మజ్ఞానివఱకు నుండవలసినదే! కాని యెఱఁగతికి నిట్టికట్టుబాట్లు లేనప్పుడు తమపూర్వసంస్కారితముగ నిట్టి దురవస్థాపాప్తించినదని యూహించుటకు వీలులేనప్పుడు —నిరంతర దుఃఖభాజనమగు వైధవ్యమును—నిర్బంధసాంఘికప్రయోగమున ననుభూతమగుచున్న వైధవ్యమును— అమరణాంత సౌఖ్యవిరోధమగు వైధవ్యమును—పాపము! లేచెక్కులందు యౌవనము తొలుకాడుచుండ—నర్వాభరణ వాంఛానైస్పృహ్యమున హృద్పద్మము ముకుళితమగుచుండ—ముసుసళ్ళగు జననీజనకులు నత్తమామలు తమకట్టెదుట శయ్యాగారము చొరఁబడి సరసగోష్ఠి నానందించుచుండ చూచి కండ్లుగాయలుకాచి పరిశిష్టాయుర్దాయము నకాలమృత్యుపరిధానమున భద్రపఱుచుచున్నారు! ఛీ! చీ! మనహృదయములు శిలాసదృశములు—మనప్రేమ కపటప్రేమ మనయోదార్పులు దయారహితములు!—మనకృత్యములు స్వార్థపరములు! భళీ! సంఘసంస్కారులమని బీరములుపల్కుచు సంఘదురాచార రణరంగమున పదనులేని కరవాలము నక్రమగతిఁద్రిప్పుచు నిష్ఫలయోగమున కాహుతియగుచున్నారు! ఉపన్యాసపీఠములనెక్కి వితంతూద్వాహ మవశ్యాచరణీయ

మని వాది చు [illegible] ఇస్సహాయులగు బాలికా
[illegible] మాంసాశనులకు
దుఃఖజీవిత శేషమును [illegible] బలవన్మరణము నాహ్వా
నించుచున్నారు! మఱికొందఱు చెగవడిన మనస్సులతో చిర
రోగులై మంచమెక్కుచున్నారు! మఱికొందరు యౌవనహృ
త్తురంగములఁ బగ్గములఁబట్టఁజాలక కామ్యక్షేత్రముల నసర్గ
ముగ బోనిచ్చుచున్నారు! ఏమీ! వారుమాత్రము ఈశ్వర
సృష్టికాదా! వారికి చాపల్యముండకూడదను సిద్ధాంతమా?
శతవృద్ధున కష్టాదశవివాహములా! నవకోమలాంగికి శుష్కో-ప
వాసములా? ఎంతకఠినశాసనము! పాపమా యభాగినుల జీవి
తసుమములిట్లే వికసించి, నశించి భూపతనమై పాదపరిహార
మున చూర్ణీకృతముకావలసినదేనా? మిత్రులారా! మీసోదరీ
మణులు, బిడ్డలు నిట్టియనిర్వాచ్య నిర్బంధవై ధన్యమును అను
భవించుట మీకు హితవా? లెక పురుషులవలెనే, పునర్వివా
హితలై సమస్తానందభోగముల ననుభవించుచు ప్రియోల్లాస
ముల తమ జీవితములను సౌఖ్యముగ గడపుట మీకుహితవా!
వినుఁడు! మీ హృత్కర్ణముల నాలకింపుఁడు! కలికాలమున
వితంతూద్వాహము సర్వపాప పరిభంజనియని పరిఘోషమొ
నర్చుచున్నది. రండు! సాహసించి ముగ్గులగువారి జీవితలకు
సంస్కారి జలధారచే నవ్యకిశలనోసగి, ఫలపుష్పలతాదుల
యుత్పత్తి చే మనకండఱకు గలుగు యానందమనుభవించుడు!
ధైర్యమవలంబించుఁడు! శాస్త్రము దూష్యముకాదుకాని పా
కృతమున—కలికాలమున తేజోనుమమగు భారతశక్తి నిర్వీ
ర్యము గాకుండ గాపాడుఁడు! మనబిడ్డలసౌఖ్యము—మనసోదరీ
మణుల పరిణయాచిత భర్తృపదసేవా పరాధీనత మనపూ

ర్వజన్మార్జిత సుకృతమున లభించును! గాన సాహసించి స్త్రీ పునర్వివాహసంధాన సహకారధురై నాకభయ మొసగుడు! మీ అదితి సగుణమున కాయుర్ధూప శతసహస్ర శాఖాదుల విజృంభించునట్లు నేనుబసచేసెదనని వాగ్దత్తముచేయుచున్నాను.

అందలు—మీ యుపపాదితము సర్వతోముఖముగ సమీకరించితిమి! తప్పక నాచరింతుము!

సుందరం—(లేచినిలుచుండి) నమస్కరింతును! మీరందలు మన మోహనరావు, వెంకటేశ్వర్లుగారు చెప్పిన విషయాలు "టీహూ!" అని అంగీకరించాను! నాగొడవకూడా తప్పక Pass చేస్తారని నానమ్మకము!

అందలు—ఏమిటో చెప్పండి!

సుంద—ఏమీలేదూ! చిన్నపిల్లలపెండ్లిళ్లు, వితంతువివాహాలు, ఊరికే చేసేస్తామని టపాలుకొట్టేస్తున్నారుకదా! ఇంకోసంగతి కూడా అంగీకరించాలి! సనాతనులైనా, వితంతులైనా లోక జ్ఞానము, విధ్యుక్తధర్మము, వృద్ధసేవ, శిశుపోషణము మొదలయిన ధర్మసూత్రాలు గ్రహించి అవసరమైనప్పుడల్లా అస్త్రం లాగ ప్రయోగించుకోగలిగే మానవకోటిలోపుట్టిన పర్యోజనమేయుండదు! సంసారమంతా కష్టభూయిష్టము! ఏదో ఎల్లప్పుడూ స్త్రీ యిష్టప్రాయుడి వీకూ చింతా అనుభవిస్తూ కష్టసుఖముల కాధారమైయుండి దిగ్దర్శనియంత్రంలాగ మగాడికి న్యాయవార్తనూపిస్తూండాలి! అందుకని కొంచెమో, గొప్పో విద్య ఉండాలికదా! ఆవిద్య మనం వాళ్ళకి ప్రసాదించాలనికాదూ మనమనుకొంటున్నాము? అట్లాగే సాహసించి ఉద్యోగాలుచేయించి ఊళ్ళేలించడానికి కాకపోయి

కా యింట్లోశుభ్రత, మనోనైర్మల్యము, భక్తి, మున్నగు సుప్రసిద్ధవిషయాలు సులభంగా గుర్తించగలిగేటంత విద్య ఆ కర్తవ్యమా కాదా!

అందఱు—తప్పక ఆవశ్యము!

సుంద—మీరందఱూ యీప్రద్దతిని మీ ఆడంగులకు బహిరంగ పాఠశాలల్లోకాకపోయినా యింట్లో అయినా విద్యా ప్రదానము చేయిస్తామని ప్రమాణంచేస్తారా!

అందఱు—చేశాము...చేశాము!

సుంద—సరే! నేను ధన్యురాలి!

కర్మగారు—(నిలువఁబడి) ఇంత ఘోరంగా తీర్మానాలుజరిగిపోయాక నామాట తుపానులో ఎగిరిపోతుంది! మీరందఱికి శాస్త్రం ఎనుపోటులా తగులుకుంటూండాలి! మీవంటివాళ్లు అంతా బయలుదేరాక శాస్త్రం.....యీరకంలోచేరింది గాని శాస్త్రపరికారము సుఖకార్యాలు జరుపబట్టే మీతాతముత్తాతలు నూఱేండ్లు బ్రతికేరు! ఆనమ్మకం పోయాకే అర్ధాయుర్దాయం నశ్యంచేస్తోంది! శాస్త్రం ఎందుకో గ్రహించలేకపోయారు! కొన్ని కట్టుబాట్లలో ఉంటేనేగాని ఏమనిషికైనా యిబ్బందాది—యిబ్బన్యాయము—యిబ్బభోగ్యము అనే విషయాలు నిర్ధారుగావు! అట్లా లేకపోతే పెండ్లిమాత్రం ఎందుకు? 10 రోజులూ ఎడాపెడా వందమందిచేరి ఎవరో ఒకవ్యక్తిని పూర్ణంచేయడంకోసమా? సరే పెండ్లి అయాకకూడా నా పెండ్లాము అని గింజుకోవడం ఎందుకు? ఇది పుణ్యస్త్రీ అనుకోడం గారడికొఱకా పతివాళ్లూ పుణ్యంగనలే అనుకోకూడదూ? గనుకా—

అందఱు—ఇక కూర్చుంటే బాగుంటుంది, చాలదూరం పోతున్నారు నర్మ—చిత్రము యింకామాట్లాడినే మీరుబహూకరిస్తారుకాబోలు !

(అని కూర్చుండును.)

నరసిం—ఈసభలో చర్చింపబడ్డ విషయాలు చాలచాలాముఖ్యమైనవి నేనామోదించాను ! ఈసభ చిరస్థాయిగా ఉండటానికి ప్రతి సంఘసంస్కారపీయుము ఒక్కొక్కరూపాయి యీఆఫీసుకు పంపాలి ! వెంటనే కార్యక్రమము ప్రకటిస్తాము. సంఘసంస్కర్తలు నరహరి పరమేశ్వరుని రక్షించుగాక !



శుభమస్తు.

సతీసక్కుబాయి

ద్వితీయాంకము.

ప్రథమరంగము.

దేవునిగూర్చి పాడుతూ శివనాథయోగి ప్రవేశించును.

అనుబంధము 2

శివ— సలిలసదళగత జలమతితరళం
తద్వజ్జీవిత మతిశయచపలం
విద్ధి వ్యాధ్యభిమానగ్రస్తం
లోకం శోకహతంచ సమస్తం ॥భజగోవిందం॥

సర్వవిధముల యత్నించి, పుణ్యాత్ముల సాంగత్య విశేషమున నింత వఱకు నిగ్రహశక్తి పూర్వకముగ తుత్తును సంహరించితిని గాని మఱి మఱి బీజించు దప్పిని మాఱలించుట సాధ్యము కాకున్నది! పరమేశ్వర లీలాచింతనామృతపాన ప్రమత్తతచే నదియు దవుదవ్వులకేగుచున్నది! మానవునకు వశముకాని దెట్టి?

సీ. కర్మిమ్మనచ్చెరి మేఘము లంబులోన నీ
సీవ వస్మూర్తి గాడకొనును !
తళతళలాడు జోన్నసిగులందు నీ
దరహాస మృదుకేళి తాండవించు !
జల్లుల నడ్డుల్లు చల్లని వర్షాంబు
కణముల నీకృప కర్మిమ్మయుండు !
ఉదయాస్తమయవేళ నుదితవర్ణంబుల
నీవిలాసమ్మె ఘనీభవించు !

గీ. నిలువు నవ్వొంగి కుంగెడు నీరనిధిని
గూఢమగు నీదుమహిమంబె గోచరించు !
నీమహిమం బూర్తిగ నెఱుంగ నేరనేను !
పరిధిత కరుణాంతరంగ ! శ్రీపాండురంగ !

అశాశ్వతంబగు—వపుర్షిమాంసపుంజంబగు —కాయము ననవరతము పెక్కు-భంగుల పోషించి కాపాడినను తుదకాపరంధాముని పిలుపుమీద నగ్నికాహుతియొనర్చి యేకైకాంగుళమాత్రం బగు జీవుండు పరమాత్మను గలియుచున్నాడు ! శాశ్వతంబగు దైవసాన్నిధ్యం బపేక్షించిన వారి కిహలోకసౌఖ్యంబులు తృణప్రాయంబులు (అని పాడుకొనుచు నడచుచు సక్కు-బాయి యింటిగుమ్మము సమీపించును)

సక్కు—(ఇంటిలోనుండి శివనాధయోగి పాటలాలకించి తలుపు తెరచును)

(తేనలో)

ఉ. ఏయట వీసుమాత్రమిని, ఏయపురూపమనోజ్ఞచేష్టికా
చ్ఛాయలనో పరిస్ఫోటమగు చల్లనివాసనవోలె హాయిగా
తీయగ, తేనెవెల్లువల తేటగ వీనుల విందుగా సుధా
ధేయములై వినంబడు ! పవిత్రము లీతని భక్తిగేయముల్

ఓహో! విరాగియగు నీతఁడొనరించు దైనపార్థన మె లశార్వ్యముగ నున్నది! అమృతము చిప్పిలుచున్నది! ముద్దలు మూటగట్టు చున్నది! ఇంకేమిపాడునో వినవలయు (అని యొక గుమ్మము దిగినిలచును)

శివ—(సమీపించి) అమ్మా! కొంచెము ఏప్పీకీఁ మంచితీర్థమొసఁగుదువా?

సకు—చిత్తము! (అని లోనఁబోయి జలముఁదెచ్చి యిచ్చును)

శివ—ఆహా!

గీ. ఇరుభక్తిపరిపూర్ణ యీతరుణి జలము
నీయగఁ జూడదగతీరె! హాయికలిగె!
కోరినంతనె వితతలోకోర్కెలూరె
నమృతసమములీ నిర్మలాంబురుచులు.

గీ. విష్ణుపదమునబుట్టి పవిత్రమగుచు
నీశ్వరుని జటలందు నర్తించినట్టి
పావనమ్మగు గంగ నాపాపములను
నాశనమొనర్చె నెంతపుణ్యమ్మొత్తల్లి.

సర్వకిల్బిషాపహారియగు దివ్యాపగా జలముకంటె—నమృతతుల్యమై—లక్ష్మీసనాథ పాదపద్మసంజనితామృత జలోపేతమై—దివ్యమై వెలయునీతీర్థము నేనెన్నఁడుఁ గోరియుండలేదు. నీవు మహా సాధ్వివి! సత్యమగు భక్తురాలవు! కాదుకాదు! భక్తజన పారిజాతమవు! నీవంటియోగ్యను నానాదేశములఁ గుమ్మజీనను నేను పొడఁగాంచలేదు! నేటికి నేను ధన్యుఁడనైతిని నీ నామాంకిత సువర్ణాక్షరములేవి తల్లీ!

సకు—మహాత్మా! అజ్ఞానురాలనగు నన్ను మీఱట్లు కొనియాడఁదగదు! మీనోట వెలువడు నొక్కొక్కమాట కొన్నియోజనము

లీబాందెను కైలాసమార్గమున నడిపించుచున్నది! భక్తియే మో—డైవచిత్తయను నెట్టిదో ఎఱుంగని మూఢను! సాంసారిక పాశబద్ధనై—స్థిరబుద్ధితో నొక్కసారియేని మాధ్యభూసరా వృతచిత్తప్రీతిమను పరిష్కృతమొనర్చి గుప్తమగు నీదారు ప్రేమను జేర్చజాలకున్నాడు! పాపము! మాయత్త—

అత్త—ఏమిటే! యేకాంతంగా మాఅత్త అంటూ వీడితో మొరెత్తు కుంటున్నావు? వీడెవరు? ఏదొంగముండాకొడుకో! నీకు వీడికి ఏసంబంధమే! ఉన్నదేదో వేళకు కొంచెము తిని యింట్లో వీడవక బైరాగాళ్లతో సరసాలేమిటే! నీయిల్లు వల్ల కాడుగాను! నీతో చెలికట్టుకొని పోరలేకుండా ఉన్నానే! అడుగు దూరములో వీడిని చేరదీసి నామీద నేరాలు చెప్ప కొంటున్నావా? దొంగ పీనుగా (అని మోదును)

శివ—హరి హరీ! అమ్మా! అసాధ్వి నుహాయిల్లాలు! అట్టి సతీమ తల్లులింకను భారతభూమియందుండబట్టియే మనవంటివారికి తినుటకన్నము లభించుచున్నది! పాపమామె యేమియు నేరము చేయలేదు! యెందులకట్లు కఠినముగా దండింతురు నేను బోయెదను! అబ్బిడ్డను క్షమింపుడు!

అత్త—అయిందేదో అయింది! ఇంకవెళ్ళవూ! ఏచెంబో తప్పేలో అందిస్తే చల్లగా బారతావు. పైగా ఆవిణ్ణిక్షమించండి నేనుపోతా నంటావు నువ్వెవడవు ఆలావెధవసమాధానం చెప్పడానికి! ఎక్కించేదేదో ఎక్కించి బుద్ధిచెప్పేసి చల్లగా దయచేస్తావు! నిన్ను మళ్ళీ యీవీధికి రాకుండా చేయాలి! మూవాణ్ణి! పిలుస్తా! నీబొగరు దీనిబొగరు బొట్టుచేస్తా! ఓరే! విశ్వేశా నీవెళ్ళాం ఎవడితోనో రహస్యంగా లేచిపోతోంది తొరగారా!

విశ్వే—(కుమారుడు వచ్చును) ఏడీ! ఏడీ! అమ్మ నీతల్లికడుపుకాల! చచ్చిచెడిపెండ్లాడితే దీన్ని నీపు దగ్గలుపరుచుకుంటావా! ఎవళ్ళో వీధిలో లేనిసమయంలో పడుచు దానితో నీకేమి సంభాషణ! ఏంకార్యం? ఒళ్ళుపొగరెక్కి ఏడుస్తున్నాడా! సన్యాసి ముండకొడుకా! చెప్పుదెబ్బలు తింటావు! గాడిదె! (అని గెంటును)

నక్కు—అయ్యో! ఏదుర్ముహూర్తమున నామహాత్ముడు నేడు లేచెనోగదా! ఈయిద్దరు నజ్ఞానులై క్రూరముగా దండించుచున్నారు! అట్టిపుణ్యశీలురను నిందించుట మహాదూష్యముగదా! నేనేమిచేయుదును! నామూలమునగదా! నాతనికింత చేటుకలిగె? (భీకాశముగా) నాధా! మీరకర్మముగ నాపూజ్యుని నిందించుచున్నారు. దుర్భాషలాడుచున్నారు—అది పాపదాయకము—(అని యింకాచెప్పబోవుచుండ)

అత్త—అబ్బాయీ! మనబంగారం మంచిదైతే కంసాలివాణ్ణి అనడం ఎందుకు? పెంకెమాటలు చెప్పకుండా నీని మూతిమీద వాయించు! మూడకు! కొట్టు (విశ్వేశం కొట్టును) అయిందా! మొండిపీనుగా! ఎన్నిమాట్లు చెప్పనే! పొద్దున్నుంచి బొమ్మతో ముచ్చట్లు పైరాగితో ముచ్చట్లనా? చచ్చీలాగ పొడిపిస్తా! చెప్పినమాట వింటినే విన్నావు! లేకపోతే నీతిప్పలు కుప్పతిప్పలవుతాయి!

శివ—ఏమి సాహసము! అమ్మా! సర్వసంగపరిత్యాగినై పరమేశ్వర ధ్యానాసక్తుడనై ఒకచోటనక—ఒకబాటనక పలుతావులం గుమ్మలు నావంటి దీనునకాయమ్మ యొసంగిన గుక్కెడు జలాబులకింతటి దండనయా? మీకు తుత్తిపాశలులేవా? నాయార్తి మీరాలకించిచో మీగుమాత్రిము దామొసంగ

కాళీ అట్లే దయాహృదయయగు నాతల్లి పుత్రమొనర్చుకొ
న్నది! మీరొనరించు దండన యామెకు ద్విగుణీకృత ధర్మాభి
రతి కలిగించును.

విశ్వే—ఆరి నీతల్లి కడుపుకాలా! యీవేళ గుర్కెక్కడు నీళ్ళంటావు—
రేపు తులా గంజాయి అంటావు—ఎల్లుండి అగ్గిపేరు కల్లంటావు
ఆఖర్ని నేరు సారాయంటావు! నీకేం! భక్తి పిచ్చిలోకి మాటి
పోతే యీముండ యిల్లంతా గుల్ల చేసేస్తుంది! కడుచుతెఱఁగ
లిస్తే నీకాని నీడాహం తీరదూ!

శివ—హరి హరీ! ఇదేమి వాగ్ధోరణిస్వామీ! ఎచ్చట నిట్టి దుర్భాష
లు వినియుండలేదు. మీహృదయములందా పరేంగిత జ్ఞానలేశ
మేలలేదు?

అత్త—విశ్వం! ఈమొండిపీనుగుని అవతలకి యీడ్చేస్తేనేగాని ఎంత
మాత్రం యీగొడవచల్లారదు! వీడి మొహంచూస్తే నాకేదో
అసహ్యం వేస్తోంది! వేడనీళ్ళు యిల్లాపటాల్ మొహంనిండా
చల్లుతా! (అని నీళ్ళు తెచ్చి మీదచల్లును)

పక్కు—అత్తగారూ! స్వామీ! మీరా యుత్తమపురుషునిగూర్చి
మిక్కిలి పొరబడుచున్నారు! మీరు తెలియఁజాలకాయన నవ
మానించుచున్నారు. అట్లు చేయకుము! మీకు మొక్కెదను!
పాపమాయననట్లు కసరకుము! నేనాయనను పంపివైతును!

విశ్వే—నువ్వు రమ్మన్నావా—నువ్వుపొమ్మంటానికీ! వాడే వచ్చా
డుటగాదూ! అల్లాగే వాడే పోతాడు! పోకపోతే నేను పం
పించగల! నీమెట్టవేదాంతము—బొమ్మలాట, వాడి బైరాగివే
షము—దొంగనటన నే నణచేస్తా!

పక్కు—ఇందేమియు నసత్యములేదు! ఆయనకీర్తించు పార్శ్వన నా
క్కటి యాలకింపుడు! మీహృదయము నవనీతతుల్యమగును—

అమనస్కవృత్తియే దైవభజన—ధీరనువట్లా పరివర్తనమంతయు గల్లయైన కానిండు! మనకు పోవునదెవ్వరి? మనహృదయపేటిక యందొక మూర్తాశ్వరుమును భవత్పరచిత వారలమగుచు న్నాము!

(అన్న యిటలోనికి పోవును)

అయినదేదో అయినది గాని మాతా! ఒకవిషయమూ మహాత్ము వడిగి పంపివైచెదను! సెలవిచ్చెదరా?

విశ్వే—మాఅమ్మనైనే బిన్న చూపడం కాకుండా నన్ను చీకేస్తుంది! తొరగా వీడు

సక్కు—మహాత్మా! ఈసంసారజలధినుండి సులభముగా దరిజేరు సాధనమెద్ది?

శివ—సర్వకాలములందును శ్రీపాండురంగవిఠలుని స్మరించుటయే!

సక్కు—నావంటివారలకట్టి స్మరణకు సకాశము లేకున్నచో

శివ—దురభిప్రాయదూరులై అనకాశలేశము లభించినప్పుడేచాలు తల్లీ! నీవంటి యుత్తమవనితలకు కొంగుబంగారంబగు పతిభక్తి ని మించిన మహోన్నతమేమిగలదు! అమ్మా నావంటి దీనులంద ఱు నీసాన్నిధ్యమున నిలచుటకైన తగుదుమా?

అత్త—(తనలో) ఈవెధవకూడా దానితో ఏకమైపోతున్నాడా ఏమి టిచెప్మా! అదే తిట్టిస్తే నాగతిచెప్పాలా! అయినా నాకంతం లో ప్రాణమువుండగా వీళ్ళిద్దరు ఒకమాటమీద ఉండడము జరగదు! నాఅత్తగారు నన్నెట్లాకోడికంపెట్టిందో అల్లాగే దీన్ని ఎగేసి తెగనఉకుతా (ప్రకాశముగా) ఒరేబాబూ నిన్నీమాయలాడి మంత్రించల్లి పిచ్చెక్కిస్తుంది! వీడెమ్మకడు పుపాత్కా వీడింకా వొదల్లేదూ? దానిమొల్లోవుండే బొమ్మ

కోసం చెంగచెట్టుకొని ఏడుస్తాంటే కామారంజీలాగ వక్కరుబకలాగ నీడెక్కడ దాచరిచాచురా బాబూ!

(అని నీళ్ళు మీదచల్లును.)

శివ—ధన్యుడను తల్లీ! నిష్కల్మషచిత్తవగు నీవు నాపైజాలికినయీయుదకమత్యంత పవిత్రమై నాపాపరాసిని నాశనమొనర్చినది! అమ్మా సంసారము మాయాజాలనిబద్ధమగు కపటనాటక రంగము—సుర్గమ దుఃఖారణ్యము—యిందు నరులు తెన్నుగాన క చిక్కువడి యల్లారుచున్నారు—నీవంటి యుత్తమాంగనలు తద్విషయమును శ్రద్ధతో గుర్తించి కుట్లల కుద్బోధించనిచో వారికి ముక్తి సాధ్యమెట్లగును!

కామం క్రోధం లోభం మోహమ్
త్యక్త్వాత్మానం భావయతి కోహమ్
ఆత్మజ్ఞానవిహీనామూఢా
స్తే పచ్యంతే నరకనిగూఢాః ॥భజగోవిందం॥

కామక్రోధాదులు మన జీవితాంతఃపురమున స్వైరవిహారమొనర్చినచో భక్తిధనము పూర్ణముగ నపహరింపబడును. ఆచోరుల కెడమై మనబుద్ధి దివ్యజ్ఞాన దీపికాధారమున వారిని వసిపట్టి తరుముచుండును. ఇట్టి వయస్సునగూడ మీరాయరిషడ్వర్గమువ కానుకూల్యత నొనంగినచో మీకు తరుణోపాయమూహింపజాలము సక్కుబాయి మీయింట దివ్యజ్యోతి ఆపెతోడ్పాటున మీరు సమస్తాజ్ఞానాంధకారమును పటాపంచలు గావించుకొనుడు. ఆమెదివ్యజ్ఞానకల్పతరువు—ఆమె యొసంగు సద్బోధనామృత ఫలరసంబుల దనివితీఅక్కర్ణాంజలుల గ్రోలి తరియుము. ఆమె మీపూర్వార్జిత సుకృతపరిపాకంబున లభించిన యపరభారతి మీరుగాదు—నేనుగాదు ఈయఖండ

భారతావనిగల పుణ్యుల పున్నెమంతయు నాపెయొనర్చు నొక్కొకదైవకార్యమున కెనగావు. మీరామెను నిర్బంధించుచున్నామని భ్రమించుచున్నారుగాని సతతశ్రీరంగాభిధాన స్మరణాయత్తమగు వాపెచిత్తమును బంధింతురా, పాంచభౌతికంబగు నాయుమకాయమును క్లేశపరతంత్రమగు నిరాకారమును నిర్వ్యాపితంబునగు నాత్మను హింసించుట మీతరమా? కరభృద్వ్యాయసము లొక్కయాకృతి నుండుటబట్టి కంఠము రెండింట సమముగ నుండవలయుననట్లు నరుంజనముగ నాయబలను మీవలెనుండుమనట్లు గాటియనెట్టవలదు.

మటియొకమాట! ఆపె చొరగల పతిమ సామాన్యమైనదికాదు. ఆ పతిమయందే జగన్నిర్వాహకుండగు-భక్తులభుండగు-చతుర్దశభువన రక్షాదక్షుండగు-శతసహస్ర గోపీజనాశ్రితుండగు మిథ్యాజగన్నాటక వీక్షణానంద పరవశుడగు భక్తజనసులభుడు పాండురంగము మూర్తీభవించియున్నాడు.

గీ. పరమపావనమైన యీపతిమయందు
భక్తసులభుండు మాయాబ్ధిపంచ చక్రి
వరిలోకత్రయీనేత పాండురంగ
కృతలదేవుండు! మూర్తీభవించి వెలుంగు.

మీరాపతిమ సహసారిందినను సక్కుబాయి తలంచినమాత్రాన జగద్వంద్యుడామెకు సాయోత్కర్షంచును ఆమెను మీరు హృదింపుము సమస్కారము తల్లీ సెలవు.

విశ్వే—అమ్మముండాకొడకా! ఎంతగుర్రపుతిప్పకుండా దండకము చదివావురా! అయితే నువ్వు నాపెళ్లాన్ని దేవుళ్లాగ చూసుకోమంటావేమిటా?! ఇంక అదితరవాయి. ఇంతవఱకూ ఏదో కాసినినీళ్ళు తెచ్చినట్లు వీడో ఆపనీ యీపనీ ఏమన్నచేయడము

వుంది. నీపిసాదమువల్ల అదికూడా పోవడమేగాకుండ నన్ను వంటవాడిగావుడమంటావు! దేవుడో, దెయ్యమో, నీయిష్టము వచ్చినట్లు నువ్వువేడుస్తే బాగుంటుదికాని మాకెందుకీగోల? ఇదిగో దయుంచి యింక యీవీధికిరాకురా వెర్రిబైరాగీ! మా అమ్మ రాక్షసిముండ! చల్లచల్లగా నాలుగు ఒడ్డిస్తే యీవూళ్ళో నీకడ్డుపడే దిక్కేలేకుసుమా!

అత్త—ఇల్లాటిజోగులు నాముందతెచ్చి దరైనారు? మొన్న యిల్లాగే బైరాగాడు ఒహడొచ్చి "అమ్మా! నిది నుహూగొప్పజాతకము! ఎంతపుణ్యాత్మురాలవు? నీవంటిజాతకము ఎక్కడాలేదు—" అని ఊరికే చెప్పేశాడు. "అమ్మగాడిదకొడుకా నాసంగతెల్లా గ్రహించా"వని అడిగి "యింకాచెప్ప"మన్నాను. "మీరు యీతాటాకుయిల్లువిడిచి మేడలోవుంటారు. ఒక్కపనిచేస్తే ...అన్నాడు ఇంకేంకావాలనుకొని "ఏమిట"దన్నాను. ఈ చేతిలో రెండురూపాయలుపెట్టండి చెబుతా నన్నాడు తక్షణం రొంటినున్న బోడిరూపాయలు రెండుయిచ్చేను." అబ్బే! "ఏమీలేదు మీరు నాతోకూడారండి మంత్రముచేస్తాను చక్కనికొడుకు..... ....."అన్నాడు. ఆమట్టున నీదుంపతెగ యెంతమాటన్నావురా అని మూలనున్న రోకటితో మూడు పోట్లుపొడిచా చచ్చేనురాచీవుడా అంటూపోయాడు వెధవ బాడు నీకంటె రాయిలాగున్నాడు. అలాటిదెబ్బ ఒక్కటి తగులైతే నువ్వు మళ్ళీచూట్టాడవు. బాగుత్త! నడు!

(అని కొట్టబోవును.)

(శివనాథయోగి పాడుచు పోవును.)

అనుబంధము. 3

ద్వితీయరంగము.

భారతమహిళాసభామందిరము.

పరివేషము:—సుందరమ్మ, నరసమ్మ, మాణిక్యము, జానకమ్మ, వితంతుపు, అద్వైతమ్మ, మఱికొందరు సభ్యురాండ్రు.

నరసమ్మ—(లేచి) కమిటీమెంబర్లను అందరమూ రావడమువల్ల సభామందిరము నేడు కళకళలాడుతున్నది. ఈవేళ యీఅసాధారణసమావేశము (Extraordinary Meeting) కాల్‌ఫర్ (Call for) చెయ్యడానికి కారణము మీరు గ్రహించేవుంటారు నేటిసభలో స్త్రీస్వాతంత్ర్యము, స్త్రీవిద్య, వితంతుద్వాహము మొదలైన నారీజనోపయోగములైన విషయాలు చర్చించి తీర్మానాలు ప్యాసు (Pass) చేసి అవి మన సోదరీమణులచేత ఆచరణలోపెట్టించాలి. మన అందరిలో నాయకురాలుగావుండి యీమహిళాసభామందిరంనిర్మించడములో విశేషసాహాయ్యము చేసిన శ్రీమతి కలవచర్ల సుందరమ్మగారు యీసభకు అగ్రాసనాధిపురాలుగావుండుటకుదయతో అంగీకరిస్తారని నానమ్మిక.

జాన—(బాలవితంతువు) అది మాకందరకూ సమ్మతమే.

మాణి—నేను మీ ప్రపోజలు (Proposal) ను ఆమోదిస్తున్నాను. (సుందరమ్మలేచి, కుర్చీదగ్గరకు వెళ్ళును. అందరు చప్పట్లు కొట్టుదురు)

సుంద—సోదరీమణులారా! నన్ను మీరు అగ్రాసనాధిపురాలుగా ఎన్నుకొని, నాభుజములపైన మోయరాని భారము ఉంచినారు. నేను మీవంటిదాన్నే అబలనే మీకందరిలో ఆధిక్యము ఏమీలేదు. మనం మామూలుగా ప్రొసిడెంటు సెక్రటరీ అనుకున్నా, కార్యక్రమం అందరమూ సమానముగా జరపాలి

అందరమూ కలిసి పనిచెయ్యకపోతే మనసభ, మన ఆశయాలూ అన్నీ మూడురోజుల్లో మంటకలుస్తాయి. మూడునాళ్ళ ముచ్చట అని ఫ్రెండ్సు (Friends) మనలను వేలిచేస్తారు. ఆ అవమానదుఃఖం ఇంటోలరబుల్ (Intolerable) (దుర్భరం) గా ఉంటుంది! మీరందరూ సావధానచిత్తులై మనం చర్చించిన దలచుకొన్న తీవ్రవిషయాలు, విషమసమస్యలు విని, ఎవరికి తోచిన సలహాలు వాడిచ్చి, సాధ్యమైనంత త్వరలో ఆచరణలో పెట్టించాలి ఇప్పుడు స్త్రీస్వాతంత్ర్యాన్నిగురించి, మనలోఆంగ్ల విద్యావిశారద శ్రీమతి నరసాబాయమ్మగారు ఉపన్యసిస్తారు. వినండి. (కూర్చుండును చప్పట్లు)

నర—(లేచి అగ్రాసనాధిపతి బల్లదగ్గరకువచ్చును. కరతాళధ్వనులు) సోదరీమణులారా! సకలశాస్త్రవిశారదులైన మీసమక్షమున నేను నేడు స్త్రీస్వాతంత్ర్యం అనే విషయాన్ని గూర్చి నాకు తెలిసిన మట్టుకు చెప్పడానికి సాహసిస్తున్నాను. నాయీచిన్ని ఉపన్యాసంలో ఏమైన మిస్‌టేక్కు (Mistakes) ఉంటే ఎక్సుక్యూజ్ (Excuse) చేయాలి వినండి మనదేశపు పరిస్థితులు ప్రస్తుతం ఏమీబాగుండలేదు హిందూమహమ్మదీయ సమ్మేళనసమస్య, సహాయనిరాకరణోద్యపు సమస్య, ఉద్యోగస్థుల జీతముల సమస్య, అది యిది యనవేల అనేక సమస్యలు మనల నెమరొత్తిని ఎన్నో బాధకలిగిస్తున్నాయి. యీసంధిగ్ధ సమయంలో, ఉద్యోగాలు దొరక్క పురుషులు అల్లల్లాడుతూ కుటుంబపోషణానికైతేనేం, తమసిగరట్, బీడీ, బ్రాందీ, కాఫీ వగైరా దురల్వాటులకైతేనేం మనమెళ్ళలోని పుస్తిపూసా తెగనమ్మి, మట్టిబొమ్మల్లాచేసి వదిలిపెడుతున్నారు. పోనీ, ఎంత ఉద్యోగాలు సంపాదింపలేక గాజులు పట్టిగాజులు గాడు

సిలుక్‌గౌజులు ధరించి, యింట్లో మూలకూర్చుని, వస్తుంటే దానివల్లా, అదిలేకపోతే పనగలో తాకట్టుపెట్టే తింటూ కూర్చుంటే కాదంటామా? చెప్పండి వీళ్ళపోకులకి ఏమిలాటురా.కూడదు. తెల్లవారేటప్పటికి మంచంమీద ఉండగానే పాచినోటితో తాగడానికి, సిగ్గేనా లేదమ్మా మగజాతికి, (హియర్ హియర్ Hear, Hear అను కేకలు) బెడ్‌కాఫీ అట అది తగులడ్డాక వళ్ళుతోముగోవడానికి టూత్‌పేస్టు, బ్రష్ (Tooth paste & Brush) నూ, పెద్ద ఇంగ్లీషు వాళ్ళకి మల్లే ఏంపుల్లకాని, కచికతాటాకూ వుంటేగావేం తరవాత డ్రస్‌వేసుగుని ఊళ్ళోషికార్లు 10 గంటలకి వేళతప్పకుండా అవ్వచేసి అరుకుతింటున్నానరే వేపుడుకూరలతోటి భోజనం నిద్ర, మూడింటికి టిఫిన్ వెంటనే నెత్తికి వీపాంపియూ హేరాయిలో పూసుగుని, చేత్తో హ్యాండ్‌కేస్(Hand cane)పట్టుగుని చంకలోఒన్నిన్ బ్యాట్‌వుంచుకొని బౌన్సులుకి ప్రయాణము. అక్కడ కిల్లీకొట్టువాడికి యివ్వాలేయని వంకపెట్టి వేరెంతోమూడో తీసుకువెళ్ళి రిఫ్రెష్‌మెంటురూమ్ వాడికి (Refreshment Room) దాఖలు చేసుగుని యిన్ని కంపునీళ్ళు కడుపులో పోసుగుని తూలుతు పేలుతూ హెచ్చతగ్గులుగా టూట్లాడి ఎనకిచేతో చనడసాపుచేయించుకొని పూలుగుతూ యింటికొచ్చి అవాకులూ చవాకులూ పేలడము ఇది మన మగవాళ్ళ పర్‌జంట్ డైరీ Present diary) దీనికి కారణము ఏమంటారుగి మన తెలివితక్కువ, మనమూఢత్వము, నోమోర్ దాన్ దీజ్ (No more than these)మన తలిదండ్రులుమనకు తెలియనవ్వడు బొమ్మలపెళ్ళిళ్ళులాగాచేసి మనకు వాళ్ళని అంటగట్టారు. మనము వాళ్ళపోరు పడలేక వీడున్నాస్తుము

వాళ్ళకి లోకువ యివ్వడము అనే గొప్ప బ్లండర్ (Blunder) కమిట్ (Commit) చేశాము. బాగా ఆలోచిస్తే వాళ్ళకి లోకువయివ్వడానికి వాళ్ళ అమాయకత్వమొక్కటే మనకు యీమాత్రమైనా అవకాశమును లేదు. మనము చచ్చుగబ్బ ముక్కల్లాగ ఊరుకు చేసి మీదెక్కి తొక్కుతారు. టుబి ప్లెయిన్ టుయు ఆల్ (To be plain to you all) ఒక్కటేమాట చెబుతా. ఈరోజునుంచి మీరు ఒక ఘోరమైన ప్రతిజ్ఞ చెయ్యాలి. మొగుడుమాట వినకూడదు. ఇంట్లో, కాపరములో, భర్తకి ఎంత స్వాతంత్ర్యమువుంటుందో భార్యకికూడా అంత స్వాతంత్ర్యం వుండాలి. లేకపోతే భర్తని (Divorce) విడిచి పెట్టెయ్యండి. ఆలోచించండి భార్యలేనిభర్త బ్రితుకు ఇట్‌విల్ బిఏగ్రేట్ సైఫర్ (It will be a great sypher) (అదిఒక గొప్ప సున్న అగును.) మనముకూడా స్వతంత్ర్యం గావుండాలి భర్తకుండే హక్కులు, గౌరవాలూ అన్నీ మనక్కూడావుండాలి. రేపటినుంచేమీమీయిళ్ళల్లో యిండిపెండెన్సు Independence డిక్లేర్ (Declare) చెయ్యండి. నామాటవినండి బాగుపడండి. లేదా యికా అధఃపాతాళానికి పోతారు. మీకు యీజన్మ కింకమోక్షమువుండదు. కూపస్థమండూకాల్లాగ యిళ్ళలో పొయ్యిలదగ్గరకూర్చోనుడముతోనే మీతనువులు వెళ్ళిపోతాయి నిస్సందేహముగా ఇప్పుడైనా కళ్ళు తెరవండి అమ్మలారా స్వాతంత్ర్యానికి సరియైనదిలేదు. చెప్పండి ఒకఉత్సవముచూడ్డానికి వీలుందా? No నో ఒక్క ఎంటర్‌టైన్‌మెంటు(Entertainment) చూడ్డానికి అవకాశముందా నాట్ ఇన్‌దిలీస్ట్ (Not in the least) ఇంకా యెన్నివున్నాయి? నీతిదాయకమైన నాటకానికి వెడదాముఅంటే ఏం అక్కడి కెవరైనా వస్తా

కాయేమిటి ఎవరినైనా లవర్సుని (lovers) రమ్మన్నావాయేమిటి అని అడ్డముగా అర్థములేని ప్రశ్నవేస్తారు. వారికి యీభోగాలు తప్పకూడదు. ఇంట్లో మనము రంభల్లావున్నా ఆసరా యీసంధూ తిరిగి ఆగుడైనెలోకి యీగుడైనెలోకిధూరి చెప్పుడొబ్బలు తిని వస్తూ టారు. దారిని ఎవరైనా పెషతూంటే 'వాణికేసి చూశావాఁదా' అని తన్నుతారు. వీళ్ళుచేసే దుర్జన్యాలకి మనముకనక సహిస్తున్నాముగాని ఓర్పుతోటి యరొహాల్లేయితేనా కొంపకు నిప్పెట్టి లేచిపోతారు. (హియక్ హియక్ అని కేకలు) ఇంకనేను విరమిస్తా నాటైమ్‌పైవ్ మినిట్సు అయిపోయింది. మీరంతా నాకోరికలు నెరవేరుస్తారని నమ్ముతున్నాను. (సర్టెన్లీ Certainly అనీ, విథౌట్ ఫెయిల్ (Without fail) అని కేకలు (నరసమ్మ తన స్థానములో కూర్చుంటుంది.)

సుందరమ్మ—సోదరీమణులారా ! ఇవ్వుడు స్త్రీవిద్య అనే విషయాన్ని గురించి శ్రీమతి మాత్రవాది మాణిక్యాంబగారు ఉపన్యసిస్తారు.

మాణిక్యమ్మ—(వేదిసమీపించుట చప్పట్లు) సోదరీమణులారా ! మీఅందరిలో తగుదునమ్మాయని వేదికదగ్గరకువచ్చి ఉపన్యాసంయిచ్చే పూనందులకు మన్నించండి. స్త్రీస్వాతంత్ర్యానికి స్త్రీవిద్యకి చాలాదగ్గిర సంబంధం ఉంది. స్త్రీస్వాతంత్ర్యాన్ని గురించి, మనసోదరి నరసాబాయమ్మగారు చక్కగా, గంభీరంగా విపులంగా ఉపన్యసించారు స్త్రీసాతంత్ర్యం వలెనే స్త్రీవిద్య అనే విషయంకూడా నేడు విషమసమస్యగా మారింది స్త్రీస్వాతంత్ర్యమునకు స్త్రీవిద్యచాలా అవసరం విద్యలేని స్త్రీ ఏమీకూడా చెయ్యలేదు. పతిస్త్రీ విద్యాభ్యాసంచెయ్యాలి అంటే చాకలి పద్దులూ పెరుగు, నూని, నెయ్యి బాకీలు గోడలమీదా, క్యాలెండర్లమీదా వ్రాసేపాటిచదువుకాదు, నేను

వాలన్నారు. అన్నం అరాకలిగా తినాలన్నారు. తలవెంట్రుకలు గొరిగించుకోవాలన్నారు. ఒకటా రెండా, ఓ వెయ్యి శిక్షలు విధించారు ఇప్పుడు ఎలా వున్నాడో ఉన్నాడో లేక నాలాటి విధవల మొహాలమీద మేలుకువున్నాడో తెలియదు. విధవని నిజంగా వెర్రివెధవకింద చేశారు. డబ్బుకోసం కక్కుర్తిపడి, ఎనిమిదేళ్ల పిల్లని ఎనభై యేళ్ళ ముసలి ముండాకొడుక్కి ఏనాలుగయిదువేలో తీసుకుని అంటగడతారు. పదహారు రోజులైనా కాకుండానే ఆముసలాయన కాళ్ళు చల్ల బడతాయి. పట్టండి పట్టండి అని పిల్లమెళ్లో పుస్తె తెంపి, గాజులు బద్దలుకొట్టి, గోదావరిఒడ్డుకు లాక్కెళ్లి బుర్రగొరిగించి తీయించి మూల కూర్చోమంటారు మూడురోజులు, క్రిమంగా నగలన్నీ అమ్ముకుతింటారు. ఇంక జీవితంలో సుఖమనేదిలేక మొగుడుజీవానికి, అల్లాంటి వివాహంచేసిన తలిదండ్రుల జీవాలకీపడి యేడుస్తూ ఇంటి చాకిరీఅంతా చెయ్యాలి. ఒక్కపూట తలనొప్పివచ్చి పడుకుంటే మాఅత్తగారు 'ఏమే, మడిబట్టలు నీరంకు మొగుడు ఆరవేస్తాడా, అంటుంది. ఏంచెప్పను బాల్య వివాహాలవల్ల నే యీవితంతువులు వృద్ధిఅయ్యారు. ఇవి ఎందుకువచ్చిన నియమాలో వల్ల కాటినియమాలు. మొగుడుచస్తే తలవెంట్రుకలు తీయించాలనీ, ఇంటిచాకిరీఅంతా చేయించాలనీని, పైగా కళ్లుపెటుక్కున పేలిపోయేట్లు నాలాటి బాల విధవల యెదటే మిగిలిన అప్పలూ, వదినలూ భర్తలతో సరాగాలూ సల్లాపాలూను తలుచుకుంటే ఒళ్ళంతా ఆపాదమస్తకమూ తగలడిపోతుంది. ఎవరైనా సంఘసంస్కర్తలు వితంతు వివాహంఅసేది తలపెడితే అయన్ని పెలేసి, ఆయన్ని చంపినంతపనిచేసి, తాము చచ్చినంత హడావిడీచేస్తారు! శూర

దాబిల్లు ప్యాసయిందనగానే ఆశ్చారదాగారికి మరణహోమాలు చేశారుటకొందరు, పైగా పూర్వ సహగమనాలట. భర్తచస్తే బ్రతికిఉన్నభార్య నిండుప్రాణంతో భర్తతో తగులాడలట. ఏంచెత్తమోకాని, ఆయనపేరు చెప్పుకోవాలి ఎవరు చెప్మా రామ్మోహనరాయగారట, కలకత్తాలో ఉండేవాట్ట. ఆ సహగమనంలేకుండా చేసిది ఆపుణ్యాత్ముడట. (నవ్వు) రామమోహనరాయలమ్మా అని ఒకరు) ఏమో ఆ ఇంగ్లీషుపేర్లు నాకు తెలవవు. చాలామంది బ్రతులుదేరి వితంతువులకి పెండ్లిండ్లుచేస్తున్నారు. మాలాటివాళ్ళకి వివాహాలుచేసి పుణ్యం కట్టుకోమని యీసభలోని సభ్యులని ప్రార్థిస్తున్నాను. వెధవ ముండచేసిన పాపం యేమీలేదు. ఇష్టముంటే పెండ్లిచేసుకోవడానికి అభ్యంతరంలేకుండా చెయ్యండి. తలిదండ్రులఆజ్ఞ యీవిషయంలో వినగూడదు. వితంతూద్వాహాలవల్ల సౌఖ్యం బాగుపడుతుంది. ఈ వివాహాలు లేకపోయినంతమాత్రాన, యీపూర్వాచారపరాయణులు తలచినది జరిగుతున్నదా? వితంతువు వికృతంగా ఉండడానికి కదా యీతలగొరిగింపు. తలలు బోడివైతే తలపులు బోడివవుతాయా? కోరికలు గోడావరిలో కలుస్తాయా? ఆశలు అడుగంటుతాయా? ఏదీ ఆగదు. విధవా వివాహాలు చేయడంవల్ల వితంతువులు సుఖస్తారు. ఇంక నేను కూర్చుంటాను నాతప్పులన్నీ ఒప్పులుగా భావించాలని కోరుతున్నాను. (చప్పట్లు కూర్చుండును)

అద్వైతశర్మ—(లేచి) అగ్రసనాధిపురాలుగారూ, సోకూక్కూడా చెబుతాయ్యండి. నాఅభిప్రాయాలుకూడా ముచ్చటిస్తానుకొంచెం.

సుంద—ఫైము ఆట్టేలేదు. మీటింగు డిస్పర్సు చేసివెళ్లాలి. ఆయుగంట లకి వై. డబ్లుయు సి. ఏ. (Young Women's Christian Association) కి వెళ్లాలి. అక్కడనేను ఓపెనింగు స్పీకర్‌ని (Opening-Speaker) ఒక్కనివిషం మీకు ఫైము ఇస్తున్నాను.

అద్వైతమ్మ—ఆచూతోంచాల్లెండి మీకు కోపంవచ్చినాసరే నాఉద్దే శాలివి. ఆడడానికి స్వాతంత్ర్యం, స్వాతంత్ర్యం ఉండాలంటారు గదా, ఎందుకోచెప్పండి వల్లకాటి స్వాతంత్ర్యం ఇప్పుడేంతకుక్క వచ్చింది? అయినా పూర్వం వాళ్ళిలాచేశారా? సీత దమ యంతి మున్నగు పతివ్రతలు ఇలావాదించారా పూర్వం ఉండే కట్టుబాటులు, పద్ధతులు ఇప్పుడున్నవా? పూర్వంలేనివి ఎన్ని బలిశాయి ఇప్పటికాలపు ఆడవాళ్ళకి? వీళ్ళుచేసే దార్జ న్యాల్లో ఒక్కదాన్నైనా నిరసిస్తున్నారా మగవాళ్ళు వాళ్లుఒక వేళవద్దంటే వీళ్ళుమానుతున్నారా? ఒక్కపాపిడుబిద్దకుంటే వద్దన్నారటండీ? చంకల్లోకి ఎగిసిపోయేటట్లు రవికెలుకుట్టించు కొంటే భర్తలు వద్దనగలిగారండీ? కాళ్ళకడియాలుతీసేసి, ముఖాన్నిబొట్టుకూడాలేకుండా కిరస్తానీవాళ్ళల్లా ఉంటూంటే వద్దనిచెప్పేరుటండీ? భర్త పదిగంటలకి భోజనంచేసి పెడితే సాయంత్రం ఆరు, ఏడుగంటలవరకూ రాడుగదా? ఈలోపున ఎన్నిపనులుచేసినా, ఎన్నిళ్లకు పెళ్లనాలకువెళ్ళినా చూడ వచ్చారాంట? అయితే మీ ఉద్దేశం ఏమిటి? మొగుళ్ల ఎదు టనే మీచిత్తంవచ్చినట్లు చేద్దామనా? లేక భర్తలనే అంట్లు తోమి, వంటచేసి మిమ్మల్ని షికార్లుచేసిరమ్మని పంపాలం టారా? మీరు చదువుకుంటారా? మీ భర్తలు మీకు వంటచెయ్యాలా? పుస్తకాలు మీకూడా బడిపాకా మీసు కుపోనక్కర్లేదూ? అయితే యింక ఆడపిల్లమొదుకూ?

మంచిబుద్ధికొని కోప్లుతో మనుష్యుడు నకవండి పైగామరో విషయు వితంతువు కి పెళ్ళిళ్ళా ? ఎంతచెప్పించాను ? ఇంక కులు, శీలంఅక్కర్లే మొగుడుచచ్చాక, ఆమొగుడియెడలఉండే విశ్వాసం కనబరచడంకోసం ఓతలమొత్తుకులు తీయించుకోమనీ ఓసైనుపంచికట్టుకునీ పెద్దలుచెప్పారు. కృష్ణా రావూ అంటూ పారమార్థికంగా కాలంగడపమన్నారు. అంతేగాని పస్తుండమన లేదు భర్తపోయాక భార్యబ్రతుకు అడవిగాచినవెన్నెలకనక కుందిరిపట్టెమంచాలూ, సోఫాలూ యెక్కవద్దన్నారు. అయితే భర్తచనిపోతే ఇంకొకణ్ణి వివాహంచేసుగుంటారూ ? వాడూ చస్తేమరొకడా ? ఇలా ఎన్నివివాహాలు ? ఎన్నిమారు మనువులు ? చాలుచాల్లెండి మీటింగులుమ మీటింగులూని ఎవడైనా నవ్వుతాడు యీ ఉపన్యాసలువిని.

అందఱూ—ఆగండి. అద్వైతమ్మగారూ అంతటితో మీపగిచండవా స్థోరణికట్టిపెట్టి వెనక్కుతగ్గండి. మీమాటలు మేము వినము.

అద్వై—వినకపోతే వినకండమ్మా అంతేనా,

సుందరమ్మ—చాలు. మీరందరూ నామాటవినాలి సైలెన్సప్లీజ్ అద్వైతమ్మగారి వాదంచాలా అసందర్భంగావుంది. ప్రస్తుతం స్త్రీలకుకావలసినది అప్‌టుడేట్ ఫ్యాషన్ (Up to date fashion) మనంచాలాకాలం ఓర్పుతో అనుభవించాం మనభర్తల దౌర్జన్యం ఇంక ఆగవలసిన అవసరంలేదు. మీరు తొందర స్వాతంత్ర్యధ్వజంపాతిపెట్టండి. నమములు కట్టండి లెండి. స్వాతంత్ర్య దుందుభిమోగించండి. మనం మగవాళ్ళని లెక్కచేయగూడదు. వాళ్ళు ఏపనిచెయ్యమన్నా చెయ్యగూడదు. ఇదివరకులా

గున మీరు మీరు అని సంబోధించకండి. నువ్వు అంటే నువ్వు అనండి. తెలిసిందా? ఇట్లో మీమట్టుకు వదులుకొని తినండి. కావలిస్తే వాళ్ళని వదులుకోమనండి. స్వాతంత్ర్యమునకు సూచనగా వీరకంకణాలు ధరించండి. ఇవి తీసే జరగాలి ఇదివరకు లా వస్తే లేచినిలబడకండి. కాళ్ళుకడుక్కోవడానికి నీళ్ళివ్వకండి ఒకటేమిటీ? ఏమిచెయ్యకండి. ఏంజరుగుతుందోచూద్దాం. (హియ్ హియ్ అని కేకలు) ఇంక మనకి వంటవేళ అయింది అందుచేత సమావేశం చాలిద్దాం రండి. దైవప్రార్థన మారంభించండి.

(దైవప్రార్థనచేసి నిష్క్రమింతురు.)

రామదాసునాటకము.

గ్రంథకర్త:—బళ్లారి ధర్మవరం గోపాలాచార్యులుగారు.

ఆధునికకాలమునందలి యాంధ్రనాటక సమాజములవారి కందఱకును ముంగొంగుబంగారమైయున్న రామదాసునాటకమును, అందలి మాధుర్యరసపూరిత కీర్తనలను, యెరుంగనివారుండరు మన భాషలో నెన్ని రామదాసునాటకములు రచింపబడినను రంగస్థలమున బ్రదర్శింపబడున దిదియొక్కటియే! ఈనాటకప్రాశస్త్యమును మాటలతో వర్ణింపబూనుట సూర్యుని దీపికతో జూడదలచుటయే!

వెల రు 1—0—0.

వలయువారు:—

కొండపల్లి వీరవెంకయ్య,
శ్రీసత్యనారాయణబుక్‌డిపో రాజమండ్రి.

శుభమస్తు.

సతీసక్కుబాయి

త్ర్యంకీయగానకము.

పరిభ్రమరంగము.

[సక్కుబాయి ప్రవేశము.]

సక్కు—ఏమినాయనా! యశోదానందనా! నీవెల్లప్పుడు చిరునగవుతో నాయొనరించు పరిచర్యనాదరించుతువుకదా? నీకేమి బహుమానమిత్తును? నిన్నెప్పుడుసంతోషింపజేతును. యశోదాకోమలకరపల్లవాబ్జ లాలిత పాద నీసుకుమారతనుదాసి నాకఱుకు పాస్తూలుగాగు కొమ్మనుమన్నదా!

శా. రావోయీ! యదునందనా! పృథుజగద్రక్షా! యశోదాసుతా!
దేవా! నీసుకుమారదేహము పరిభ్రాంతి నత్యస్మృతం
బీ విశ్వాసిని పాపహస్తములలో నేమానొయించెంచకో
యీ! పిశ్వేశ! నన్నయ్య కనగదోయీ! పాండురంగప్రభూ!!

అసంఖ్యాకగోపీజనగృహాంగణమిహారయోగ్యంబులగు నీపదరాజీవంబులు స్మరణమాత్రి సర్వపాపారణ్యదవానలంబులగు నీచరణకమలంబులు—శతకోటిభక్తజనహృత్తటీతటిచ్ఛలితంబులగు నీమృదుచరణస్పర్శము సదా నాకరికరస్పర్శనంబున

గుడుచుచుంటలేవా? సతతధగద్ధగాయమాన కపర్దిశిరోగమల మధ్యోల
లూగు నీకరుణామయ మూర్తి—నాతుద్దశభువనపాలనా దక్షం
బగు నీయుత్తమమూర్తిగోపాలా! మోహనహాస్యగోపకాంతా
మనోవీథీస్వైరవిహారయోగ్యంబగు నీమనోహరమూర్తి—మూని
జగత్కారణమగుచుమాలికాలంకృతంబగు నీశ్యామలమూర్తి నీ
భక్తివశ్యుడుఁ బ్రతిక్షణతొనర్చినందులకైన నాయందు కిని
యక మందహాసముతో కృపాంచితవీక్షణ ప్రసారమున మోద
మొందవించితువా?

సీ. చంద్రికాసుధలోలె స్వచ్ఛమా నీదయ
నాపై నొకింతఁ గన్పట్టుమయ్య!
తేటతేనియగంటె దీయనా నీపల్కు—
వీనులకింత విన్పించుమయ్య!
పరమపావన! నీకృపావీక్షణాంశుల
జల్లున నాపయిఁ జల్లుమయ్య!
అతిలోక రమణీయమైన నీదర్శనం
బిపుడైన నాకుఁజూపింపుమయ్య!
నాన్యతో దగ్ధనీయములౌ నవ్యపుష్ప
రాగరేఖా పరిపూర్ణములౌ పరిధివర్ణ
రంజితమ్ములునైన నీరమ్యహాస
జలము నామీద నొకయింత జల్లుమయ్య!

నీదయాసుధకంటె ధవళమై—శరచ్చంద్రికా ప్రసారమునకంటె శీతలమై—
దివ్యఫలరసంబులకంటె మధురమై నాయెడల వెల్లివిరియు
చుండుటవల్లనే నేనీ మాయాసంసారాంధకారమున నీ మంగళ
మూర్తిని గుర్తించుచున్నాను! సర్వతోముఖవ్యాప్తమగు!
నీసర్వజ్ఞమూర్తిని నాకీ చతుర్దంగుళీపరిమాణ్యుదారు ప్రతిమ

యందు గోచరంపఁ జేసి జన్మసార్థకత నొందించుచున్నావుగదా నీలేనగవులు—నీగారాములు—నీకృష్ణావతార క్రియా విశేషంబులు ఎంతవర్ణించినను కొన్ని జన్మలు జీవించి స్తవముఁ జేసినను అంతమగునా? నేనేమి యుపహారము లొసంగితిని—ఏమి మంగళధ్వనులతో నిన్ను భజించితిని? నిన్ను మంగళస్నాన మొనరించుటకు నాయొద్దనేమి సుగంధ జలములున్నవి నిన్నలంకరించుటకు నాకడనేమి పీతాంబరములున్నవి—నిన్ను తృప్తిపఱచుటకు నాయింట నేమి దివ్యాన్నములున్నవి? అయ్యో! చిన్నకృష్ణా నాయనా నీతో నాడుకొనుటకు గోపాలుర నెచట దెత్తును? తండ్రి! వేయేల గుర్రెక్కిడు శుద్దజలమునకైనను—పట్టుడు వేడి యన్నమునకైనను నీకొసంగుటకు నోచుకొనలేదే! పాపము! అత్తగారు నాకొసంగిన పాచియన్నమును — భర్తయొసఁగెడు నెంగిలి జలంబును నాతో బాటుఁ గుడుచుచుఁ దార్పుచు కాలముఁ బుచ్చుచుంటివా! నీఋణమెన్నివేల జన్మంబులకుఁ దీర్చుకొందును! వనమాలీ! నేను శబరియంతటి పుణ్యాత్మురాలనా! గుహునంతటి భక్తశిఖామణినా? కుచేలునంతటి పరమమిత్రమునా! నాయందు నీకింత యభిమానమా! బాబూ! నీకూఁతము—నీధ్యానము నే నెన్నియిడుమల గుడుచుచున్నను—ఎన్నిభంగపాటులు నాజీవితాంతరమున సంభవించినను మఱువను! మఱువను! ఇదిగో! నీచిన్నియడుగుదమ్ములనంటి చెప్పుచున్నాను! నీవే నాతండ్రివి—తల్లివి! నాసర్వస్వము సర్వదా నాకు భర్తృపదారవిందసేవ నొకవైపున—పరమనిర్గుణ తత్త్వావతారభజన మొకవైపున హృదయమధ్యాంతరమున డిండిమనాద మొనర్చు నట్లను గ్రహింపుము—వియలాంతరంగా! అభంగా—పాండురంగా!

నిన్నుభజించుకొలఁది నాకోరికలుక్షల్లగాను—సంసారము—మిథ్య గాను దోచును. కృష్ణా నన్ను పీడకుమా! నాజీవితపర్యంత నీలోనైక్యముఁ జేసుకొనుము. నీనుండినన్ను వేఱుపఱుపకు

(అని బొమ్మను ముద్దు పెట్టుకొనును.)

అనుబంధము 4

(అత్తగారు ప్రవేశించును.)

అత్త—ఒరే! విశ్వం! దీనితల్లికడుపుశాల! నిజంగాదీనికిపిచ్చెత్తిపోతోం దిరా బాబూ! ఎన్నివిధముల ఆబొమ్మతో అడవొద్దే తల్లీ అని మొర్రిపెట్టుకుంటున్నా వింటంలేదు. దీనికి తగినట్లు రోగం కుదురుస్తానుండు! మనకిదెక్కడ దాపాతికిందిరా! కోరికోరి కొఱకంచు తెచ్చిపెట్టుకున్నాము? పోసే ఏదైనా రోగమేమో కంసాలి శరభయ్యని పిలిచి యింత విభూతి పెట్టించు లేకపోతే పెట్టిపుల్లాయి తోలుముక్కిస్తాను తెచ్చి మెల్లోబిగించు! ఆచార్లుగారిని పిలిచి యింత సన్నిపాతం అయినా మిగించు! అప్పటికీ కుదరకపోతే నాకు మా యత్తగారు బోధించినమార్గాలు గోసాయి చిటికిల్లాంటివున్నాయి! చల్లగా ప్రయోగిస్తా! కాని అన్నిమాటలు తిట్టినా మొఖమ్మీద కాండ్రించి ఉమ్మేసినా తుడుచుకుపోతుంది! అదేం శాంతమురా! దీనితల్లికడుపుశాలా కొడితే ఏడవదు! పోసే యిల్లా బోధపెడుతున్నాము అని విసుక్కొని పనియేమైనా బద్ధకిస్తుందాంలే పిశుగులాచేస్తోంది! నాకసితీరేట్టు ఆబొమ్మని గోతులో గజాన్నరలోతున పాతేసి యిటుకలతో పూడుస్తా: దిక్కుమాలినబొమ్మ యీముద్దమ్మ

కు ఏలా అడ్డమొతుందో! ఛీ! నువ్వుగొయ్యితీయిరా చూస్తావేం! వెర్రినాయనా! నీకెల్లాంటి మతాబా దొరికిందిరా ఏదే ముండా! ఆబొమ్మనీడీ!

(అని రెండుచేతులచేతులచి బొమ్మ లాగుకొనును.)

విశ్వే—అమ్మా! బొమ్మలాక్కుంటే అల్లాకొయ్యబొమ్మలా చూస్తుండేమే! పిచ్చికాదే దీనికి దెయ్యంపట్టింది! అసలు నువ్వే అనుకుంటే సీతాతలాఁవుంది దీ! ఛీ! ఏమేఛవా! మాఅమ్మ అన్న విధముల చెప్తున్నా నీకింకా బుద్ధిరాలేదూ! దానికాస్తే కోపంతెప్పించకే వెర్రిముండా ఒళ్ళంతాకాల్చివాతలెడుతుంది! దానికోపం సముద్రంలా పొంగొస్తుంది. చల్లార్చడానికి నీఅబ్బ తరంగాదు! మాట్లాడితే నాబుర్రచెక్కలు చేస్తుంది! తెలుసా! యిప్పుడైనా అబొమ్మను మఱచిపో! ఏంపోతావా! మఱచిపో!

(అని కొట్టును కొట్టి లోనికి పోవును.)

కృష్ణుడు, రుక్మిణి ప్రవేశింతురు.

రుక్మిణి—నాథా! ఏమిచిత్రము! అజ్ఞానాంధకారమునఁ దెన్నఁడైనాక తొక్కుడువడుచున్న యీమాతాపుత్రుల కాబొమ్మ ఏమి యపకృతి నొనర్చినది? సర్వకాలములందు మిమ్మునమ్మిధ్యానించు నాసాధ్వికించుకైనను శాంతిలేదుకదా! అమృతము ప్రాణప్రదమైనను మృతికిఁగూడ కారణభూతమన్నట్లు మీనామము భిన్నరుచులఁ బ్రసిద్ధమగుచున్నది! పాపమామెకింక నెంతకాల మీబాధ?

కృష్ణుడు—గీ. ఈజగన్నాటకరంగమరిదేను సూత్ర
ధారుఁడను భిన్నభిన్న సందర్భములను
ప్రాణికోటి కూహఁతీతమైన వేష
ముల ధరించెద నవతారములనుదాల్చి.

సతీ! మతేమనుకొంటివి? ఇది జగన్నాటకరంగము. నేను సూత్రధారుఁడను. యీవత్ప్రాణికోటియు నీరంగమున భిన్నరూపములఁ దాల్చి చిత్రవిచిత్రనటనములనొనర్చి తుదకు కాలమృత్యువను యవనికాంతరమున లీనమగుచున్నారు! నేను చిత్రపరిణామమును! నన్నారాధించువారి మనోనేత్రములకుఁ దాఁగోరిన తెఱఁగున దగ్గఁ మొసగుచు వారి యభీప్సిత బులఁ దీర్చెదను. సక్కూబాయి పరమసాధ్వి అనెను మూఁగులగు వీరెన్నిభంగుల బాధించినను, శ్రీవఁకాళి స్వరూపగ నేమి దూషించినను సీమణ్ణి త్రిముజ కుకొంకులులేక, విసుఁగులేక, భరించును. అదినాశక్తి అమె నాకుప్రియమగు భక్తురాలు! వారు చేయు చర్యలింకను చూచుచుందుము!

సక్కూ—(కొయ్యబారినట్లయి బొమ్మ పోయినవైపుచూచుచు)

శా. రమ్మో యీ! యదుభూషణా! మృదులగాత్రిముజ్వలన్నీలవ
ర్ణమ్ములో సొంపులుదేరశీర్షమున పించమ్ములల్లాడ గ వ
శమ్మో మోహనగీతికారవళివర్షస్ఫూర్తిరాలఁ బ్రభా
తమ్మున్ జేయుము నాదుకన్నులకు నిత్యజ్ఞానసంధాయకా.

పోవుచుంటివాకృష్ణా! కాదు కాదు నన్నాడించుచున్నావా! నేను నీకేమియు బాధకలిగింపను. నన్ను వీడిపోకుము. దయాసముద్రా! నీరూపమెన్నిభంగుల నుత్తమజనశ్లాఘ్యమైనను నాకెల్లప్పుడు చిన్నిగోపాలుఁడవే! బ్రహ్మాండలోకములనెల్ల కుక్షిలో నిముడ్చుకొని ఏమియు నెఱుఁగని యమాయకునివలె నటించినను నీటకుక్కలు నాయొద్దజూపకుము రమ్మో! కర్ణపేయముగ మురళిమోయించుము! రాగతాళములు రంజిలు నట్లుకొండవమాడుము! అఁ! దవుదవ్వులకు పోవుచుంటివి! నేను రాజాలననియా? నాయత్తకోపగించుననియా! అమ్మ

యుత్తమురాలు! నీయాయాప్రభావమువలన ఆమెకా దారు
ణవిపత్క్లేశప్రదమగుటకును నాకు మోదప్రదమగుటకును
హేతువేమి! శ్యామలాంగా! కృష్ణునందభూనమరందచిక్క ణా
ళి మొఱుగులీను ఆగండభాగము, కస్తూరీతిలకాంచితమైన ర
మణీయ ముఖారవిందము ఒకటనగలే! అవిశ్రాంతలావిశాల
ఫాలతలంబు, ఆవికచారవింద సేత్రద్వంద్వము ఆసుప్రాణిముత్తి
యముల కల్వకున — ఆచిర్నగ్నపృ — ఆబలిసినకంఠము—ఆదార్ఢ్య
భుజాదండము—ఆవిశాలవక్షోవీధి!—ఆహా! ఆయాజానులంబిత
బాహుద్వయము—భక్తాభయప్రదానయోగ్యంబులగు నాహా
స్తపద్మములు జగన్నాథా!.....పో—కు—ము.

(అని పడిపోవును. శ్రీకృష్ణ—రుక్మిణులు సకు—బాయిచెంతనుండి
నడచిపోవుచుండురు. ఆమెకు ప్రత్యక్ష పరమాత్మదర్శనము.)

(సకు—బాయి మేల్కొని) ఆఁ! ఆఁ! ఏమిదివ్యప్రభ! ఏమి దివ్యసుగం
ధము! పాండురంగా! మఱియొక్క— తృటికాలమాగుము! కన్దో
యి నీ నీలమేఘశ్యామలాకారమును దనివిదీఱఁజూడనిమ్ము!
ఏమిచిత్రము నామనోకాయములు గాలిబెడువలె తేలికయై
పరమాత్ముని వెన్నంటిపోవుచున్నవి! తట్టిల్ల తచాపమున—అగ్ని
విస్ఫులింగక్షణప్రభమాడిక—నాకలోక సువర్ణకుసుమ సార
భంబు తెన్నున—భూనభోంతరాళ పరివ్యాప్త బ్రహ్మాండరూపం
బువిధంబున—అగాధసూక్ష్మమై, ఒక్క క్షణములో నన్ను మో
సపుచ్చుచుంటివా? రత్నాకరంబు చెన్నున—స్థూలమై,

సీ. పారిజాతలతాంత భాసురమ్మైన యీ
కమనీయ దివ్యసుగంధమేమి?
శతసహస్ర రవిప్రకాశ కాంతిస్ఫురల్
ప్రభవితమ్మైన యీ ప్రభయిదేమి?

అతిలోక కామనీయక సుధాపరిపూరి
తంబైన యీమాటుతంబడేమి?
ఘనఘనాఘనసైల్యతరు రాగసంచలతో
కళయైన యీ దివ్యగతియిడేమి?
ఏ. ఆఖిలమునసనిండి యఖిలమునంగ వెలిగి
యఖిలమునుపొంచి యఖిలమ్మనసభవించి
యఖిలరూపాద్భుతుండైన యాది విభుడు
దేవుడాయేమి! నాపుణ్యసేవయేమి?

అనుబంధము 5

(అత్తగారు, విశ్వేశం ప్రవేశింతురు.)

అత్తగారు—ఒరే! అబ్బాయీ! ఇంకా చూస్తావేమిరా! దీనిరోగం నేను కుదురుస్తా, మందూ మాకూవల్ల దీనితెగులు చల్లారదు! తే! ఆ పాయ్యిలో ఎర్రిగా కాలేశానే ఆగరిబొ యిట్లాపట్రా! నాలుగు వాతలు పెడితే దీనిజ్వరం నిమ్మళిస్తుంది! పెంకెముండా!

విశ్వం—(తనలో) పోసే! ఏదో దేవుణ్ణో దేవతనో కొలుచుకుంటూ యింట్లోపడియుండవే నిర్భాగ్యురాలా అంటే వీధిలోబైరాగాడు కనపడ్డం భయం-హరిదాసుణ్ణి చూడ్డంభయం గబగబా పరుగెత్తివాడి కాళ్లట్టుకొని కాళ్ళమ్మనెత్తిమీద చల్లుకొంటుంది! దీనిభక్తి మండా! లోపలనాకుదీన్ని చూస్తే తగనిపేమ! ఎంచేతా అంటే అది పరిపంచస్వభావం! ఎవళ్ళ భార్యనివాడు అసహ్యహించుకొంటాడా? మా అమ్మమీదఉండే మాతృభక్తివల్ల ఏమీ అనలేకుండాఉన్నాను. ఆఖరికి గరిబొకాలేసి వాతలుపెడతానంటోంది. దీనిమాట వజ్రాయుధం! ఇఖ దాని కడ్డులేను! ఏంచెయ్యను? ఎవడేనా దేవుడుంటూంటే వాడే కాపాడతాడు,

రుక్మిణి—ప్రభూ! అదేమిటో వారు ఎర్పాటుచేయవలసిన పరికరణమేదో తెచ్చుచున్నారు. ఇంకను చూచెదరేల? పాపము సకుటుంబాయికి దానిమూలమున భరింపరాని బాధ కలిగింతురు కాబోలు! దయయుంచి మీరు త్వరపడుము!

కృష్ణుడు—

గీ. ఏభయాలీల వచియించు చేలనగుచు
నెలియురావు భక్తమహత్వ దివ్యశక్తి
బ్రహ్మాదులకోటికి అఖిలలోక
పాలనాదక్షమగు నాదు ప్రతిభగాక.

ప్రియా! నీ కాపూజ్యురాలిపైగల ప్రేమాతిశయంబున నట్లు వేగిర పడుచున్నావుకాని నేను నాప్రభావమున సర్వము గ్రహించియు నిట్లూరకొనుటకు కతమెట్లుగడ జాలకుంటివి! వారేమి చేయుదురో చూచుచు నూరకుండుము! ఏమియు సందడి చేయవలదు!

అత్త—ఓరే యిదిగో బట్టతోపట్టుకొని జాగ్రత్తగా పట్టుకురా! కదలకుండా ఆమొండిముండని తాపులో కట్టెయ్యి! ఎవ్వడూ యిల్లాంటిపని చేయకుండా యీరోజుతో దీనికి బుద్ధొస్తుంది!

విశ్వే—అమ్మా! (వణకుచు) చాలాసాహసిస్తున్నావే! ఊరికేగమ్మత్తు చేస్తున్నానుకొంటున్నావు! నిజంగా కాలుస్తావా ఏమిటి? మనం యిద్దరుమీకు తోడీన్ని యిల్లాబాధపెట్టితే దీనికి దిక్కెవ్వరే!

అత్త—అయ్యో నెర్రిపీనుగా యిల్లాగా! నాకుమాత్రంయీగుంటనిచూస్తే కోపంటా! మనం రోగంగుదిర్చలేక ఏదోవెర్రిపనియాలాలు చేస్తున్నాము! (కండ్లలో నీళ్ళుకారును) చూడు! రాత్రి నాకు కలలో మీనాయన అయ్యో! ఏనాడోపోయిన మహానుభావుడు! కనపడి నిర్భాగ్యురాలా నోడలికి ఏమీరోగంలేదు

అదంతా నాయహిము! నేను కిళ్ళనొప్పులతో బాధపడి చచ్చానుకాదూ! వాకు వాతలు పెడితే అబాధపోతుందని లోక ఉండగానే చెప్పలేక చచ్చిపోయాను. అంచేత ఆ లోక తీరడానికి మళ్ళా చొక్కా తీసిపట్టుకొని పిలిస్తున్నా కొలదీ నీకీ నాలుగు వాతలుపెట్టు! నా లోక తీరిపోతుంది! నీనిజము మీకు ఏమీ బాధ ఉండదు అని చెప్పి అంతర్ధానం అయ్యేడు! కనుకా ఆయన లోక తీరాలి! అట్లాచేయక పోతే పితృద్రోహం సీకూ భర్తృద్రోహం నాకు సంభవిస్తుంది! తెలిసిందా!

విశ్వే—అమ్మా! అదా! దీల్లో రహస్యం! అట్లా అయితే మటీరొండు వాతలుపెట్టు! నాన్నకు తృప్తి అయ్యేటట్టు! ఏమే! ముండా నీలోగం కుదురుతుంది! నీబొమ్మ బొమ్మలాట వొదుల్తుంది చెప్పినట్లు వింటావా! వినవా! ఊఁ! ఊఁ! (అని గట్టిగా గుంజుచు తాళ్ళితో కట్టును. అత్త ఎర్రని గరిటెతో శరీరము మీఁద వాతలుపెట్టును. (విశ్వేశం కంపించి భయపడి కండ్లు మూసికొనును.)

(సకుంబాయి కృష్ణా కృష్ణా అని పడిపోవును)

రుక్మిణి—అబ్బా! ఇట్టి మహాఘోరతమకృత్యము జూపించుటకా నన్ను దోడ్కొనివచ్చితిరి! అయిల్లాలు కతినాత్మురాలై మీభక్తురాలిని భరింపరాని బాధల పాలొనరించుచుండ చూచుచు నూరకుండెదరా! చాలులెండు! మీభక్తజనపరిపాలన!

కృష్ణు—ఇంకను జరుగు చిత్రములు గమనించుము. ఇది కిన్నెరనాద స్వప్నంతులఁదేలియాడుటకాదు! అమితలీయచ్ఛరాంగానాకేళీ దృశ్యముకాదు! సఖీజనార్చితకుసుమవర్షముకాదు! మద్భక్త జనహృదయపరిశోధన! కాంచనమునకు గోహమ్మిస్తిఁబడన

మట్లు నాభక్తుల కిట్లే దుస్సహదారిద్ర్యపరితాపములు సంభవితములు! తుదకు వారి మనోనైర్మల్యఫలసిద్ధికి మోక్షము సాన్నిధ్యమగును. చూతము! ఇఁకజరుగునిచిత్రముఁజూతము!

సకు.—

ఉ. ఈతపితాగ్నియోగమున నేటికి నాయుడలెల్ల చందికా
శీతలమై సుధార్ద్రికుధుశీకరసంజనితప్రసన్నసౌ
ఖ్యాతిశయోర్మి డోలికలయందు చరించెమనట్టులయ్యె పా
భాతవిశుద్ధహైమకణవర్షము నాపయిఁజల్లుచుంటిపో.

కృష్ణా! యనుకులభూషణా! అగ్నిపరితప్తయోకాష్ఠమున నాయొడలు భగ్గుభగ్గున ఘుడుటకుచూఱు నవజీవనోత్పాదకమై హిమశీతలమై—సుధామయము జేయుచున్నది. ఆహా! మందహాసముతో ననుఁ వీక్షించుచున్నావా? నాయనా! నీదయ!!

రుక్మిణి—దేవా! ఎంతటి నిష్కల్మషచిత్తచూడసలవికాని దృశ్యము. వినరాని పరిభాషలు ఒకవైపున పూలమాలలు మఱొకవైపున శరపరంపర నీపైకి రివ్వురివ్వున విసరుచున్నారు! అమహాసాధ్వి మనోవీధి నిర్మలమై—ప్రశాంతమై—అసంఖ్యాకస్తవతారకాగణపరిభాజితీయ మానసమగుచున్నది. ఆమూఢుల హృదయాకాశము మహాకిల్బిషాంబుధరావృతమై భగవత్తేజంకర్యదూషణాంధఃపరిచ్ఛదమైభిన్నపక్వతీవిలసనమునఁతాండవించుచున్నది! దీనికి నీవే మూలకారణము.

అత్త—అయ్యో! నీమొహమొడ్డ వాతలెట్టినా మళ్ళీచిలకల్లాకూర్చుని పోల్తున్నావుటే? ఈసారి నోటిమీదపెడతా! నీసంపతెగా! ఉండు! విశ్వం! ఇంకాకొంచెంరోగం శేషించిందిరా! గరిసె మళ్ళీ పటా! తొందఱగా!

విశ్వం—అల్లాగా! వస్తున్నా! బాగాకాస్సి తెస్తా (అని గరిటె తెచ్చును తనలో) ఇందాకా కాలుస్తుంటూనే నా ఒళ్ళు భగ్గు భగ్గుమంది యీసారి యీ యమయాతనచూస్తే నాఒళ్ళే కాలేటట్టుంది! రామ రామ! (ప్రకాశముగా)ఇదిగో! తెచ్చా! (అనిఅందిచ్చును)

అత్త—ఎంత తిట్లాలు పడేనాసరే నామొగుడి కోరిక తీరుస్తా. యీ పాటు ఆయనకు తృప్తిఅవుతుంది! (అని నోటిమీద కాల్చును. విశ్వేశం ప్రక్కను నిలుచుండి విచారంతో చూచుచుండును)

విశ్వే—బాబోయ్! అమ్మోయ్! చచ్చాను! నన్నుచంపేశావే! అయ్యయ్యో! దానికాల్చబోయి నన్ను కాల్చావే! అయ్యో! అయ్యో!

(అని పడిపోవును.)

అత్త—ఏమిటిరా! నాయనా! అయ్యో! కొంపకా! నిన్నేమిచేయలేదురా! యిదేమిచిత్రమురాబాబూ! అల్లానిలువునాపడియున్నావేమిరా! ఈపరిస్థితినుగచేరాక యింకా ఏంజరుగుతుందోరా దేవుడా! నేనూ యాభైఏళ్ళు కాపురంచేశాకాని యిల్లూ మొగుణ్ణి మట్టిలో కలిపే యత్నంచేయలేదేతల్లీ! ఏనాడు మాగుమ్మములో కాలెట్టావో మహామారీ ఓమాటూబుద్ధికిశాంతం లేదు. యింట్లోగోల—వీధిలోగోల—అయ్యో! అయ్యో! ఎంత మాయముండవే! నువ్వెందుకు బతికేవే!

(సకుఁ-బోయి చేచును.)

సకుఁ—అఁ! ఇదేమి! అత్తగారూ ఏల నాకాళ్ళుఁజుట్టి మీరు దుర్బిల్లుచున్నారు? (అని నమస్కరించి) నాథా ప్రభూ! నిద్రించుచున్నారా లెండ! అకాలమున నీగాఢనిద్రయేమి? చూడుడు! అత్తగారు బెగవడుచున్నారు! పాపము!

(అని పాదములంటును.)

విశ్వేశం—(లేచి) అబ్బ దీనిసిగతఁజగ! అమ్మా నిద్ర ఎంతహాయిగా ఉంయిందే? ఏమిటీ నుంచుచమట్టుగానే నిద్రొచ్చింది? కాని అమ్మా! దీన్నిను వ్వలాగ కాల్చుకూడదే!

అత్త—అయ్యో! నీవు శుద్ధపెద్దన్నువురా! అందుచేతే యీమాయ లాడి మందులు మాతాల్లులువేసి మన్ని ఆడిస్తోంది! నువ్వు కూడా నాకుమల్లె జాగర్తత్తగా ఉంటే దీనివస కనిపెడుదుము!

(శివనాధయోగి ప్రవేశించును.)

అనుబంధము 6

శ్లో. గేయంగీతా నామసహస్రం। ధ్యేయం శ్రీపతిరూపమజస్రం
సేయంనగ్నత మనిషమ్‌దేయా। దీనజనాయతు విత్తం
భజగోవిందం!

శివ—

సీ. కమలనన్నిభమైన కనులలో శ్రీరంగ
చరణాబ్జరేఖలు సిరులనీన
శ్రీకార నిభకర్ణ సీమలలో విష్ణు
సేవావిధానంబు చెన్నుమీఱ
లక్ష్మీనిధాన విలాస సంపత్తిలో
విఠలదేవప్రభ వెలుగునింప
కల్యాణిమయరూప కాంతుల పండరీ
పురనాథు పై భవస్ఫూర్తినిండ

గీ. నిఖలసౌభాగ్య సంపదంచితములైన
పలుకులన భక్తిభావంబు మొలకలెత్త
మూర్తిదాల్చిన భక్తియై పొలుపునింపు
నకుంఠదర్శనమున జన్మసఫలమయ్యె.

అతల్లిదగ్గనము తిరిగి నేఁడులభించును! ఒక్కొక్కతరుణమందు పాండు రంగఁడైన మఱపువచ్చునుగాని మహాసాధ్వి సక్కుబాయి నిద్రయందైనను మఱపురాదు! ఆమెయె సాక్షాద్విఠ్ఠలప్రభువు! ఆహా జగన్నాథుని లీలాప్రభావమున పాండురంగద్వేషులైన తల్లికొమరులొనరించు యమానుష శిక్షాకరంపరయందా యుత్తమరాలి యుత్తమాంగము కమిలిపోవుచున్నది! కాని యిందుకైన కలఁగని తల్లి—భక్తశిఖామణి—సద్గుణఖని అత్త కోపించునపుడాతల్లి చల్లనిచూపులందు— బాధించునపుడాయమ్మ పలుకు— భాషణములఁదు బోరా! వచించుట కలవికాని మధురతమమగు భావములు వెల్లివిటీయుచుండును. పండరికిఁ బోయి రంగని సేవించుటకంటె నీపరమపావని సాన్నిధ్యమున లభించు మోక్షమార్గోపకరణము లద్వితీయములు. కావున నిట్టి పవిత్రుల హృద్యోపీఠిని వెలుంగు దివ్యజ్ఞానేందుమూర్తి మహత్కల్యాణగుణ సాగరఘూర్ణితోద్భూత సంరంభమున కాధారభూతమై నావంటి పాంథులకమితాహ్లాదకరుండై సద్యో ముక్తిమార్గప్రదానంబగునని పూర్ణముగ విశ్వసించియే నేనీ తల్లిని దర్శింపఁ గుతూహల పడుచుంటిని. అదిగో! కంటక భూయిష్ట లతాంత నవవికసిత సురభి ప్రసూనమట్లు-దున్మహా దుర్భాషాకంటక సమాసాదిత శాంతమూర్తియై యామంగళ స్వరూపిణి పతిసేవ నొనర్చుచున్నది. (అని పాడుకొనుచు వారిని సమీపించును)

అనుబంధము 7

అత్త—అమ్మగాడిదకొడకా! ఎంతపని చేశావురా! నాకొడుకుని చచ్చేటట్లుచేసి యీ మొండిపీనుగని కాల్చినా కాలకుండా చేసి సిగ్గులేకుండా మళ్ళీ యీవాడకెల్లావచ్చావు! నీ దుంప తెగ!

శివ—అమ్మా! అది అతయు మాయ ఒకరి యాయుష్కాలాపహరణపరిరక్షణము లొండొకరిచేత నున్నవనుకొనుట భ్రమ. మీరుచేయునదియు, నేను చేయునదియు ఒకటనలేల పిపీలికా బ్రహ్మపర్యంతము సర్వప్రాణులు ఆరంగని యవాఙ్మానసగోచరంబగు శక్తివిభావంబున సంచరించుచున్నవి! అహంభావమదోన్మత్తతచే మనమనగా దివ్యశ్రేష్ఠులుఁ జేరఁజాలకుంటిమి, నేనజ్ఞానుఁడను. మీరొనరించు నిందకు నేనుపాత్రుఁడనుగాను.

విశ్వే—అమ్మా! వీడిని మాట్లాడిస్తే ఒకిలిపెట్టడే! కండకీగలతుట్టబలుసుడొంక—దురదగొండి చెట్టున్న వీడితల్లికడుపుకాల! ఎందుకు మళ్ళీ యిల్లాదయచేశావు నాయనా! నువ్వుపాతిన బీజము బాగానాటింది నీధర్మమా అంటూ ఎడతెగని ఏడుపుతో యిల్లాడున్నాము! అదీయిష్టములేకపోతే యింకాచేస్తావో చెయ్యి! యీ వీధికి రావొద్దురా బాబూ అంటే మానవుగా! అమ్మా నువ్వంటే యీ ప్రాణాల్లో దోమలు చీమలు కూడా హడలిపోతాయిగదా వీడికి ఎంతమాత్రము భయంలేదే!

అత్త—నిజంచెప్పావురానాయనా! వెయ్యేళ్లబ్రతుకు! వీడికెంతమాత్రము భయంలేదు. వీణ్ణిమళ్ళీ యీపాంతానికి రాకుండా చేస్తాను. నూను నామజాకా! (శివనాథయోగివైపుతిరిగి) అస్తమాను అల్లాదేముడో దెయ్యమో అని ఏడవకపోతే ఏదో కుర్రిగుంటని చూచుకొని ముడేసుకొని పిల్లామేకకలిగి బతక్కూడదూ! రాయిలాఉన్నావు యిదేం పోయెకాలం? ముసలాడవా ముక్కాడవా! ఇదంతా చూస్తే దొంగవేషంకాని నిజంగా నీకేమిభక్తి? ఇల్లాంటి వాళ్ళంతా భక్తులైతే దేవాలయమంతా సారా దుకాణం అయిపోదూ? పగలు ముష్టి, సాయంత్రం

సుందకవళం రాతి బొక్కతవ్వడం నీవేషంలోఉండే రహస్యం, యీసారి యిల్లాపోస్తే నిన్ను పోలీసువాళ్ళకి అప్పగించి చొక్కలు విరగ్గొట్టిస్తానుడు. ఓరే విశ్వ ! ఇందాకామసం సక్కుబాయికి బహుమతియిచ్చేమే పొయ్యిలోఉందిఎర్రటిది. యిల్లాపటా, వీడికూడా కొంచెం రుచిచూపిస్తా!

విశ్వ—(ఎర్రనిగరిటెతో ప్రవేశము.)

శివనా—తల్లీ ! నీసంభావన మొత్తము శ్లాఘ్యమైనది! మహాత్తరశీలమున్న వైభవోపేతయగు నా సక్కుబాయికిని నాకును సమమగు బహుకృతినొనర్చి ధన్యురాలవు కమ్ము నీవు నిష్కపటురాలవు !

అత్త—(కొడుకువద్దనుండి గరిటె తీసుకొని) ఓరివెర్రిబైరాగీ ! పండో ఫలమో అని చంకలు ఎగరేస్తున్నావు కాబోలు యిదేమిటో చూశావా! కణకణలాడే నిప్పులో ఎర్రగాకాలిన గరిటె! రెండు దెబ్బలు దీనితో తీసేసరికి ఆడిప్పకాయకు రోగం కుదిరినట్లుంది! నీకు అంతేగతి పట్టింది ! ఇప్పుడైనా యింక ఎప్పుడూ రానని కాళ్ళట్టుగుంటే నోదిలేస్తా! ఏమంటావ్?

శివనా—

గీ. భక్తిమతియైన యీ సక్కుబాయి పూత
కాయమున్ స్పృశించిన యయాంకాష్టమునను
నాయఘశరీరమున్ దహనంబొనర్చి
పావనీ ! పవిత్రము చేయవలయు నీవె.

అహా ! నవశిరీషకుసుమ కోమలమగు సక్కుబాయి పూతతనువల్లిని స్పృశించిన యీ అగ్నిపరీత ప్తపవిత్రపరికరణంబు నాపాపశరీరమును కాకినచో శీతలమగునేమోయని శంకించుచున్నాను మాహృదయస్థిత యథార్థభక్తిభావములను పరిశీలించుట కవ

తరించిన భీభుమూర్తివి! రమ్ము పావని! నీవే నాశరీరమం
తయు రక్తధారలుఁ జిమ్మునట్లు గావ్చుము! నాకలుషరాసిని
దహన మొనర్చుము — ఆలసింపకుమూర్మా అభద్రికరణము
చల్లారును!

అత్త—వాళు నీమాటలు విన్నిగొద్దీ ఒళ్ళుమండుకొస్తోంది. (గరిటెపు
చ్చుకొని వాలలుఁ బెట్టును.)

భక్కు—అత్త గారూ! ఎంతటి యుకార్యమూచరించుచున్నారు! దయా
మయుఁడగు పరమాత్ముఁడు సృష్టించిన జీవకోటిలో నుత్తమో
త్తమమగు మానవజన్మమందలి సత్యమును గుర్తింపజాలక
పూజ్యుఁడగు శివనాథయోగిపుంగవునట్లు బాధించుటపాడియా!
మీరు భ్రమచే నట్లు కాల్చుచున్నామని యనుకొని వాతఁ
బెట్టినను శ్రీమన్నారాయణచరణారవింద ధ్యానాసక్తులగు
యోగిపుంగవుల నాదేవదేవుఁడు సుధారుధులముంచి వారికి
సంపూర్ణాయువు నొసంగి రక్షించును! మూఢుడు! మీరు అగ్ని
చే నాతని కాయమున కపకృతినొనర్చినను అంతరంగమున
వసించు పరమాత్మకు కించిత్తైయిన హానిఁ జేయఁజాలరు! ఏల
మీరింకను వృథాడంబరజీవితైశ్వర్యముల నాసించి శాశ్వత
సౌఖ్యపరమావధిగాలఁదన్నుదురు! అతని పరమోపదేశమును
లక్ష్మించుఁ! గానముచేయు గేయరాజముల శ్రవణపీయముగ
దనివితీఱఁగోలుఁడు!

గీ. భ్రమకులోనయి యీభక్తి భావమార్తి
నేలహింసింతు రూరకుద్వేలసూర్య
కాంతిదహియింపనేర్చునే కాష్టజనిత
కించిదగ్నినంజనితోష్ణసంచయమ్ము.

శివ—శభాస్ పూజ్యులారా! నీవవరభారతివి! సాక్షాద్భక్తజన
మందారంబవు. నీయత్త యపతగించిన పరమాత్మ! తల్లీ!

కోపాటోపంబున నీవు నాయొడలిపైనుంచిన యీ యినుప కమ్ము గాఢతరతీవ్రవేదనాపాదకంబయ్యు యేకతంబుననా నాకెఱయు బాధతోఁగలేదు. నాయొద్ద నైంద్రీజాలికము— శాస్త్రేయప్రతిభలు లేవు.

శివనా—డు. కేవలపాండురంగ పదపద్మస్మరణమే పరలోకసౌఖ్యసం జీవనిగా నిరంతరము జీవముగాఁ గొనిసంచరించు నీ పావనమూర్తికిష్ట బహుమానము నాకుగ్రహించినాడునా జీవితమెల్ల పుణ్యవికసీకృతమయ్యె కవిత్వసంపదన్.

కేవలము పాండురంగ పదపద్మమరందపానాయత్తచిత్తుఁడనగు నాకెట్టి పాంచభౌతికయవాంతరములు క్లేశమావేశింపవు. నీవొసంగిన బహూకృతి నాకంకాళము స్పర్శన దర్శనాదులచే సంపాదించిన యఘరాసిని ధగ్ధమొనర్చినది! మానసికముగ నేనెల్లప్పుడు నాదేవునిఁదక్క నన్యముఁ దలఁచి యెఱుఁగ ! నీయాశీప్రభావమున మున్ముందుకూడ నాకోరికె రిత్తపోకుండునుగాక. నాశరీరము సుధాప్రసారమునఁబలె—నాజిహ్వామధుర ఫలరసాస్వాదనమునఁబలె—నా మనస్సకలంకమిత్రసంయోగమునఁబలె దూయెల లూఁగించితివి! కృతజ్ఞుఁడను! ధన్యుఁడను! ఈవిషయనిర్ధారణకై పరమేష్ఠి సన్నిచటికీతఁడప్పుడఁ గొనివచ్చి యుండనోపు! కాదేని మాతల్లి చవిఁగొన్న శిక్షామృతము నాకు లభింపకపోయెడిదియే ! నాచునం దగులుకొనియున్నను విరిలమ్మి వికసించునట్లును, తారాపతిమృగాంకమున నీపత్క—ళంకితుఁడయ్యు మెఱుఁగువడయు చందంబున నీసాధ్వి మీ మధ్యఁ బొలుపారుచున్నది. పాండురుచిమండల కీర్తికలాపముచే నీసాధ్వి జగద్వలయంబున శాశ్వతజోత్స్నాలహరిఁ బాడించుఁగాక ! ఈయమ సాంగత్యమున మీయిరువురి జన్మంబులు

ధన్యంబులైనవి ! మించినదిలేదు. పాండురంగ ప్రభుని దర్శించి మీరొకసారి మీమనస్సు శుద్ధిపఱచుకొనుడు రండు! నేను పండరికిఁ బోవుచున్నాను. మీరందఱు బయలు దేరుఁడు. అశాశ్వతంబగు నీయర్థైశ్వర్యంబుల కాసపడి తుల్యుళ్ళకుడు !

అమ్మా ! సక్కుబాయీ! సెలవు! నీవునోతపఃప్రభావంబున నీనిలచిన పతిచోటు పవిత్రమై పూజ్యమై వెలుఁగుగాక!

గీ. ధన్యనుయ్యెనుసుమ్మి నీదర్శనమున
నాదు జన్మమ్ము పోవుచున్నాఁడ నింక
పండరికి ముక్తిలోకైక పథమునంటి
సెలవు నీభక్తి నిర్మలాశీస్సునిడుము.

అత్త—నీగొడవమాడిపోన! తక్షణం నాదృష్టిలోఉండకు! దరిదప్పి నుగా! యిల్లంటి మెట్టవేదాంతము ఎంతేనా చెప్పొచ్చు! విశ్వం వీణ్ణిదూరంగా తఱిమెయ్యి!

విశ్వం—ఒరే! నీదేంబళ్ళా—రాయా! కాల్చినా కాలలేదేమిరా? నీవు మళ్ళి యిఁక ఎప్పుడు యీవీధికిరాకు! వస్తే కూనిచేశేస్తాను జాగ్రత! (అని పొంటును.)

(తెఱపడును.)

ద్వితీయరంగము.

అత్తగారు ప్రవేశించును.

అత్త—పోనీ! కొన్నాళ్ళకుకాకపోతే కొన్నాళ్ళకేనా బుద్ధిమళ్ళి మనలో పడుతుండేమో అని ఆలోచిస్తే ఏమిలాభం కనపడ్డం లేదు. పైగా దీని పుట్టింటివాళ్ళు నన్ను ఎన్నిమాట్లువెళ్ళినా పట్టుమని ఒహ్నాళ్ళైనుగుడ్డ నామొహాన్నిపడేశారా? వాళ్ళు మీ

దుండే కోపం దీనిమీద తీర్చుకొంటా! నేనెన్నిమాట్లో ముచ్చటపడి ఏదైనా తగువు తంటా తెస్తారా అని చూస్తే యీతం టా వాత్సం యీబొమ్మలాటి తగిలించింది! నేను దీన్ని కొట్ట డం తిట్టడంచూచి చాలమంది వీధిలో వెడుతూంటే పిచ్చిము డనిచూచి హేళనచేసినట్లు నవ్వడం చప్పట్లుకొట్టడం యీల వెయ్యడం యిల్లా జరుగుతోంది! వీళ్లితల్లికడుపుకాల వాళ్ళి ట్లా మాత్రిం యిల్లాంటి గుంజుకోడాలుపుడవుగా! ఏమైనా సరే నాహజ్జచూపిస్తా! దీన్ని ఆబొమ్మతో మాట్లాడకుండా చేసితీరతా! చచ్చినా కినకడకుండా ఉండేటట్లు యినప్పెట్టె లోపెట్టి రెండుతాళాలు బిగించా! బొమ్మకేనా రాదు! ఎల్లా తెస్తుందిచూస్తా! (అనిపోవును.)

[సక్కుబాయి ప్రవేశించును.]

సక్కు—ఓహహో! పరమాత్మా! నిన్ను యినుపమందసములో బంధం చుటకు నాయత్తగారు యత్నించినను గారడియొనర్చినమా డ్కి నాతలఁపు నెఱిగి చిన్నిగజ్జెలు మోయఁ జిందులాడుచు వచ్చితివా! రమ్ము! జగన్మంగళాకారా! కాళీయఫణిపణాగ్ర మున నొనర్చిన చిత్రవిచిత్ర నృత్యవైఖరుల నొక్కపరి జూప వా! భావనా ప్రపంచసాగరమున నీదివ్యమంగళరూపమ్మును నాకనుపలక్షించియాదుకొనివచ్చుచున్నాను—దయయుంచి నా దరికి రమ్ము! చందికాపసారమున జీవనోపాధి ననుభవించు చక్రవాకమట్లు—దినమణి నందర్శనోత్సుక పద్మరాజబట్లు—హిమకరోదయ సమయరత్నాకరంబట్లు—అత్మీయసంగాన మం జులకేళీవినోదదివ్యానందాయత్త చిత్తయగు మాతయట్లు—నవవ యోసంపద్వైభవ విరాజిత భర్తృసందర్శనాపేక్షిత యగు నుత్తమకాంతమాకు—ఒక్కటనేల సహస్రోపమేయు

సుగుణ లక్షణమూర్తీ! నాహృదయ మానందడోలికా లోల మగుచున్నది! నీలీలలు వర్ణించుటకు నలువకైనఁ దఱమా! ఆహా! ఈదివ్యక్షేత్రమేనా (కృష్ణ విగ్రహము కాయము దడ వుచు) శ్రీదేవీ కేళికామందిరంబు! ఓహో యీచిన్నారి హస్తములేనా ఋజుమార్గసంచార సంరక్షణాసక్త సాధనములు! అవస్థాభేదములందును నీవు కండ్ల యెమటనే యుంచువు భళి భళీ! నాయదృష్ట మేమనుకొందునఁ?

ఉ. కాళియ శీర్ష భాగమున నింతుఁ నైచిన నీపవిత్రపా
దాలు మదీయ హస్తముల తాఁకగనిమ్ము పరిసన్నమూర్తి కే
ళీలలితమ్ము నీ మురళిలీలల వీనులఁ గ్రోలనిమ్ము నీ
నీలశరీర కాంతులను నిండగఁ జేయుము నాదు కన్నులన్.

అనుబంధము.

(అత్తగారు ప్రవేశించును.)

అత్త—అయ్యో! అదేమిటే! మళ్ళీ ఆబొమ్మ ఎక్కడిది? ఏదీ! (పుచ్చుకొని) ఇదే! దీనిదుంపతెగ ఎన్నిమాట్లు మాయంచేసినా యిట్టే వస్తోంది దీనిదగ్గఱకి! ఇదేంమాయొకాని! ఏమే నీ అబ్బసొమ్మనుకున్నావా మందసంలోనుంచి దీన్ని ఎట్లా తెచ్చావ్!

సక్కు—నేను యినుపమందసములోనుంచి నాకృష్ణు నపహరించలేదు. నాహృదయపేటికాంతర్భదితంబగు నీప్రతిమ మీకన్నుల భంగుల గుప్తమొనర్చినను నిష్ఫలము! నిష్ఫలము!! కృష్ణసర్పభ్రాంతిని మీరా బొమ్మనుగాంచి భీతిల్లుచున్నారు! అబొమ్మయుండే మియు మహత్తులేదు! ఆప్రతిమ నారాధించు మనస్సునందా మహత్తుకొండమించుచున్నది! ఒకపరిమీరుగూడ న్యాయదృష్టిచే నీప్రతిమ నుపలక్షించిన మీరు తలఁచిన రూపముఁ బూడఁగాంతురు! ఈబొమ్మయందలిమూర్తినే హనుమఁ డనఁ

రత రామనామసంకీర్తనమున వశమొనర్చుకొనెను. ఈబొమ్మ యందలి మూర్తినే దలఁచి తలఁచి గుహుఁడజేయ మోక్ష సామ్రాజ్యముఁ జూరగొనెను. ఈమూర్తిని నతులుబఱించి వసిష్ఠాగస్త్య నారదాదిమునిబృంద మఖండముగు దేవపదముఁ జేరిరి! గాన కనులుఁదెఱచి ప్రభుని ధ్యానించుడు! నేను చిన్నదానను. మీకిఁకేమియుఁ జెప్పఁజాలను.

సీ. ఈహాపమేసుఁడీ ఇనకులతిలకమై
శబరికి ముక్తివశమ్ముచేసె
ఈమూర్తియేసుఁడీ యిచ్చెనల్లయహల్య
కనుపమమోపభాగ్యములనెల్ల
ఈచిన్నవాఁడెసుఁడీ వ్రజభామినీ
మణులకు సౌఖ్యసంపదలొసంగె
ఈప్రతిమమ్మెసుఁడీ రాధికావీక్ష
ణములలోనిత్యమ్ము నాట్యమూడె

గీ. ఇదియె ఈశిలాప్రతిమమ్మె ఎవరికెఱుఁగ
రాని మానవులకు నందరాని గతుల
లీల చరియించి దైవీయలీలనించి
వెలుఁగు పండరీ శ్రీరంగ విఠలమూర్తి.

అత్త—నిన్ను నేను భరింపలేను నీకేదో పోయెకాలం సమీపించింది లేకపోతే ఒద్దన్నపనిమానకపోవడం రోగంకాదూ! నీకు ఒక టేశిక్ష నాయిట్లోంది లేఁపో! దరిద్రంమొఖం చూస్తే నరకంకూడాను! ఎన్నోజన్మాలనుంచి తగనిపాపం చేశాము గనుకనే మాకొంపకి కొఅకంచులాగ దొరికావు! నీకో సమస్కారము. లేచిపో! పో! (అని బాదుచు గెంటిపైచును.)

శుభమస్తు.

సతీసక్కుబాయి

చతుర్థాంకము.

ప్రథమరంగము.

(పండరికీఁబోవు భక్తులు—శివనాథయోగి భజనఁజేయుచు బ్రవేశింతురు.)

అనుబంధము 7.

శివనాథ—భక్తులారా! పండరిపురముఁ సమీపించుచున్నాము. గమనించితిరా జగన్నాథదర్శనకౌతూహలంబున గమనశ్రమం బెంతయుఁ దోపకున్నది! ఆకలిదప్పులు దప్పదవ్వులకుఁ దొలఁగి బిత్తఱిమాపుల బెదరుచున్నవి! ఐహికానందవాంఛానైస్వ్యమ్మున నేకైకవస్త్రధారులనైనిసోప మనకెట్టి బ్రాంతియుఁ గలుగుటలేదు! శతవాతాతపానుభవభేదము మనకు మృగ్యము అహా! ఆదివ్యనామస్మరణామృతమొంత మధురమైనది! ఆ మంగళాకారుని స్మరించి, దర్శించినంతమాత్రమున మీపాపాంధకారము పటాపంచలగును. మీహృదయ మాలిన్యము పరిష్కృతమగును. మీకు ప్రాణభీతియుండదు. మనోదార్ఢ్యము—ధీరతయుఁజేకూరును! ఏదీ ఆమంగళకర తేజోనిధిని కీర్తింపుము!!!

గీ. అగ్నిలేశకణమైన యంటినంత
యెండుటాకులం భగభగ మండునట్లు
పాండుగంగ నీరజపద స్మరణబలన
పాపరాసులెన్నేనియు బాసిపోవు.

మనకు అవస్థాపరిపాకంబున భగవద్ధ్యాన మలవడునని కొందఱు వచి
తురు. అది యపోహ. సంసారఒనితాపతోగ సహితంబును, నిత్యతాపత్రి యూకర్తిదితంబును, దృశ్యతర భుక్తికళత్రి విత్త
నిలసత్పాశనిబద్ధంబును, గర్వాంధంబు, బహుపాపవర్గ సహి
తంబును నగు మన యీ యుపాఖ్యానమున పరమేశ్వరధ్యాన
మున కొక యవస్థనేల నిరీక్షింపవలయునుగ? వలదు వలదు!
దయానముద్యోడగు రామభద్రుని భజించి త్రికాలములందు
నా మంగళాలయు శుభకరతసీమ నమ్లాన స్వచ్ఛగేయసరోజ
మాలికా సహస్రంబున నలంకరించుడు! శ్రీహరి కరుణా
కటాక్షమహిమాగత దివ్యజ్ఞాన ప్రభాతంబున పుణ్యలోకముల
నాలోకించుడు! ఆహా! ఇంతింతనరానిదై—మేరుపర్వత సంకా
శమై వెలయు నాపురాణ పురుషుని శుభాకారము మన
హృందంతరాళమున సూక్ష్మతర సూక్ష్మమై మనోమోహనమై
వర్తించి, సకల ఫలచంచకీ సుమసురభిళమై—మధురతర పద్మ
మకరందమై మనోహర దివ్యనాదప్రబంధై ఏరెట్లు తలంచిన
నాభంగి ఫలితంబొసంగు నెవ్వాడా దేవదేవునికంటె మనమేరిని
స్మరింతుము? వెన్న మెక్కిన యా వెన్ననికన్న నవనీతహృద
యుడెవడు? గజరాజు 'కృష్ణా! యదునందనా! కావవే! నీవే
దిక్కు" అని తిరమగుభక్తిచే బార్థింప సతీసరససల్లాప
సుఖావసరంబున నుండియు నేపరివారముంగొనక యొక్క యా
దటున నమోఘశక్తి సంభారంబగు చక్రంబు బ్రయోగించి

మకరిని సంహరించి కాపాడుట మనకు దృష్టాంతరముకాదా? నిఖిలాధినాథ సహోదరుండవు భీషణుండవు శరణుఁగోర శర
ణాగతార్తత్రాణపటిమ బుధిరంబొనర్చుకొన్న దేవుఁడెవరు? అవతారదశకంబుగా మన్ను మన్ని గొల్చెఁ భక్తులెల్లరకథ
యాసంగ్రహంబు రక్షించిన మల్లోకజనకుండగు రంగనికంటె మనము చూడఁదలసినదెవరిని? పాపుత మకల ఆరంగనిఁ
గూర్చి జిహ్వాగ్రనాట్యమున వానిపాదారవిందంబుల నృత్యముఁ జేయ నిండు!

ఉ. ఈయవనీశలమ్ములయి నెండఁబుట్టుమఁ గిట్టలేమ, నీ
మాయ నెఱుంగఁజాలరసుమా యెవరైనను, భక్తలోకర
క్షాయతనమ్ము నీతిదివకల్పిత నిర్మలవీక్షణమ్ము, రం
గా! యెటులన్ మముం బ్రణవమందు జగీషులచేయఁజాలెదో.

ఉ. పండరినాథ! భక్తపరిపాలక! తావకనామకీర్తనా
ఖండరుచుల్ మదీయమగు కల్మషమంతయుఁ దీసివేయ శీ
మండితమైన నీకరుణ మామకకిల్బిష మెల్లఁబాప బ్ర
హ్మాండము నిండు నీస్మరణమాత్రమ సర్వగ్రహంబరాగదే.

అనుబంధము 8.

సక్కు—దేవా! కాలమెన్నిభంగుల నీసుహృదయం బాటుచున్నను శున
కపుచ్ఛంబుగతిఁ జెన్నారు నాబుద్ధి వడిశీతిఁ బొందకున్నది!
అత్తకోపించి యిలువెడలఁగొట్టినను—భర్తయందలి యనురా
గము—భక్తి నన్ను పీఱుంద కీడ్చుచున్నవి! అయిననుఁ రంగధ్యా
నపదారవింద ధ్యానంబున పునఃపునఃయత్నించి నేనట్టి
యబ్బురముఁ బోఁగొట్టుచుంటిని! త్వదస్థిమాంసపేశలంబగు
నీశరీరముపైఁ గాంక్షవీడినను సంపూర్ణముగ నాపరుధామ
శ్యామలాంగముపై నాచిత్తము నిలువకున్నది! నాయిత్త నా

కొనసాగిన మిక్కిలి యుపకృతి ! ఏమున గృహాంతరమున విష
యులంపటమునఁ జిక్కువడి పెక్కు రీతులఁ గలుష గుహాయిష్టులై
జీవించుటకంటె పరిపురమున సతతము, భేరీ కాహళ
మృంగధ్వనుల మధ్య—హరిణవధ్వన్యను కర్ణికా సామగాన
రవంబులమధ్య—సుగంధపుష్పసౌరభ్యంబులమధ్య—కస్తూరాగరు
సుగంధారతులమధ్య నిర్విధ ఫలభక్ష్యాన్నవినోదములమధ్య.
భగవత్శాస్త్రపారంగతాగ్రేసరులు నాప్తులు మిత్రులు సబాంధవుల
మధ్య—భర్మమోలికా హేలావిలాసములమధ్య—దక్షిణీయమార్గ,
నిరుపమానశాంతమూర్తియగు పాండురగదేవుని దర్శించుచు
పాణిధారణకొఱకు నర్థాన్నము మాత్రి మారగించుచు జీవిత
శేషము బుచ్చుట ధన్యతమమార్గము. అదృష్టఫలము హరిహితి
నందెనేని శివనాథయోగికూఁ నాకు దర్శన మిచ్చుగాక !
భక్తుఁడనిన శివనాథయోగియే నిక్కువపు భక్తుఁడు. అహా !
ఏమిశాంతస్వభావము ! ఏమి మధురగానము ! ఎంత నిర్మల!
ధ్యానాసక్తి ఎంతయైహికవాంఛానైగుణ్యము ! ఒకటననేల దీ
లోకమునవసించు దేవమునిబ్రహ్మణులున్నియు నీయుదాహర
ణమ్ము మూర్తీభవించినవి. నేనసిన నెంతగొఱదయ ! నాయీ
యల్పభక్తికాతఁ డెక్కుడు సంతసిల్లఁ జాలును. భగవంతుఁడను
గ్రహించిన నాతఁడు తెప్పకి యీ కాలమున పూర్వదినములఁ
లభించును.

(పాఠము బ్రహ్మవేశించును)

అనుబంధము 9.

సీ. అప్పరోగీతికా యత్నమా నీచెవుల్
నాచిన్నపాట వినంగలేవా

శ్రీపంకజాస్య లక్ష్మీతమ లేల నీకనల్
నాపాపమూర్తి కాంచంగ లేవా
పారిజాతసుమాలంబట్టు నీకరములు
నాకిబ్బిషము సంటంగ లేవా
మునినాథసేవిత పాదములు నీదుచరణముల్
నాయుత్తమాంగంబు తోయ లేవా

గీ. స్వర్గలోకైక నాసనాథస్వరూపిని
నీతనువు నా యెడందలో నిలుపలేదు
పరమపావనుండవు నీవు పాపినేను
ఎటుల రక్షింతువోనన్ను నింకరంగ.

శివ—

చ. ఎవరసి—యుమాహృదయాంబుజాతకోశ నివాస మోహనకిన్నరీ నినా
ద విమల గీతికాపటులె, ధ్యానమయ మ్ములు, భక్తిపూరితా
రవములె, కేవలప్రణవరంజిత భావములే ప్రశాంత భ
క్తివశ వాక్యపూర్ణ మృదు మంజుములే వినవచ్చె హోయిగా.

ఆఁ! ఆఁ! వినుఁడు వినుఁడేగో కిన్నరినాదము వినవచ్చుచున్నది! ఆల కించు డది నాకీయఁబడిన కంఠరవంబుగాని యొడుగాదు. అది యుఁ బరమావావన భక్త్యర్థయము! అహా! ఆగానము వినిన కొలఁది శీతలనటవృక్షచ్ఛాయ—పూర్ణిమ సుధాపర్షిము—మల యమారుతము — నవవసంతాగమసమయ పుష్పమరందము నిందునఁ బనికిరావని నిశ్చయముగఁ జెప్పనచ్చును. ఉండు డుండుడు! అదిగో సాక్షాత్కారాభిస్వరూపిణి—భక్తజనకల్ప భూరుహము—భారతమాత సక్కఁ బాయి!—సక్కఁ బాయి! నిక్కము నిక్కము అనెయేమి. భక్తులారా! నేటికి మనము ధన్యులమై

తిమి. వెదుకఁబోయిన వెన్నిధి పాదములఁ దగిలినట్లు మనతల్లి సక్కుబాయి అదిగో! (అందరు నమస్కరింతురు)

సక్కు—మహాత్మా! నాయుదృష్టమున కెంతయు మేరలేదు. మీదర్శనమెట్లు లభించునాయని తల్లడిల్లితినిగాని యీకను కొంత దవ్వుపోకుండగనే మీరు—భక్తశిఖామణులు దర్శనమిచ్చితిరి! ఒక కోరిక సఫలమైనది! రెండవది రంగని నిర్మలము అదికూడ మీయాశీఃప్రభావంబున నీహర్యాణమునే పండరిని లభించును. ఆర్యా! మీరందఱు నెవటికిఁ జనుచున్నారు?

శివ—తల్లీ! మేము పుండరీపురమునకు యాత్రోద్యుక్తులమైన్నాము. వైకుంఠపతికాదశీ పర్వదినంబున పాండురంగని కళ్ళుండ్రైంకర్యము సలుపఁబడును. ఆయుత్సవ మమితజనసంకులంబై వివిధ వస్తువిక్రయశాలా నిర్మాణితమై దూరదేశాగతభక్తజన కోలాహలంబై అంతర్బహిర్వృత్తుల కానందదాయకమై శోభావహమై యుండును. గావున సక్కుబాయీ! ఈపాపరాసుల నిచ్చటకు గొంపోయి యాదేవ్ర నిమటనుంచి హృదయపూర్వకముగ నమస్కరించి పాప నిష్కృతిం గాంచుకొందుము.

సక్కు—(తనలో) ఇదియు దైవసంకల్పమే—కాదేని ఏమహానీయుని దర్శనలాభశంకా విహ్వలనై యుంటికి ఆపూజ్యుడిచ్చటనే నిలుపఁడును. (ప్రకాశముగా) నేను నాయత్తచే నిలుపెడలఁ గొట్టఁబడి పండరికి బోవ్రచున్నాను. మీయండఁజేరి నేనుగూడ నిర్భయముగ గమ్యస్థానముఁజేరవచ్చు!

శివ—అంతకంటెనేమికాదలయుదల్లీ! మంగళస్వరూపుఁడు శ్రీకృష్ణుఁడు మెల్లగ పోదమురండు!!

గీ. రండు రండు పాండురంగని భజనకు
రండు రండు! పాండురంగపురికి

రండు రండు ! రంగరంగాయటంచును
ముక్తిలోకమార్గమునకొండు.

అనుబంధము 10.

(అనిపాడుచు బయలుదేరుదురు)

విశ్వే—అమ్మా! అమ్మా! ఏదే? నీకోడలు ఏమూలజూ ఎనా కనపడ్డం లేదు? ఏమయిపోయిందే? అఁ! అఁ! చూశు అయింట్లోనూ యీయింట్లోనూ-

అత్త—ఏమిటీ! ఎక్కడకు పోతుందిరా! మనన్నిసొదిలెగ్గహంకాదు! ఇంతట్లోకిపోదు. మరేంభయంలేదు! ఏమూలో ఆబొమ్మతో ఉంటుందిచూశు లేకపోతే వీధిలో ఏబెరాగాడేనా వచ్చేడో మోచూడు! వాడితో పోతుంది! దానికేం భయమూ! భక్తా?

విశ్వం—(ఆతురతతో వీధిలోనికిఁబోవును.) అబ్బో చాలాదూరాన్ని జనం పాటలు వినబడుతున్నాయి అక్కడుందేమో చూస్తాను.

(పరుగెత్తును.)

(జనంలోనుంచి భార్యనుజూచి)

ఏమే! నీకు మొగుడూ మొస్దులూ అత్తా అదుపూ ఏమీ లేదా ఏమిటి?

అత్త—ఓసి నీమొహంతగలెయ్యా పాడురంగడు, పాడురంగడని యేడుస్తూ ఆఖరికి సన్యాసుల్లోకలిసిపోతావకే. దరిద్రాన్కొట్టు రాక్షసీ. అయ్యయ్యో, ఎంతతెగించిపోయావే నకుశ్శాయమ్మతల్లీ,

నకుశ్శా—అత్తగారూ—

అత్త—ఏమిటిలత్తగారూ అని సాగదీసుకుంటూన్నావు. ఎల్లా తగులడ్డావేయిక్కడికి? (పక్కకుచూచి) హారిపీడిమొహంమీద కాలీకాలీ కొరకంచులుపెట్టా? వీడిక్కడేచస్తున్నాడూ? ఓరి సన్యాసిముండాకొడకా! నీకేంపాయ్యేకాలంవచ్చిందిరా నాకో

డల్ని వెంటపెట్టుకొని తగ్గులజ్ఞానికి నీకేం పెద్దయోగం వచ్చిందిరా?

భక్తుడు—ఏమమ్మోయి! ఏమిటి అతిట్లు?

అత్త—ఏంనాయనా? తిట్లుతిట్టుని మహావెనకేసుకువస్తున్నా వాబైరాగాడిని. వాణ్ణి నేనుబాగా ఎరుగుదును వాడికి నేను యిడివరలో వాతలు పెట్టానుకూడాను.

భక్తుడు—అయోగిసంగతి సుదర్భకులు చెలియకుండా ఏమి అనకమ్మా! అయన మహాభక్తుడు జనులని తమ పాపరాశుల నించి విముక్తులని చేయడానికి బయలుదేరిన అయన్ని కట్టుకు తిడుతున్నావు. నీకు నక్షత్రములుంటవాటల్లో ఇంకనైనా ఊరుకోవమ్మా!

అత్త—అయునెవడికికావాలి? నీవెవడికికావాలి? ఇద్దరూ కట్టుకట్టుమని గంగలోదిగండి. (సక్కు-బాయిని ఉద్దేశించి) ఏమేమొండిపీనుగా ఇంకనైనా యింటికి నడవ్వే?

విశ్వే—అమ్మా! నువ్వెలాపుంకు. నేను దీనిసంగతి కనుక్కుంటాను. [సక్కు-ను ఉద్దేశించి] ఏమే! నువ్వు నాతోచెప్పకుండా తీర్థయాత్రలకి బయలుదేరడం తప్పటగావా? కాదంటావా? చూడు నిన్నేంచేస్తానో లే నడు. (సక్కు-ను తీసికొని పోవుదురు.)

1వ భక్తుడు:—ఆహాహా! ఎంమహాతల్లండీ యీ అత్తగారు ఈభక్తురాలు సక్కు-బాయి పండరీపురమునకు మనతో రాజాలకపోయినది. పాపము.

శివయోగి—భక్తులారా! పండరీపురముకుం బోవుదము రండు! చూచితిరా మహాసాధ్వి సక్కు-బాయిని, ఆమె ముఖము చూచినచో సకలపాతకములు నశించును. వినుండు సంసారియైనను, సన్యాసియైనను భోగియైనను, పరబ్రహ్మత్వము నెఱింగి సవానికి శాశ్వతానంద మొసగును.

శ్లో. యోగరతోవా భోగరతోవా సజ్జరతోవా సజ్జనహినః
యస్యబ్రహ్మణి రమతే చిత్తమ్ నన్దతి నన్దతి నన్దత్యేన.

అనుబంధము 10.

పాడుకొనుచు పోవుచుండరు.

ద్వితీయరంగము.

కాలూకాబోర్డు పెళ్ళిడెంటు—బడిపంతులు కనకయ్య.

పంతులు—(పెళ్ళిడెంటు నరసింహారావునుజూచి) అయ్యా! మాతల్లిగారికి చాలాజబ్బుగా నున్నదండి. నాభార్య పుట్టినింటనున్నదండి. ఇంటిలో చాకిరీచేయుటకెవ్వరును లేరండి నాభార్యను పుట్టినింటినుండి తీసుకు రావలెనండి. పదిరోజులు సెలవు అనుగ్రహించాలని కోరుతున్నానండి.

పెళ్ళిడెంటు—(పేపరు చదువుకొనుచుండును)

పంతులు—అయ్యా!

పెళ్ళిడెంటు—ఏమయ్యా చీటికీ మాటికీ సెలవని వస్తుంటావు. ఉద్యోగానికి రాజీనామా దాఖలు చేసుకోగూడదూ, అస్తమానూ యింట్లోహుర్రోచ్చవచ్చును.

పంతులు—చిత్తం తమరలాసెలవిస్తే నేనేం మనవిచెయ్యనండి. కష్టసమయమండి.

పెళ్ళిడెంటు—వీకుకష్టాల్లేని చెప్పుడయ్యా? అస్తమానూ మాతల్లికి జబ్బుఅనీ, ఇంట్లో పిల్లి సమార్తాడిందని, ఎలకిక్ కాలుమీద వర్షిణమువేసిందనీ యేమన్తావు. వెట్టి సెలవియ్యడానికి వీల్లేదు,

పంతులు—తమరలా సెలవిస్తే ఎలాగండీ? నాకు యిట్లో చాలా యిబ్బందిగాఉ దండీ. ప్రభువులు ఎలాగైనా కటాక్షించాలి.

పెసిడెంటు—అబ్బబ్బా! చెబితేవినకుకాదూ? పో, అవతలకి.

పంతులు—అయ్యా, చాలాబీదవాణ్ణి.

పెసిడెంటు—చెబితేవినకుకాదా అటు. సెన్సులెస్ రాస్కల్ నిన్ను సస్పెండు (Suspend) చేయిస్తాను. వెర్రిఫిఫ్టీన్ డేస్ Filteen days) నిన్ను సస్పెండుచేశాను.

పంతులు—బాబుగారూ! నన్ను రక్షించకపోతే దిక్కులేదు.

పెసిడెంటు—వాట్ ఏఫూల్ యూకాక్ గెట్ అవుట్ వెళతావా వెళ్ళవా? ఉద్యోగం ఊడపీకించేస్తాను.

పంతులు—అయ్యా! కష్టకాలంకాబట్టి తమర్ని ప్రార్థియపడుతున్నాను. అనుగ్రహించి సెలవిప్పించాలండీ.

పెసిడెంటు—నాసెన్సు! నిన్ను యిూక్షణంలో డిస్‌మిస్ చేశాను పో.

పంతులు—అయ్యా! నాకూటిలో మన్ను వేయకండి. పిల్లలుకలవాణ్ణి.

పెసిడెంటు—ష్యూ! వీణ్ణిగెంటెయ్యి. పో. ఇడియట్.

పంతులు—ఏమిటి ఇడియట్ అంటావా స్టుపిడ్ రాస్కల్ అని యిూ పేలాపనయేమిటంట? నీకు బుద్ధిఉందీ? నీకు పెద్దమనిషితరహా తెలుసునూ? పదిమందీ పట్టుపట్టి సాయంపడితేగాని యీపదవి దక్కు పెసిడెంటుపదవి రాదుగదా. నీకెంతగర్వంవచ్చిందీ? సెలవకావాలంటే యిలాపేల్తావా? నీఉద్యోగంఎవడికికావాలి? నీబుద్ధినాకు తెలవదనుకున్నావా? నీగుట్టు అందరికీ బట్టబయలయిందిలే. నేను నీకు లంచం యివ్వలేదనే నీకు కోపం. అందుచేతనే నన్ను మాన్పించేస్తానని యేడిపిస్తున్నావు. వెధవ మేస్టరీ ఎవడికి కావాలిరా? ఈకండకావరం ఎంతకాలమురా? నీపెసిడెంటు పాడాదా ఊడితే నీమొహం కుక్కలుకూడా

చూడవని యిహించు. ఇప్పటికైనా కళ్ళువిప్పుకొని సరిగ్గానడుచుకో. నీగొప్పనీది నాగొప్పనాది పదవంచే ఉండిగాని నీబాడారంఅంతా తెలవదనుకొన్నావా? (అని వెళ్ళిపోవును.)

భట్టోతు—(ప్రవేశించి) ఏమిసాక్.

పెద్దిసెట్టు—ఇంతసేపూ యెక్కడయేపస్తున్నావురా, రాస్కెల్ బో అవతలికి (స్వగతము) ఆహా! ఎలాతిట్టాడు యీ ఫూలు (fool) ఎన్నిమాట లన్నాడు? పగ్గు వెడవని చేశాడు కదా. నిజమే వీడనట్టు నాబాడారమేముందీ! దేశానికి మళ్ళా పెద్ద అవస్థ పాప్తించింది ఎకనమికల్ కండిషన్ (Economical Condition) చాలాపాడుగాఉంది! ఎక్కడచూసినా దరిద్రమే బి. యల్. స్యాసయినాన్న మాటేకాని, ప్రాక్టీసు (Practise) కానీయైనా లేదుగదా వెగా బాక్‌లోకి వెడితే డిన్నర్లనీ, సప్పర్లనీ, డొనేషన్లతోటీ (Donations) సబ్‌స్క్రిప్షన్ (Subscription) లనీ చంపుతూఁటారాయెను. ఊరికి 300 మంది వకీల్సు చాలాకీన్ (Keen) గాఉంది. లాయర్లలో కాంపిటీషను పార్టీలు కొరకు కళ్ళువాచిపోయేటట్లు ఎరుచూడ్డమేకాని, ఒక్కడుకూడా రాడు. పస్తే కానీచేపని దరిద్రపు వెధవ. అరువుపెట్టి చక్కాపోతాము.. ఇంట్లో పెళ్లాంగారి పోకులకీ, మనదర్జాకీ తక్కువరాకూడదాయెను. పెళ్లాం నగలకి పోరుతుందాయెను. పోనీ యీ మేస్టరు గాడిగలు లాగాలిస్తారా అంటే, అదలేదాయెను. ఎలాఏడస్తుంది కాపరం?

[ప్రవేశము భార్య సుందరమ్మ.]

(భర్తనుద్దేశించి,) ఏమండీ! ఏమిటీ మహాఆలోచిస్తున్నారు? ఎవళ్లైనా వచ్చి తిట్టారాయేమిటి?

పెద్దిసె—నథింగ్ ఆఫ్ డబ్ సార్ట్ మై లేడీ (Nothing of that sort my lady) వంట అయిందా?

సుంద—పంటకాడు వల్ల కాడయింది. ఏమిటిచేసేదీవంట నాకెమిహాం ఏమీలేవు. మన సంపాదనచూస్తే యింత అధ్వాన్నంగా ఉంది. ఉన్న నగలన్నీ తాకట్టు పెట్టి నిప్పెట్టేరాయెను. దిక్కు మాలిన చదువుకోసం భూమీ పుట్టీ అమ్మి తగలేశారాయెను. ఎంత అడుక్కుతింటున్నా, అనవసరం కర్చు తప్పదాయెను. ఎందుకుచెప్పండి మీకు 'హిందూ స్టేట్సుమన్' పత్రికలు తెప్పించడం? ట్లబ్బులో మొబుకుగా చేరడం. అక్కడ తల పికపికా తిరిగేటట్లుతాగి, 'తాదరా లాడ్డా, నాకు మహవిసుగుగాఉంది. ఈకాపరం నేను చెయ్యలేను. మాయింటికి వెళ్లిపోతాను. మీరేం చేసుగున్నాసరే. వెధవ కాపరంలాఉంది. పైగా చదువుకుంటూన్నదాన్ని, మాన్పించి, వంటపాయ్యి దగ్గర కూర్చోపెట్టారు. ఏదైనా ఉద్యోగంచేసి, నేనే పోషిద్దునుగా మిమ్మల్ని. మీరు తేలేకపోతే ఎందుకువచ్చిన చదువండీ. అంతా తగలేసుకుని యిలా కూర్చున్నారు సిగరెట్లు కాలుస్తూను.

పెళ్ళి—అబ్బబ్బా! ఇదేం సాధింపే ఇవాళ యిలామొదలు పెట్టావు. నోరుమూసుగుని ఊరుకుంటావా, తన్ననా?

సుంద—తన్నడవగా! ఇంకెన్నాళ్ళుడీ యీతన్నులాటలు. మీమగవాళ్ల కర్మంకాలిందిలెండి స్త్రీస్వాతంత్ర్యోద్యమం దేశంలో బయలుదేరి, మహాగ్నివలె విజృంభిస్తున్నది. ఇంక ఆడవాళ్లదే పరిభ మగవాళ్ళు సిల్కుగాజులు వేయించుకోవాలిసిందే.

పెళ్ళి—ఛీ! ఊరుకో వెధవ సాధింపూ, నువ్వూను. పళ్ళురాల గొట్టేస్తాను తెలిసిందా?

సుంద—అంతే పళ్ళు రాలగొట్టుకోవలసిందే అదే మీకర్తవ్యం మీ మాట విన్నన్నాళ్ళువిన్నా ఇంకవిన లేను వినను. ఆడవాళ్లంటే

పురుగులనా మీ ఉద్దేశం మీసంపాదన చట్టుబండలైనా సరే గాని, ఆడది యింట్లో ఏడవాలీ? ఓచదువనేది ఉంటే ఎన్ని లాభాలు ఉన్నవి? ఆడవాళ్ళు అంట్లుతోమడానికీ, అన్నం వండడానికీ, బట్టలుఉతకడానికీ, ఇంటిచాకిరీ చెయ్యడానికీనా, దేముడు పుట్టిస్తా. ఆడదైతే సంతోషంగా ఉండటానికి నోచుకోలేదూ? నాటకాలూ, సంగీతపుకచేరీలుచూడ్డానికి వీల్లేదూ? పక్కపాపిడి దువ్వుకోగూడదూ? జోడు తొడుక్కోగూడదూ? మీటింగులకి వెళ్ళగూడదూ? వెడతానంటే, అక్కడ నలుగురు మగవాళ్ళనీ చూస్తానికాఅంటారూ? మీమాటలకీ, మీచేష్టలకీ మీకేచెల్లిందికాని ఎవళ్ళేనావింటే నవ్వి పోతారు. చాలు చాల్లెండి నేర్చుకు పోయాను.

పెళ్ళి—వాట్ యాజ్ దిస్ న్యూసెన్స్? ఏమహాపొగరుమోతుతనంగా లెక్చర్ యిస్తున్నావే.

సుందర—అవును. ఇవిఎటువంటిరోజులనుకున్నారు? దిస్ యీజ్ దిగోల్డెన్ ఏజ్ ఆఫ్ లేడీసు (This is the golden age of ladies) అంట్లు తోమేరోజులు వెళ్ళిపోయాయి. అవియింకమీవి. ఉపన్యాసాలివ్వడం, డాక్టరుపరీక్షప్యాసయి వైద్యశాలలు స్థాపించడం, ప్లీడరీలుచెయ్యడుమావంతు. ఇదిగో చెబుతున్నాను. సాయంత్రాన్నుంచి వంటమాది. మీకుచేతకాదుకనక నేనే ధనార్జనకి పూనుకుంటాను.

పెళ్ళి—నోరుముయ్యి. మట్టిపిసుకు. ఏం యీఆగడం. అర్థంలేని పేలాపన. డామ్‌డర్నీఫెలో నోటికివచ్చినట్లు వాగితే వాతలుపెట్టేస్తాను నోటిమాద. ఆడదానిమొహంమీదవంటేగాని, స్వాతంత్ర్యం అనేది నాకియ్యలేదుదేముడు. ఆడదిచేసేపని ఎన్నటికీ

రాణించదు. ఏమిటి పెద్దికబుర్లుచెబుతున్నావు? ఇలా అల్లరి చేస్తే విడిచిపెట్టేస్తా.

సుంద—ఏం బెదరిస్తారా? ఉడ్డరిస్తారు. గో (Gone) విడిచిపెట్టిన మర్నాడు సెకండు మ్యారేజ్ (Second Marriage) చేసుగుంటాను. అంతే మాభారతామహిళాసభా తీర్మానాలు వినలేదు కాబోలు వినవక్కర్లేదులెండి. మా చేష్టలవల్లనే మీకు సర్వమూ బోధపడును.

పెద్ది—ఏం చేయించినారయ్యా? మీ ఫాదర్‌తో నీసంగతిచెప్పి—ఏం చేయిస్తానోచూడు.

సుంద—చూడాలి. ఏమిటి అయన మొహం మీరు మీమొహం అయనాను.

పెద్ది—ఇంతపెంకితనంవచ్చిన నీతో నేనింక కాపరంచేసేదేమిటి నా మొహం. నువ్వు మీయింటికిపో. నేను యీకాపరం చెయ్యలేను. పోయిగా పండరీపురికిపోయి పాపనాశనం కావడానికి పాండురంగణ్ణి భజస్తాను. రీమ్యారేజ్ చేసుకుంటావో విడో మ్యారేజ్ చేసుకుంటావో, నీయిష్టంవచ్చినట్లు తగులకు. నీవు పిశాచివైపోయావు. (అనిపోవును.)

(తెరపడును.)

శుభమస్తు.

సతీసక్కుబాయి

పంచమాంకము.

పరిధమరంగము.

పరివేశము కృష్ణుఁడు, రుక్మిణి.

కృష్ణు—ప్రేయసీ! నాచితివిగదా, జగన్నాటకరంగమున జరుగుచున్న చిత్రములు భగ్నాశాలగు సక్కుబాయి నామె యత్తగారు స్తంభమునకుఁ గట్టివైచినది. పాండురంగ సందర్శనోత్సుకయగు నామె, విఫలమనోరథయగుటంజేసి, వ్యస్తచిత్తయైనది. ఆమె విషయమై, యేమిచేయుటకును దోఁపకున్నది.

రుక్మిణి—నాథా! జగదాధారుఁడవు. సర్వమంగళ మూర్తివి. ఏమిచేయుటకును దోచదన్నంత మాత్రమున నేను విశ్వసింతునా? కాని, పాణిశ్వరా! నాహృదయము నొకసంశయము పీడించుచున్నది. క్రూరురాలగు నీ సక్కుబాయి యత్తగారికి మరణానంతరమునఁ గలుగు గతులెట్టివియుండును?

కృష్ణు—సతీ! నీవింకను సమాయకురాలివలెనే సంభాషింతువు. ఆమెకోడలి కీయుచున్న బాధలకు నరకమే ఫలమని తలంచుచున్నావా? నీవుతలంచినట్లు జరుగనేరదు. బాధించునట్టిదైన మనస్సు తలఁచుచున్నంతనే నామెకు ముక్తియేలభించును.

రుక్మిణి—వటీసక్కుబాయికో.

కృష్ణుడు—భక్తురాలగు నామెమాట వేఱుగఁ జెప్పవలయునా? మోక్షసాధనమగు బ్రధానమగు స్థానమామెకీవఱకే ప్రత్యేకింపఁబడినది.

రుక్మిణి—అట్లయినచో నాథా! స్తంభమునకు బాధింపఁబడిన మన సక్కుబాయి విషయములో నేఁ లోచించితిరి?

కృష్ణుడు—ఆలోచించుటకేమున్నది. ఒక చిన్నచిత్రము చేయనెంచితిని. నేనిపుడు విశ్వేశ్వరభట్టరు రూపమునుబూంది సక్కుబాయి నిర్బంధము సడలించెదను. ఆమె నిరభ్యంతరముగ కుండడికిఁబోయి, పాండురంగని సందర్శించును. నేనంతట సక్కుబాయి రూపముధరించి, వీరల నాడింతును. సక్కుబాయి యత్తగారిచిత్తమును భక్తిరసపరిపూరిత మొనరింతును. కాని ఒక్కసాహాయ్యము నీవలన జరుగవలసియున్నదిసుమా. సక్కుబాయి పాండురంగని సేవించుతఱి, భక్తిపారవశ్యమున, దన్మయత్వము నొందుచుండును. అట్టి సమయములందొక్కొకపుడామె ప్రాణముల గోల్పోవవచ్చును. నీవపుడు సక్కుబాయి కాయమున బ్రవేశించి నాకుదోడ్పడుచుండవలయును.

రుక్మిణి—నాథా! మీయాన నతిక్రమించుదానినా మీరట్లు చేయుమన్న నట్లే యొనరింతును. అట్లగుచో, మీరు నాకీరూపము ధరింతురన్నమాట మీలీలావిశేషముల నుగ్గడింప నేనితరమే? పాండురంగేశ్వరా! మీరు విశ్వేశ్వరభట్టుతో సరసములాడునపుడు నేనుండ నుత్సహింతును. నాకా భాగ్యమనుగ్రహింపరా?

కృష్ణుడు—సరే, అట్లే చూచెదవుగాక. రమ్ము, పోవుదము.

[తెరపడును.]

ద్వితీయరంగము.

[హరివేషము నకుల-బాయి స్తంభమునకుఁ గట్టబడియుండును.]

నకుల-బాయి—(తనలో) కటకటా! ఏమిపాపమొనర్చితినో కాని, నాయత్తగారికి నాపై నిసుమంతైన దయకలుగకున్నది. నా మనసార పాండురంగవిఠలేశ్వరుని ధ్యానింపకుండ నాయత్త గారు నన్నీరీతిని నిర్బంధించినది. నాకర చరణముల బంధించినది. కడలుటకైన వీలులేకున్నది. తండ్రీ! పాండురంగా! నీకు నాపై నింకనైన దయకలుగలేదా? నన్నెన్ని నాళ్ళీరీతిన బరీక్షించెదవు? స్వామీ! కరినిగాచిన కరుణాస్వరూపుఁడవు భక్తుఁడగు ప్రహ్లాదునిబోషించిన భక్తజనమందారమవుకావా? సవతితల్లి పలుకులు ములుకులై నాఁట, ఘోరమై నిబిడాంధకార బంధురమై, భయంకరమృగసమన్వితమై యొప్పు విపిన మునం దపస్సుచేసిన ధ్రువకుమారునికి గగన మండలమునఁ దారకాగణమధ్యమున ప్రత్యేక స్థానమీయలేదా? దూర్వాస మహర్షి కోపానల జ్వాలలకు ఒలికానున్న యంబరీష భక్తశిఖామణిని రక్షించినది నీవు కావా? తండ్రీ! రామదాసును రక్షించినచెవరు? దుర్యోధనునిచేఁ బరాభవింపఁబడు సమయమున ద్రౌపది పుత్రికకు వసనలిచ్చి మానసంరక్షణ మొనర్చినది నీవుకావా? కుచేలుని గుప్పెడటుకులనాశించి, యాతనిని మోక్షసామ్రాజ్యాధినాథునొనరించినది నీవుకాదా? అబలను అన్నెము పున్నెము నెఱుంగని అమాయికురాలను. నన్ను రక్షింపవా? రాధా రమణా! బృందావనమున రాధతో సరసాలాపములాడుచు నన్ను మఱచితివా? పలుకవేమి? బృందా

వనము కదలిరమ్ము! నామొఱనాలింపుము! నాబాధలఁగాంచు టకు నీకుఁ దీఱికలేదా? గోపకాంతలను, విశ్వమోహనమైన నీమురళీగానముచే తన్మయతఁ గొందించుచు నామాటనే మఱ చితివా? అక్కటా!

సీ. వంశీనినాద తన్మయమైన నీయెద
వినలేదొ నాయార్తి వివశవాక్కు-
భక్తరక్షాదక్షభరితమౌ నీహృది
కనలేదొ నాకష్టకలితగీతి
యదులోకవిహారణా యత్తమౌనీయాత్మ
వడలేదొ నాపాప భరితరవము
గోపికాశ్లేషాని గూఢమౌనీమది
కొరలేదొ నాతప్త శరణరవళి

గీ. పరమపావనమైన నీభవ్యమతికి
పాపమయమైన నారోదనాపహత్వ
రానములు వినిపింప గాలేవొ, యేమొ
రమ్ము! దయఁజూడుమన్ను శ్రీరంగరంగ!

కృష్ణా! యదుభూషణా! ఈబాధలనిక సహింపఁ జాలను రమ్ము! నన్ను కరుణించి మోక్షము నిమ్ము!

అనుబంధము 11.

పరివేశము విశ్వనాథుని రూపమున కృష్ణుఁడు

(కట్టువిప్పుచు) అయ్యో! పాంజిష్వరీ! నిన్నెంతఁ గాసిపెందించితిని. రమ్ము, (కురులు నిమురుచు) మాతల్లిగారి యనురోధమున నిన్ను పండరికి పూపఁజాలనైతిని ఇప్పుడైనను మించినదిలేదు. పండరికిఁ బొమ్ము. పాండురంగని సేవించిరమ్ము. నేనన్నమాట లకుఁ గినియక నన్ను మన్నింపుము.

గీ. పూజ్యురాలైన తల్లి యాపొంత పోక
పదముగానుండు భార్య యీపుణ్యకాంత
కనుగుణమ్ముగఁ జరియింపనగును నాకు?
ఎనుకలేదె నాకష్టము లింతి నీకు!

సత్య.—ధన్యురాలనైతిని. నాథా! తమయవ్యాజకరుణాతిరేకమున నెంతయుఁ గృతజ్ఞురాలను, నేఁటితో నాజన్మ సార్థకతఁ గాంచినది.

గీ. ఏమివచియింపఁగలను నాహృదయమందు
పొంగుచుండిన యానందమున మహాత్మ
నాకృతజ్ఞతాకూలముల్ నాదుపలుకు
లనుగమించి, చరించు మీదైన ప్రేమ.

కృష్ణుఁడు—ప్రేయసీ! లోకములో పతికిఁ దోడ్పడుటకు తల్లి తరువాత సతికంటె వేఱొండు ముఖ్యమగు పదార్థములేమగదా.

సీ. సంసార పథపరిశ్రాంతుఁడౌ పురుషుఁడు
తలదాచుకొను నీడతరళనయన
బహుకష్టభరిత జీవన నీరనిధిపూరు
నుఁడు పట్టుచుక్కాని సుదతిమిన్న
పాపంచికానుభవ తమస్సున పురుషు
వెలుఁగు జేర్చెడు దివ్వెజలజగంధి
ఇహలోక కార్యవాహినియందు పురుషుని
దరిచేర్చునావ కాంతాలలామ

గీ. పనులదాసి, యాలోచనమంత్రి, భోజ
నమున తల్లి, యాదిగఁగల్గు నతులగుణముల
వెలుఁగుచుండి సకలకార్యవిధములందు
పురుషునకుఁ దోడుపడుచుండు పువ్వుబోణి.

నీవింక శీఘ్రముగా కుండలికిఁ బోయి, పాండురంగ సందర్శనానంతరము తిరిగిరమ్ము.

పకుబా—మహాప్రసాదము. నాకు సెలవింపు. కాని మీ తల్లిగారు దూషింతురేమో.

కృష్ణుఁడు—అబ్బా! అవియన్నియు నెందులకు? నేను చెప్పితినిగాదా నీవు వెళ్లవచ్చునని. (పకుబాయి నమస్కరించును.)

(తెఱపడును)

ద్వితీయరంగము.

పాండురంగని ఆలయము.

(ప్రవేశము:—శివనాథయోగి, భక్తులు.)

శివ—భక్తులారా! మనశ్రమఫలించినది. పాండురంగవిఠలేశ్వరుని సందర్శనభాగ్యము మనకు లభించినది. నేటితో మనపాపరాసులు పటాపంచలైనవి. పాండురంగని దివ్యమంగళవిగ్రహమును సందర్శించుఁడు. పాండురంగనిగూర్చి భజనచేయుఁడు. పాపవిముక్తులుకండు. ముక్తిపొందుఁడు. పాండురంగఁడు మీకోరికలు సఫలమొనరించును రండు. పాడుఁడు.

శ్లో. త్వయిమయిచాన్యత్రైకోవిష్ణు
ర్వ్యర్థం కుప్యసిమయ్య సవిష్ణుః
భవసమంచితస్సర్వత్రత్వం
వాఞ్ఛత్యచిరాద్యది విష్ణుత్వం ॥భజగోవిందం॥

భక్తులు పాడుచుందురు.

[పాటలోపాట.]

పాండురంగా ! పాపభంగా !
పావనాత్మ ! బోవరావా?
మంగళరూపా ! మాన్యచరిత్రా
నందకుమారా ! నన్‌బోవరా.

శివ—ఓహోహోహో ! పరమపావని—మహాభక్తాగ్రగణ్య—సాధ్వీలలామ సక్కుబాయి గానామృతముగోలుభాగ్యము మనకబ్బినది. పాపము ఎన్నియిచుములనైనబడి తుదకిచ్చటకుఁ జేరుటకు పాండురంగని యపారకృపయే కారణమైయుండును. అహా !

గీ. తతమహాభీలకష్టసంతతులకోర్చి
దైహికపరిశ్రమాదుల ననుభవించి
పండరీపుర శ్రీరంగ భజనకొఱకు
వచ్చుచున్నది యదే సక్కుబాయిసాధ్వి.

సక్కు—(ప్రవేశించి) ఆహా ! నాపతి నాయెడచూపిన దయవలన పాండురంగని సందర్శింపఁగలిగితిని. ఆహా ! ఏమి వైభవము ! ఎందఱుభక్తులు ! పాండురంగని దివ్యసుందర విగ్రహమదిగో ! ఈదృశ్యమెంత నేత్రపర్వముగనున్నది. ఇదిగో యిక్కడనే యున్నారు. శివనాథయోగిపుంగవా ! ఇవియే నాప్రణామంబులు గైకొనుము.

శివ—దీర్ఘసుమంగళీభవ పరమసాధ్వీమణీ ! నీనిడి నారవిందపు సుందర్శన మాత్రమున మాజన్మలు తరించినవి తల్లీ ! నీవపరభారతివి రమ్ము. భజన చేయుదము రమ్ము. భక్తులారా ! వినుఁడు ! జీవితము బున్నదశాశ్వతమైనది.

శ్లో. నళినీదళగత జలమతి తరళం
తద్వజ్జీవితమతిశయ చపలం
విద్ధివ్యాధ్యభిమానగ్రస్తం
లోకం శోకహతంచ సమస్తం॥

సక్కు—(తన్మయత్వమునొంది ప్రాణము లఁ గోల్పోవును.)

శివ—అయ్యో! అయ్యో! భక్తులారా! సక్కుబాయిపాంచభౌతికమగు నీదేహమును విడిచి పరమాత్మలో నైక్యమొందినది. అక్కటా! ఈదుఃఖవార్త నెవ్వరు మన మీమెభర్తకు దెలియజెప్పుదుము. రండు. భక్తులారా! ఈమె యాత్మశాంతికై పాండురంగని ధ్యానింతము.

శ్లో. కురుతేగంగా సాగరగమనమ్
వ్రతపరిపాలన మథవాదానం
జ్ఞానవిహీనస్సర్వమతేన
ముక్తిం నభజతి జన్మశతేన ॥భజగోవిందం॥

తృతీయరంగము.

ప్రవేశము:—విశ్వేశ్వరభట్టరు, సక్కుబాయి రూపమున కృష్ణుడు.

మాయసక్కు—పాండురంగేశ్వరా! మీరు నేడేల నివ్విధము చింతాక్రాంతులైయున్నారు? మీహృదయావేదన కారణమును నేనెఱుంగఁదగనా?

విశ్వేశం—ప్రియసీ! నాకు నీవిషయమయ్యే విచారము కలుగుచున్నది. నీవమాయికురాలవు. నాతల్లి నిన్ను ఎన్నోవిధముల బాధించుచున్నది—కొట్టుచున్నది. ఆమె నిన్ను నిందించువపుడు

నాచిత్తమున సంక్షోభముదయించును. ఆమెమూలమున నిన్ను నేనుకూడ బాధింపవలసివచ్చుచున్నది. సకూ! ఇఁక మాయమ్మమాట వినదలఁచుకొనలేదు. వినను.

మాయసకు్క—తప్పు. విజ్ఞులగు వీరట్లనఁజనదు. "తల్లికంటెదైవము లేదని పెద్దలు చెప్పుదురు." తల్లిమాటవిని తీరవలయును.

విశ్వే—ఎన్నాళ్ళని యోర్చుకొందును. ఆమె నిన్ను కసరునపుడు నామనస్సు చివుక్కు-మనును. ఉదిన మారంభముగ నీవొక్కఁడని యైన జేయకుము. మనకు వండుటకై వంటలక్క-నేర్పాటు చేసెదను. నీయిష్టమువచ్చినట్లు పాడురంగనిగూర్చి రేయింబవళ్ళు పాడుకొనుము.

మాయసకు్క—నేను ధన్యనైతిని. నేచేసికొన్న నోములు నేటికి ఫలించినవి. ఇంటిచాకిరియంతయు నేనేచేసెదను. అత్తగారిని కష్టపెట్టకూడదు.

విశ్వే—సకూ! నీమాటలు నేడు నాకు చిత్రములుగా గన్పట్టుచున్నవి. నీచర్యలుకూడ నాకాశ్చర్యము కొలుపుచున్నవి.

మాయసకు్క—నాథా! నాయందలిపేరిమాతిశేకమున నట్లనుచుంటిరికాని, నాచర్యలయందు—నాసంభాషణమునందు మార్పేమియులేదు.

విశ్వే—అబ్బా! నాకు నీపరివర్తనము బొత్తిగా బోధపడుటలేదు, అంతయుఁ బిత్రముగానే యున్నది.

ప్రవేశము అత్తగారు.

అత్త—అబ్బాయీ! విశ్వేశం! ఏంజేస్తున్నావురా!

విశ్వే—రా అమ్మా యిలాగ.

అత్త—నాకు రాత్రి చిత్రమైన కలవచ్చినది. పీతాంబరధారి—కౌస్తుభమణి వక్షస్థలమున గలవాడు—చేలపిల్లనగ్రోవి—పక్కన్నే యాలమందలు కనబడినవి. ఆనీలాంబు వాహసన్నిభశరీరుడంతలో మురళీవాద్యము వారంభించినాడు. వెనువెంటనే మన సక్కుబాయి యంతంతబాలికలు—గోపికలు కాబోలును వచ్చి చుట్టును నిలుచుండిరి. ఆభువన మోహనమైన వేణుగానము నాకర్ణించి, వారెల్లరు పారవశ్యముచెందిరి. విశ్వేశా! ఆ బాలకృష్ణుని చేతిలోని మురళివంటిది బజారులో దొరకునేమో, యొకటి కొనుము. అమ్మాయీ! సక్కూ! రాత్రి నుండియు నామనస్సులో నేదో యొకవిధమగు వికారముదయించినది. అది యిట్టిదని చెప్పుటకు వలనుగాకున్నది. మన స్సంతయు మారిపోయి, యేదో కొత్తప్రపంచమున ప్రవేశించినట్లయినది. నీవనుదినము కృష్ణుడని, పాండురంగడని కలవరించుచుందువు. భజనచేయుచుందువు. 'కృష్ణా! ర' మ్మని 'పాండురంగా! రక్షింపు' మని పాటలఁ బాడుచుందువు. ఒక్కపర్యాయమైన సరిగా నాపాటలు నింతవఱకు వినలేదు. ఏదైన పాడుము తల్లీ!

విశ్వే—అమ్మా! మనం ఆవేళ దీన్ని పండరీపురమునుంచి తీసుకువచ్చి, కట్టేశామే జ్ఞాపకముందా అమ్మా! అప్పుడెలా పాడిందను కొన్నావు. నేను ఇది పాడేస్తున్నదో చూద్దామని పక్కన్నే నిలుచున్నాను. ఎంతబాగా పాడిందే. దీనిగొంతుక ఎట్లాఉంటుందనుకొన్నావు. కోకిల కంఠంలాగున ఎంత మధురంగా ఉంటుందనుకొన్నావు.

అత్త—అహాఁ! అలాగా! నేను వినలేదురా! పాపతల్లీ!

మాయసక్కు—ఆపాండురంగని మహాత్మ్యమిట్టిదని వర్ణించుట కెవ్వరితరమగును?

సీ. కష్టజీమూతాంధకారైక పటలికి
పాటిభంజనగతి శ్రీరంగధామ
సంసారవారాశి జనితోర్మి పాళికి
నౌకాచాప శ్రీరంగ చరణధామ
భీతాశా తామసీలోకమునకు జ్వా
లల్దీప్తి కూడలీరంగధామ
పాపాట వీతరు పటలికి నగ్నిసం
రంభంబు విశ్వలరంగధామ

గీ. సుకృత దుష్కృత నిర్ముల వికృతపావ
నత్వ పతితావపితో కాంక్షలనుమార్చు
పరమసౌభాగ్య కేవల దురితహరణ
నిర్మలోషధి పండరీ నిలయుధామ.

అత్త—అవునురా! కిన్నెరలు పాడేరా అనిపిస్తున్నది. మళ్ళొకటి పాడమ్మా,

మాయసక్కు—గీ. క్షీరవార్నిధివీచికాశేషశాయి
సుపర్వికాశైక దివ్యముక్తిప్రదాయి
రమ్యకుండలీవాసి శ్రీరంగశాయి
తలఁచినకొలంది సుదికి సంధిలును హాయి.

అత్త—సక్కూ! అయితే యీపాండురంగని ధ్యానించడానికి మార్గ మేమైనాఉందా?

మాయసక్కు—లేకేమి? పాండురంగనిమూర్తి మనసార ధ్యానించ నచ్చును. ఆదివ్యనామ సంస్మరణమున మనమొనర్చిన పాతక ములు నాశనమగును. మోక్షములభించును. ఆతనికొఱకు మనమెచ్చటికో పోనక్కరలేదు. ఆపరమాత్ముడు—అదయూ

సముద్రుడు ఆర్ద్రకారణపరాయణుడు—మనలో నేయున్నాడు కేవలము మన హృదయ చాపల్యము గణించుకొనుటకే యీ భక్తిమలను విగ్రహములను నారాధించుట.

(తెరలో సక్కుబాయీ అను కేక)

అత్త—ఎవరమ్మా అదీ?

సక్కు—నాస్నేహితురాలు. ఇప్పుడే వచ్చెదను. (అని వెళ్లును.)
(తిరిగి వచ్చి) అత్తగారూ! పాండురంగవిఠలేశ్వరుని యుత్సవ ము లిపుడు పండరీపురమున మహావైభవముగ జరుగుచున్న వట. మనమటకుఁబోయివత్తమా?

అత్త—ఏమిరా! విశ్వేశా! దానికి చిరకాలమునుండి పాండురంగని చూడాలనేకోరిక పీడిస్తున్నట్లుంది. వెడదామా?

విశ్వే—అమ్మా! నీనోటినుండి, అటువంటి అమృతమధురమైన వాక్కు వెలువడినప్పుడు వద్దనడమే. అవశ్యము వెడదాం పద.

మాయాసక్కు—నాయభీష్టము సిద్ధించినది.

[తెరపడును.]

సంగీత గులోబకావళి.

గ్రంథకర్త:—అయినాపురపు సుందరరామయ్యగారు.

నవరసములొల్కు ముద్దులమూటగట్టు నాటకరాజము. చక్కని పార్సీకర్ణాటకమట్లతో రచియింపబడినది. ఈనాటకమంతయు శృంగారమే. ఎచట చదివినూచిన ఆనందమే. పుస్తకము చదువుట మొదలుపెట్టినచో నంతమగువరకు విడువజాలరు. వెల 1-0-0

శుభమస్తు.

సతీసక్కుబాయి.

పంచాంకము.

ప్రథమరంగము.

(ప్రవేశము కృష్ణుఁడు.)

అనుబంధము 12

కృష్ణుడు—(తనలో) అహా! తుదకొట్టి యిక్కట్టు సంభవించినది. నాకు యీసమస్యా పరిష్కారము మిక్కిలి కష్టముగఁ దోచుచున్నది. మాయాసక్కుబాయినై వీరిలో నెంతకాలము మసలితినిగి? ఆయుఃపరిమాణము ముగిసి, యసువులఁ గోల్పోయిన సక్కుబాయి కాయమున బ్రవేశించి, రుక్మిణి, నేనాడించుచున్న నాటకమునఁ బ్రధానపాత్ర ధరించినది. పాపమా కోమలి నన్నువీడి యొకక్షణమైన నుండఁజాలదు. రుక్మిణికొఱకా కామెనెత్తిన బ్రతికింపవలయును. లేదేని అమాయికుఁడగు విశ్వేశ్వరభట్టు దుఃఖాతిశయమున గుండెపగిలి చనిపోవును. నేనిపుడేగి రుక్మిణి నీవలకు రావించెదను. సక్కుబాయిని బ్రతికించి, భక్తులందఱికిఁ బ్రత్యక్షమై, ముక్తినిచ్చెదను. నాలీలలను జూడ వాకే విస్మయము జనించుచున్నది. నేను మాయమైతి

నని విశ్వేశ్వర భట్టరును అత్తగారును మిక్కిలి పరితపించు చుందురు. అయిననను భయములేదు. పండరీపురము సమీపించి నాము. పండరికిఁ బోయిన వెంటనే యచటిభక్తులు సక్కుబాయి మరణించినదని చెప్పదురు. అప్పుడే రుక్మిణి, సక్కుబాయి దేహమున ప్రవేశించి నాటకమున పాత్రధారణ మొనరించును. ఈవిశేషము విశ్వేశ్వరభట్టును, అతని జననిని, యద్భుతానందసాగర నిర్మగ్నులఁజేయును. వారిలను జూచుకొలఁది నాకే నవ్వునచ్చుచున్నది.

చ. సతినయి భర్తతోఁ గలిసి సాగితి పత్నివిధానచేష్టతో
పతికడనుంటి తుట్టతుద పాల్పడినాఁడను చిక్కులందు న
ద్భుతములుపోలె నావనులుతోచును నాకె యదేమొకాని వ
ర్ణితములు కావటంచు వివరింతురు భక్తులు నిశ్చయమ్ముగా.

ద్వితీయరంగము.

విశ్వేశ్వరభట్టరు—అత్తగారు పండరీపురప్రాంతముగ ప్రవేశము.

విశ్వ—(నిదురనుండి మేలొకొని) అమ్మా! అమ్మా! అమ్మా!

అత్త—అబ్బా! ఎందుకురా కాస్సేపునిదరిపో నేను లేవలేను. ఇంకా బాగా తెల్లవారందే.

విశ్వ—అదేమిటే తెల్లవారలేదంటావు? సూర్యోదయమై గంటయింది. అదికాదే. నీకోడలెక్కడికో వెళ్ళిందే కనబడటంలేదే.

అత్త—అదేమిటోయ్ నాయనా! అయ్యో సక్కుబాయమ్మ తల్లీ! మాయమైపోయావుటే దారితప్పి యెక్కడికైనా వెళ్ళిపోయిందేమోరా,

విశ్వే—దారితప్పడమేమిటే. మనదగ్గర యిక్కడనే పడుకుందికాదుటే ఇంతలోనే యేమి అపాయము వచ్చిందో ఇంక అది కనబడదే మోనే. (ఏడ్చును.)

అత్త—అయ్యో!ఏడవకురా! వెట్టినాయనా! ఏం కర్మంవచ్చిందిరా కొంపకీ. అయ్యబాబూ!

విశ్వే—ఇప్పుడేం చేద్దామే?

అత్త—పండరీపురము సమీపి చాలాగా. నడు ఊళ్లోకెళ్ళి కనుక్కుందాం. కనబడకపోతే పట్టణంలో పోలీసువారితో చెప్పి వెతికిద్దాం.

విశ్వే—అయితే నడు.

[ప్రవేశము సుందరమ్మ, మాణిక్యం, నరసమ్మ.]

సుంద—ఏమండోయి బామ్మగారూ! పాపం తెలిసిందా యేమిటి?

అత్త—ఏమమ్మా! ఏమిటది? మాసక్కుబాయమ్మ కనబడిందా?

మాణిక్యం—అదేమిటండీ! సక్కుబాయి కలబడ్డం యేమిటి? మీకిం కా తెలవదూ?

అత్త—ఏమిటమ్మా!

నర—అదికాదు. సక్కుబాయీ మీరు కలిసిరా లేదూ?

అత్త—కలిసేవచ్చామమ్మా. ఇప్పుడే కలిసివచ్చాం ఊరి వీలపల నత్తిములో రాత్రి పడుకున్నాము. తెల్లవారేసరికి మాయమై పోయింది. ఇదేం కర్మమోగాని అయితే మీకు కనబడలేదూ?

సుంద—బాయమ్మగారూ! మీమాటలు చాలా అపందర్భముగా ఉన్నవి. మేమిక్కడికివచ్చి పదిరోజులయింది. సక్కుబాయి యిక్కడికివచ్చి పదిహేను రోజులయిందిట. ఆరోజునుంచీ ఏమి

భజనలు!— ఏమిపూజలు!— ఏమిసహూరాధనలు!— చెప్పడానికి అలవిగాదమ్మా! ఇవాళ ఉదయాన్నే పాండురంగని కైంకర్యం చేసి, భక్తులతోడ గలిసిపాడుచు, పాండురంగనిలో ఐక్యమై పోయింది. మఱి మీమాటలుచూస్తే చాలా చిత్రంగా ఉన్నవి.

అత్త—అయ్యో! విశ్వేశ్వరా! ఇదేమిటీ? నీళ్ళలాఅంటున్నా రేమిటి?

విశ్వే—ఇంతవఱకూ మనడగ్గరుండడమేమిటి? పదిహేను దినాలకి తమే యిక్కడికి వచ్చిందని వీళ్ళు చెప్పడమేమిటి? వాళ్ళకే పిచ్చిదెత్తిందో, మనమే మాయలోపడ్డామో, నాకేమీ తెల వడంలేదు. అంతాగోలగా ఉందిబాబూ!

అత్త—అయ్యయ్యయ్యో! సక్కుబాయమ్మతల్లీ! మమ్మల్ని అగాధములో ముంచి పోయావే. నీకొత్తకోకలన్నీ ఏంచెయ్యనే?

విశ్వే—ఛీఛీ! ఈరాగాలేమిటి? ఈయేడుపులేమిటి? వీళ్ళమాటలకీ, నీయేడుపుకీ అర్థంలేదు. నాకేమీ పాలుపోవటంలేదు.

అత్త—అయితే ఏంచేద్దామరా మరీ?

విశ్వే—అబ్బ! నీకెందుకేగోల? నడు, ఆలయంలోకిపోయి దరియాప్తు చేస్తే అన్నీ తెలుస్తవి. రాజోదాం.

తెఱపడును.

తృతీయరంగము.

పాండురంగని ఆలయము.

ప్రవేశము శివనాథయోగి, భక్తులు, సక్కుబాయి.

నమామిరంగ విఠలే! నవమోహనాంగ విఠలే
ఆనందమూర్తి విఠలే! శ్రీనందబాల విఠలే ॥న॥
కబ్బోచురంగ విఠలే! నాపాలిరంగ విఠలే
గోపాలబాల విఠలే! గోపీవినోద విఠలే ॥గో॥

(ప్రవేశము:—విశ్వేశము, అత్తగారు, సుందరమ్మ, నరసమ్మ, మాణిక్యము.)

అత్త—(సక్కుబాయిని కౌగిలించుకొని) నాతల్లీ! బ్రతికియున్నావా!

విశ్వే—ఏమమ్మా సుందరమ్మగారు! మీకన్నియేళ్ళువచ్చాయి. ఇంకా అబద్ధాలేనమ్మా!

సుంద—నామాట నమ్మండి. ఏమో! మాణిక్యం చెప్పండర్రా! ఆళ్ళకి పిసుగు నామీద పడింది. అడగండి వీళ్ళని.

విశ్వే—ఏమండీ! ఇది యిక్కడికివచ్చి ఎన్నాళ్ళయింది?

అత్త—చెప్పండి నాయనా! మాసక్కుబాయమ్మవచ్చి యెన్నిరోజులయిందిబాబూ?

భక్తులు—పదిహేనుదినములయినదమ్మా. నేటిఉదయమున పాండురంగభక్తి పరవశయై సక్కుబాయి, యసువుల గోల్పోయినది. తుదకు పాండురంగని యపారకృపావిశేషమున బ్రతికినది.

అత్త—ఈపదిహేనురోజులూ మావద్ద కోడలుపలె మెలగినదెవరు?

విశ్వే—నిజమేనే? నన్ను 'ప్రాణేశ్వరా! ఏమండోయి' అని ఎంతో చక్కగా పిలిచేది. నిన్ను అత్తగారూ అనేది. అదెవరే. ఇక్కడున్న దెవరే.

సక్కూ—(నమస్కరించి) అత్తగారూ! నిజముగా నేనిచటికివచ్చి పదునైదు దినములైనది. మీకుమారుడే నన్నిచటకుంబంపినారు.

విశ్వే—ఇదో అసత్యమూ? నేను నిన్ను పంపించానా?

సక్కూ—అవును. మీరుకాదా?

అత్త—ఇది చాలా చిత్రముగానే ఉంది.

శివ—అమ్మా! చిత్రమేమియులేదు. నీవదృష్టవంతురాలవు. ఆపరమాత్ముడు—పాండురంగవిఠలేశ్వరుడు మిమ్మునుగ్రహించినాడు. పాండురంగడే మిమ్ములను సక్కూబాయిమై సేవించినాడు మీజన్మములు పవిత్రములైనవి. సురలుసేవించుటకుకూడ నవకాశముదొరకని పరమేశ్వరుడు మీ కూడిగముచేసినాడు. అట్టి మిమ్ముల సందర్శించి మేమును పావనులమైతిమి. పాండురంగని ధ్యానింతమురండు.

కృ—(పరిత్యక్తమై) భక్తాగ్రగణ్యయగు సక్కూబాయి కీర్తిచంద్రికలు దిగంతవిశ్రాంతములగునుగాక. ఆమెను సందర్శించి, ఆమెతో బాడు నన్ను సేవించినమీకుఁగూడ మోక్షములభించునుగాక!

(అందరు నమస్కరింతురు. కృష్ణుడు మాయమగును.)

శివ—ఇఁక కావలసినదేమి? పాండురంగనికి మంగళహారతి యిత్తము.

సక్కూ—అత్తగారూ! నాతప్పులను మన్నించుము. నాథా! నాదోషములను క్షమించుము.

అత్త—అయ్యో! నామొహంమండిసట్లేడున్నది. నిన్నెంతో బాధించాను. తిట్టాను. కొట్టాను. అన్నిటినీ ఓర్చుకొన్నావు. నా తప్పు యిప్పటికి గ్రహించాను. అమ్మాయీ! చిన్నదానవై నాసరే. నన్ను నుద్వేషమించాలి. (నమస్కరించును.)

సక్కు—తప్పు తప్పు. మీనమస్కారములు నాకువలదు. పెద్దలు చిన్నలను మన్నింతురా? రండు; ఆపాండురంగని స్మరింతము.

విశ్వే—అదియటుంచి ముందీశివనాథయోగిపుంగవుని పాదములపై బడుదము. ఆమహాత్ముని వివిధముల దూషించినాము.

అందఱు—(శివనాథయోగికి నమస్కరింతురు.)

శివ—మీనమస్కారములు శ్రీపాండురంగవిఠలదేవునకుసమర్పింపుడు.

శ్లో. భగవద్గీతా కించిదధీతా గంగాజలలవకణికాపీతా
నకృదపియేసమురారివమర్చాతస్యకరోతియమోపినచర్చా.

మంగళము ఓంతత్సత్.

సమాప్తము.

ఆంధ్రనాటకములు.

విప్రనారాయణచరిత్ర.

(గ్రంథకర్త:—పానుగంటి లక్ష్మీనరసింహారావుపంతులుగారు)

ఈనాటకము జగద్విఖ్యాతిగాంచిన రంగమార్తాండ కపిలకాయి శాస్త్రుశాస్త్రి గారిచే యాక్టుచేయుచుబడి జగత్ప్రసిద్ధిగాంచినది. కస్తూరిరంగని సుందర్శనాళ్వారి పీయగు విప్రనారాయణుని భక్తిపారవశ్యము చూచి చదివి యానందించవలసినదే! వేశ్యకు భక్తియుండునా? లేదు తెనయక్కయు గలహించి విప్రనారాయణుని టు నిగాడిసినది. ఆళ్వారులువేశ్యవీధిని పడబడినాడు. మహావిష్ణువు నామోచ్చారణము వాని మదనామోచ్చారణముపైపు చురలినారు. భక్తి యంతయు రక్తిలోనికి మారినది. కైంకర్యచుంతయు కామమ్మగారి యింటిలోనే. తుదకు యాశ్రీరంగని కటాక్షమున విఫలమనోరథుడు గాక సఫలమనోరథుడైనాడు. ఎక్కడ జూచినను భక్తిశృంగారముగూడ జూడవలసినదే! హాస్యరస మంతకన్న గమనించవలసినదే! వెలే ఒకరూపాయి వార్సి ఒక్క పుస్తకము తెప్పించుకొనుడు. గ్లేజుపేపరు వెల 1 రూపాయి

రామదాసు.

(గ్రంథకర్త:—బళ్ళారి ధర్మవరం గోపాలచార్యులుగారు.)

ఆధునికకాలమునందలి యాంధ్రనాటక సమాజములవారి కందఱకును ముంగొంగుబంగారమై యున్న రామదాసునాటకమును, అందలి మాధుర్యరసపూరిత కీర్తనలను, యెరుంగనివారుండరు. మన భాషలో నెన్నిరామదాసునాటకములు రచింపబడినను రంగస్థలమున ప్రదర్శింపబడున దిదియొక్కటియే! ఈనాటకప్రాశస్త్యమును మాటలతో వర్ణింపబూనుట సూర్యుని దీపికతో జూడదలంచుటయే!

వెల రూ 1—0—0

నలభీమపాకశాస్త్రము.

ఇందుకూరలు, పిండివంటలు, పచ్చడులు, ఫలహారములు, ఊరకాయలు, అప్పడ వడియములు, మొదలగునవి తయారుచేసుకొను విధము సుమారు వందలు స్వయంపాకములు తయారు కాబోవు విధము. వెల రు. 1—0—0.

కొండపల్లి వీరవెంకయ్య, శ్రీసత్యనారాయణబుక్కడిపో, రాజమండ్రి.